గురువారం 6, నవంబర్ 2025
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

జిల్లాల పునర్వ్యవస్థీకరణ..

**కసరత్తు తుదిదశకు!**

- కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లపై త్వరలో సీఎం చంద్రబాబుకు నివేదిక
- రెవెన్యూ మంత్రి అనగాని వెల్లడి
- సచివాలయంలో మంత్రుల బృందం భేటీ

4

## గవర్నర్‌కు గౌరవ డాక్టరేట్

### - సీఎం చంద్రబాబు అభినందనలు



అమరావతి (చైతన్యరథం): కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం నుంచి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రతిష్టాత్మక డాక్టర్ ఆఫ్ లాస్ డిగ్రీని అందుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ గౌరవం.. చట్టం, న్యాయం, ప్రజాసేవలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేసిన కృషిని ప్రతిబింబిస్తోందన్నారు. ఈ సందర్భంగా గవర్నర్‌ను సీఎం చంద్రబాబు అభినందనలతో ముంచెత్తారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. బుధవారం హుబ్లీలోని నవనగర్‌లో కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం.. ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఆ రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లోట్ చేతుల మీదగా డాక్టర్ ఆఫ్ లాస్ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈ కార్యక్రమంలో ఆ రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతోపాటు యూనివర్శిటీ అధికారులు పాల్గొన్నారు.

## వేగంతో కూడిన సామర్థ్యం.. ఏపీ సొంతం

### - మంత్రి లోకేష్ ఉద్ఘాటన

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో వేగం పుంజుకున్న అభివృద్ధి ఇక నెమ్మదించే ప్రసక్తే లేదని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. నెల్లూరు జిల్లా రామాయపట్నం ఓడరేవులో భారతదేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ ప్రాజెక్టును బీపీసీఎల్ ఏర్పాటు చేస్తోందన్నారు.

ప్రాజెక్ట్‌కు అవసరమైన భూమిని రికార్డు సమయంలో భూమిని కేటాయించామన్నారు. నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. వేగంతో కూడిన సామర్థ్యమే ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకతగా మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

## ప్రభుత్వ వర్సిటీలకు ఏకీకృత చట్టం



- ఉన్నత విద్యలో పాఠ్యప్రణాళిక ప్రక్షాళన
- ఐటిఐలు, యూనివర్సిటీలు నెలలోగా పరిశ్రమలతో అనుసంధానం
- కేజీ నుంచి పీజీ వరకు సమర్థంగా స్టూడెంట్ ట్రాకింగ్ వ్యవస్థ
- యూనివర్సిటీలు, ట్రిపుల్ ఐటీల్లో వందశాతం ప్రాంగణ నియామకాలు
- ఉన్నత విద్యపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశాలు

2



నూతన చేనేత బ్రాండ్..

**'కొత్తూరు వసంత వర్ణ'**

- ఆవిష్కరించిన మంత్రి లోకేష్
- విజయవాడలో చేనేత వస్త్ర ప్రదర్శన 'వసంతం-2025'ను ప్రారంభించిన మంత్రి

4

## ఈనెల 27న సింగపూర్‌కు ఉత్తమ ఉపాధ్యాయులు!

- అక్కడి అధునాతన విద్యా విధానాలపై అధ్యయనం
- డిసెంబర్ 5న మెగా పీటీఎంకు ఏర్పాట్లు చేయండి
- డీఈఓలు, ఎంఈఓలు క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే
- విద్యాశాఖపై సమీక్షలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

3



రాష్ట్ర వ్యాప్తంగా జాబ్ మేళాల ద్వారా..

## 78వేల మందికి ఉద్యోగాలు

- ఇండస్ట్రీ అనుసంధానంతో ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు
- స్కిల్ డెవలప్‌మెంట్‌పై సమీక్షలో మంత్రి నారా లోకేష్

3

## ఆందరికీ సమానావకాశాలు



- అదే ఎన్టీఆర్ ట్రస్ట్ ఆశయం
- ఐఓడీ అవార్డులు స్వీకరించిన అనంతరం నారా భువనేశ్వరి ఉద్ఘాటన

3

ఇకపై ప్రతి శుక్రవారం..

## ప్రతి నియోజకవర్గంలో గ్రీవెన్స్

- పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తే చర్యలు తప్పవు
- క్రమశిక్షణతో పని చేయాలి
- 15 లోపు గ్రామ స్థాయి నుండి నియోజకవర్గ కమిటీల వరకు నియామకాలు పూర్తి కావాలి
- కూటమి నాయకులతో సఖ్యతగా, సమష్టిగా పనిచేయాలి
- ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- పార్టీ నాయకులతో టెలికాన్ఫరెన్స్‌లో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా

4

## మా కుటుంబానికి స్ఫూర్తి ప్రదాత అమ్మ

### - భువనేశ్వరికి ఐఓడీ అవార్డులపై మంత్రి లోకేష్ హర్షం

3

భువనేశ్వరికి అంతర్జాతీయ పురస్కారాలు..

## తెలుగువారందరికీ గర్వకారణం

### - ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అభినందనలు



3

# ప్రభుత్వ వర్సిటీలకు ఏకీకృత చట్టం

- ఉన్నత విద్యలో పాఠ్యప్రణాళిక ప్రక్షాళన
- ఐటిఐలు, యూనివర్సిటీలు నెలలోగా పరిశ్రమలతో అనుసంధానం
- కేజీ నుంచి పీజీ వరకు సమర్థంగా స్టూడెంట్ ట్రాకింగ్ వ్యవస్థ
- యూనివర్సిటీలు, ట్రిపుల్ ఐటీల్లో వందశాతం ప్రాంగణ నియామకాలు
- ఉన్నత విద్యపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశాలు



అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పరిపాలనకు సంబంధించి ఏకీకృత చట్టం (యూనిఫైడ్ యాక్ట్) రూపొందించాలని అధికారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉన్నత విద్య, ఇంటర్మీడియట్ విద్యపై అధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కళాశాలల్లో నాలుగేళ్ల పాటు ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగాలు లభించడం లేదు.. అమీర్‌పేటలో నాలుగు నెలల కోచింగ్‌తో విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తున్నారు.. ఈ నేపథ్యంలో ఉన్నత విద్య పాఠ్యప్రణాళికను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఐటిఐలు, యూనివర్సిటీలను నవంబర్ లోగా పరిశ్రమలతో అనుసంధానానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేటు కాలేజీలను కూడా నైపుణ్యం పోర్టల్‌తో అనుసంధానం చేసి ప్రాంగణ నియామకాలకు గ్యారంటీ ఇవ్వాలని, కళాశాలల్లో తప్పనిసరిగా ముఖ ఆధారిత హాజరు నమోదుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కేజీ నుంచి పీజీ వరకు స్టూడెంట్ ట్రాకింగ్ వ్యవస్థను సమర్థంగా రూపొందించాలని, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్స్ మెరుగుదలకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీపైనా సమావేశంలో చర్చించారు. సమర్థ్, ఈ - గవర్నెన్స్ పైనా సమావేశంలో చర్చించారు. యూనివర్సిటీలు, ఐటిఐ, ట్రిపుల్ ఐటీల్లో ప్రాంగణ నియామకాలపై ఈ సందర్భంగా మంత్రి ఆరా తీశారు. వంద శాతం ప్రాంగణ నియామకాలకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని యూనివర్సిటీల్లో స్టూటెండ్ ఫీడ్ బ్యాక్ మెకానిజం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ సూచించారు.

### ఇంటర్ ఉత్తీర్ణతా శాతం పెంపునకు చర్యలు

ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణతా శాతం పెంపునకు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు. ఇంటర్ విద్యపై ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇంటర్‌లో చేపట్టిన సంస్కరణలను ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. ఇకపై అన్ని గ్రూపులకు వారాంతపు పరీక్షలు నిర్వహించడంతో పాటు ట్రాకింగ్ వ్యవస్థను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వృత్తి విద్య కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులను ట్రాకింగ్ చేయాలన్నారు. ప్రైవేటు కాలేజీలకు అనుమతులపై కాల పరిమితి ఉండాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. అక్షర ఆంధ్ర కార్యక్రమం పైనా మంత్రి సమీక్షించారు. ఈ ఏడాది 25 లక్షల మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఈ దిశగా చర్యలు చేపట్టినట్లు అధికారులు వివరించారు. ప్రైవేటు యూనివర్సిటీలపైనా సమావేశంలో చర్చించారు.

ఈ సమావేశంలో మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె.మధుమూర్తి, కళాశాల విద్యాశాఖ డైరక్టర్ నారాయణ భరత్ గుప్త, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్‌కి అరుదైన గౌరవం

## ఆంధ్రప్రదేశ్ ప్రజలకు గర్వకారణం

- మంత్రి నారా లోకేష్ హర్షం



అమరావతి (చైతన్యరథం): చట్టం, న్యాయ పరిరక్షణకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేస్తున్న అపారమైన కృషికి అరుదైన గౌరవం దక్కిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. కర్ణాటక స్టేట్ లా యూనివర్శిటీ నుండి గవర్నర్ అబ్దుల్ నజీర్ గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా మంత్రి లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఇది ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజా సేవకు దక్కిన గౌరవంగా మంత్రి అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ ఇది గర్వకారణమని ఒక ప్రకటనలో మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# ఈనెల 27న సింగపూర్‌కు ఉత్తమ ఉపాధ్యాయులు!



- అక్కడి అధునాతన విధానాలపై అధ్యయనం
- డిసెంబర్ 5న మెగా పీటీఎంకు ఏర్పాట్లు చేయండి
- డీఈఓలు, ఎంఈఓలు క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే
- విద్యాశాఖపై సమీక్షలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

అమరావతి (చైతన్యరథం): అధునాతన విద్యా విధానాలపై అధ్యయనానికి రాష్ట్రంలో 78మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను ఈనెల 27వ తేదీన సింగపూర్ పంపేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖపై మంత్రి లోకేష్ బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఈ నెల 27నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు వారం రోజుల పాటు ఉత్తమ ఉపాధ్యాయులు సింగపూర్‌లోని ప్రముఖ స్కూళ్లను సందర్శించాలి.. అక్కడి అధునాతన సాంకేతికలతో అనుసరిస్తున్న బోధనా పద్ధతులు.. క్లాసు రూముల్లో వాతావరణం తదితరాలపై పూర్తిస్థాయి అధ్యయనం చేసి, రాష్ట్రంలో విద్యా ప్రమాణాల మెరుగుకు మనం ఏం చేయగలమో నివేదిక రూపంలో అందజేయాలన్నారు. ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి. గత ఏడాది మాదిరిగానే డిసెంబర్ 5వ తేదీన మెగా పేరెంట్ టీచర్ మీట్‌ను రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలి. ఇందులో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలి. విద్యార్థుల పనితీరును తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలించే విధంగా లీప్ యాప్ ను డిజైన్ చేశాం, దీని పై విస్తృతంగా ప్రచారం చెయ్యాలని మంత్రి లోకేష్ ఆదేశించారు.

### నిరంతరం పర్యవేక్షించాలి

డీఈఓ, ఎంఈఓలు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పాఠశాలల పనితీరును నిరంతరంపర్యవేక్షించాలి. ఈ-ఆఫీసును బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలి. లీప్ -1 గైడ్ లైన్స్‌కు అనుగుణంగా ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ)పై వందరోజుల కార్యాచరణను సిద్ధం చేయండి. రాష్ట్రవ్యాప్తంగా కడప మోడల్ స్మార్ట్ కిచెన్లను ఏర్పాటుచేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. నేషనల్ బెంచ్ మార్క్‌కు అనుగుణంగా పరక్, ఇతర విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా భవిత ఆటిజం సపోర్టు సెంటర్లఏర్పాటు, మౌలిక సదుపాయాలు, ఫ్యాకల్టీపై దృష్టి పెట్టాలి. ఇందుకోసం ఏర్పాటు చేసిన శాసనసభ్యుల కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకోవాలి. ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్పుల ఎంపికకు సిద్ధపడుతున్న 8వ తరగతి విద్యార్థులను చైతన్యపర్చి వారిని ప్రోత్సహించాలని అధికారులకు మంత్రి లోకేష్ సూచించారు. అమరావతి లో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు, పబ్లిక్ లైబ్రరీల బలోపేతం, పాఠశాలల్లో డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయ రామరాజు, సమగ్రశిక్ష స్టేట్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# క్షేమంగా వెళ్లి విజ్ఞానంతో తిరిగి రావాలి

- న్యూఢిల్లీ సైన్స్ టూర్‌కు ఏపీ విద్యార్థులు
- మంత్రి లోకేష్ అభినందనలు



అమరావతి (చైతన్యరథం): న్యూఢిల్లీలో నేషనల్ సైన్స్ మ్యూజియం, నెహ్రూ ప్లానిటోరియం, రష్యా సైన్స్ అండ్ కల్చరల్ సెంటర్ సందర్శనకు బయలుదేరిన రాష్ట్ర విద్యార్థుల బృందానికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలి పారు. రెండు రోజుల ఈ టూర్ ద్వారా ప్రాక్టికల్‌గా విద్యార్థుల్లో సైన్స్,టెక్నాలజీపై అవగాహన పెరుగుతుందన్నారు. క్షేమంగా వెళ్లి విజ్ఞానంతో తిరిగి రావాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

# అందరికీ సమానావకాశాలు

- అదే ఎన్టీఆర్ ట్రస్ట్ ఆశయం
- ఐఓడీ అవార్డులు స్వీకరించిన అనంతరం నారా భువనేశ్వరి ఉద్ఘాటన




లండన్ (చైతన్యరథం): ఒక సముద్రంలా.. ఒక సూర్యుడిలా వనరుల్ని, సేవలను సమాజంలో అందరికీ సమానంగా అందిస్తూ ఎన్టీఆర్ ట్రస్టు ముందుకు సాగుతోందని ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అందిస్తున్న సేవలకు.. లండన్‌లోని ప్రతిష్ఠాత్మక ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) సంస్థ నుంచి విశిష్టవ్యక్తిగా డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్- 2025 అవార్డును, అదే విధంగా హెరిటేజ్ ఫుడ్స్‌కు ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డును భువనేశ్వరి మంగళవారం రాత్రి అందుకున్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్టు తరపున సంజీవని ఫ్రీ హెల్త్ క్లీనిక్స్, మొబైల్ హెల్త్ క్యాంప్స్, సురక్షితమైన తాగునీరు అందించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు వొకేషనల్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వటంతో పాటు వారి సామర్థ్యాలు పెంచేలా నైపుణ్య శిక్షణ ఇస్తూ మహిళా సాధికారిత కోసం పనిచేస్తున్నాం. ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు అండగా నిలుస్తున్నాం. వారి జీవితం సాధారణ స్థాయికి వచ్చేంత వరకూ చేయూత అందిస్తున్నాం. ఏపీ, తెలంగాణా సహా వివిధ రాష్ట్రాల్లో ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఆపన్నులకు సాయం అందిస్తున్నాం. సమాజంలో ప్రజలు సక్రమంగా పోషకాహారం తీసుకునేలా, వ్యక్తిగతంగా పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకునేలా ట్రస్టు తరపున సేవలు అందిస్తున్నాం. ప్రజల జీవన విధానంలో మార్పు చేర్పులకు సంబంధించిన అంశాల్లోనూ సలహాలను అందిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు కృషి చేస్తున్నాం. వ్యక్తిగత ఆరోగ్యం కాపాడుకునేలా వారికి ట్రస్టు తరపున విలువైన సూచనలు అందిస్తున్నాం. సమాజంలో అందరికీ సమాన అవకాశాలు లభించాలన్నది ఎన్టీఆర్ ట్రస్టు ఆశయం. అందుకే అట్టడుగున ఉన్నవారు కూడా గౌరవంతో జీవించేందుకు అవసరమైన అంశాల్లో వారిని ప్రోత్సహిస్తున్నాం. వారికి కూడా సమానస్థాయి వచ్చేందుకు వీలుగా సహకారం అందిస్తున్నామని భువనేశ్వరి చెప్పారు.

## రాష్ట్ర వ్యాప్తంగా జాబ్ మేళాల ద్వారా..

# 78వేల మందికి ఉద్యోగాలు

- ఇండస్ట్రీ అనుసంధానంతో ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు
- స్కిల్ డెవలప్‌మెంట్‌పై సమీక్షలో మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు 175 అసెంబ్లీ నియోజక వర్గాల్లో 406 జాబ్ మేళాల ద్వారా 78వేలమంది యువతకు ఉద్యోగాలు లభించినట్లు రాష్ట్ర విద్య,ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఉండవల్లి నివాసంలో స్కిల్ డెవలప్‌మెంట్ శాఖపై మంత్రి నారా లోకేష్ బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... జాబ్ మేళాల్లో మరిన్ని సంస్థలను భాగస్వాములను చేసి యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పిం చేలా చూడాలన్నారు. గ్లోబల్ మార్కెట్లో డిమాండ్‌కు అనుగుణంగా డిజిటల్, ఏఐ సాంకేతికతలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. అధునాతన సాంకేతికతలపై ప్రపంచస్థాయి సంస్థలతో భాగస్వామ్యం కోసం కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమన్వయం చేసు కోవాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా వస్తున్న పరిశ్రమలు, వాటి అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా ఐటిఐ, పాలిటెక్నిక్‌ల కరిక్యులమ్‌లో మార్పులపై దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులు మాట్లాడుతూ... రాష్ట్రంలో పాలిటెక్నిక్ చదివిన వారిలో 94.6శాతం, ఐటిఐలలో 98శాతం మంది విద్యార్థులకు ఉద్యోగాలు లభిస్తున్నాయని తెలిపారు. యువతకు బ్లూ కాలర్ ఉద్యోగావకాశాల కోసం 30 ఇండస్ట్రీ ఎలైడ్ కోర్సులను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. 12 మోడల్ కెరీర్ సెంటర్ల ద్వారా 1,22,575 మందికి శిక్షణ ఇచ్చి నట్లు తెలిపారు. విదేశీ ఉద్యోగావకాశాల ను పెంచేందుకు రాష్ట్రంలో జర్మన్, ఇటాలియన్, జపనీస్, కొరియన్ భాషల్లో శిక్షణ కోసం ఇఫ్లూతో చర్చలు జరుపుతు న్నట్లు తెలిపారు. ఓంక్యాప్ ద్వారా 1300మందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 5 క్లస్టర్ల పరిధిలోని 16 సెక్టార్లలో 273 పారిశ్రామిక సంస్థలతో ఐటిఐ, పాలిటెక్నిక్‌లను అనుసంధానం చేసినట్లు చెప్పారు. ల్యాబ్ స్పాన్సర్‌షిప్ కోసం 17 పరిశ్రమలు ముందుకు వచ్చాయని అన్నారు. దీనిపై మంత్రి లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 16 ఇండస్ట్రియల్ క్లస్టర్ల పరిధిలో 16 పెద్ద సంస్థలను గుర్తించి పాలిటెక్నిక్, ఐటిఐలతో అనుసంధానించాలని సూచించారు.

రాష్ట్రస్థాయి న్యాక్ సెంటర్‌ను మంగళగిరిలో ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై ఐటిఐలలో 30, పాలిటెక్నిక్ కళాశాలలో 23 యాడ్ ఆన్ కోర్సులను ప్రవేశపెట్టామని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఐటిఐ, పాలిటెక్నిక్‌లకు విద్యార్థులకు సంబంధించి 95శాతం అపార్ ఐడి అథెంటికేషన్ పూర్తయినట్లు చెప్పారు. యువతకు అత్యంత ఉపయుక్తంగా తీర్చిదిద్దిన నైపుణ్యం పోర్టల్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ గణేష్ కుమార్, ఓంక్యాప్ అడ్వైజర్ సీతా శర్మ, సీడ్యాప్ సీఈఓ నారాయణ స్వామి పాల్గొన్నారు.

## మా కుటుంబానికి స్ఫూర్తి ప్రదాత అమ్మ

- భువనేశ్వరికి ఐఓడీ అవార్డులపై మంత్రి లోకేష్ హర్షం



అమరావతి (చైతన్యరథం): అంతర్జాతీయ వేదికపై తన మాతృమూర్తి భువనేశ్వరికి, హెరిటేజ్ ఫుడ్స్‌కు అరుదైన గౌరవం లభించటం పట్ల విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఇది చాలా సంతోషకర, గర్వించతగ్గ సందర్భమన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ పెట్టారు. అమ్మ.. మా కుటుంబానికి స్ఫూర్తినిచ్చే అదర్శమూర్తి. 2025 సంవత్సరానికి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) డిస్టింగ్విష్డ్ ఫెలోగా ఎంపిక కావడం.. నైతిక విలువలతో కూడిన నాయకత్వం, గుడ్ గవర్నెన్స్, సామాజిక సేవ పట్ల మీ జీవితకాల నిబద్ధతను చాటి చెబుతోంది. కార్పొరేట్ గవర్నెన్స్‌లో అత్యుత్తమ ప్రతిభకు గోల్డెన్ పీకాక్ అవార్డును గెలుచుకున్నందుకు హెరిటేజ్ ఫుడ్స్‌కు కూడా నా హృదయపూర్వక అభినందనలు. 410 సంస్థలు పోటీపడగా నిక్కచ్చి వడపోతలో వాటిని 175కి కుదించగా, అత్యంత కఠినమైన మూడంచెల ఎంపిక ప్రక్రియ ద్వారా అగ్రస్థానంలో నిలిచి పురస్కారం అందుకోవడం ఎంతైనా ప్రశంసనీయం. రాజీలేని నిబద్ధత, కొత్త ఆలోచనలు, వాటాదారుల అచంచల విశ్వాసానికి ఈ అవార్డు నిదర్శనంగా నిలుస్తోందన్నారు.

### భువనేశ్వరికి అంతర్జాతీయ పురస్కారాలు...

## మా కుటుంబానికి, తెలుగువారందరికీ గర్వకారణం

- ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అభినందనలు



అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ నారా భువనేశ్వరి లండన్‌లో రెండు అంతర్జాతీయ పురస్కారాలు అందుకోవటంపై ఆమె సోదరుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఇది తమ కుటుంబంతో పాటు, తెలుగు ప్రజలందరికీ గర్వకారణమన్నారు. ఈ మేరకు భువనేశ్వరికి అభినందనలు తెలియజేశారు. లండన్‌లోని మే ఫెయిర్ హోటల్‌లో నిర్వహించిన విశిష్ట అవార్డుల కార్యక్రమంలో భువనేశ్వరి రెండు అంతర్జాతీయ పురస్కారాలను అందుకున్నారు. సమాజ సేవలో చూపిన దృఢమైన నిబద్ధత, నైతిక విలువలతో కూడిన నాయకత్వం, ప్రజల జీవితాలను స్పర్శించిన మానవతా దృష్టికి గుర్తిం పుగా అమెకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) సంస్థ ప్రతిష్ఠాత్మక డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ – 2025 పురస్కారం అందజేసింది. అదేవిధంగా హెరిటేజ్ ఫుడ్స్‌కు ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్సు విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డు లభించింది. హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ హోదాలో నారా భువనేశ్వరి గోల్డెన్ పీకాక్ అవార్డును స్వీకరించారు. ఈ పురస్కారాలు ఆమె దూరదృష్టి, కృషి, నిజాయితీ, ప్రజల పట్ల ఉన్న సేవాభావానికి అంతర్జాతీయ స్థాయిలో లభించిన గొప్ప గౌరవాలుగా బాలకృష్ణ అభివర్ణించారు. ఆమె విలువలు, సేవాస్ఫూర్తి మనందరికీ ఆదర్శం, ప్రేరణగా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా నా చెల్లెలు నారా భువనేశ్వరికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నానని ఒక ప్రకటనలో బాలకృష్ణ పేర్కొన్నారు.



## నూతన చేనేత బ్రాండ్..

# 'కొత్తూరు వసంత వర్ణ'

- ఆవిష్కరించిన మంత్రి లోకేష్
- విజయవాడలో చేనేత వస్త్ర ప్రదర్శన 'వసంతం-2025'ను ప్రారంభించిన మంత్రి



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ ఎంజీ రోడ్డులోని శ్రీ శేషసాయి కల్యాణ వేదికలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'వసంతం-2025' చేనేత వస్త్ర ఎగ్జిబిషన్‌ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 'వసంతం-2025' పేరుతో రెండు రోజుల వార్షిక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌లో వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత, చేతివృత్తుల కార్మికులు తయారుచేసిన వివిధ ఉత్పత్తులను 70కి పైగా స్టాల్స్ లో ఏర్పాటుచేశారు. ఆయా స్టాల్స్ ను మంత్రి పరిశీలించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రకృతి సహజసిద్ధ రంగులతో తయారుచేసిన 'కొత్తూరు వసంత వర్ణ' నూతన చేనేత బ్రాండ్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెక్రటరీ ఎస్.రంజన, ఇతర ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సుజాత, సౌభాగ్యలక్ష్మి, పద్మ, శైలజ, తదితరులు పాల్గొన్నారు.










## ఇకపై ప్రతి శుక్రవారం..

# ప్రతి నియోజకవర్గంలో గ్రీవెన్స్



- పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తే చర్యలు తప్పవు
- క్రమశిక్షణతో పని చేయాలి
- 15 లోపు గ్రామ స్థాయి నుండి నియోజకవర్గ కమిటీల వరకు నియామకాలు పూర్తి కావాలి
- కూటమి నాయకులతో సఖ్యతగా, సమష్టిగా పనిచేయాలి
- ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- పార్టీ నాయకులతో టెలికాన్ఫరెన్స్‌లో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా

అమరావతి (చైతన్యరథం): క్రమశిక్షణకు మారుపేరైన తెలుగుదేశం పార్టీలో అన్ని స్థాయిల నాయకులందరూ పార్టీ విధానాలకు కట్టుబడి పనిచేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేశారు. నేతలు ఎవరైనా పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు ఇకపై ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించాలని సూచించారు. అదే రోజు స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని సూచించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచి ముఖ్యనేతలతో బుధవారం పల్లా టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు గ్రీవెన్స్ సక్రమంగా నిర్వహించడం లేదన్నారు. నాయకులు ప్రజల సమస్యలు సరైన రీతిలో పరిష్కరించి వుంటే కేంద్ర కార్యాలయంలో మంగళవారం మంత్రి లోకేష్ నిర్వహించిన ప్రజా దర్బార్‌కు 4వేల మంది ఎందుకు వస్తారన్నారు.

### 15 లోపు పార్టీ కమిటీలు

ఈ నెల 15వ తేదీ లోపు నియోజకవర్గ కమిటీల నుంచి గ్రామ స్థాయి కమిటీల వరకు పార్టీ నియామకాలు పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించారు. ఆలోపు పూర్తి చేయలేకపోతే జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఎదుట హాజరుకావాల్సి ఉంటుందని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అంటే క్రమశిక్షణకు మారు పేరు.. కొందరు నాయకుల వల్ల పార్టీకి చెడ్డపేరు వస్తోంది.. పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్నారని పల్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి నాయకులు వారి ప్రవర్తన మార్చుకోవాలని, పదేపదే పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ నాయకులు నిరంతరం కృషిచేయాలి.దానికి తగ్గట్టు నియోజకవర్గాల్లో కార్యక్రమాల్లో నిర్వహిస్తూ.. క్యాడర్‌ను కలుపుకుంటూ.. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలని సూచించారు.కూటమి నేతల మధ్య విభేదాలు సృష్టించేందుకు వైసీపీ ప్రయత్నిస్తున్నందున.. అందరూ సఖ్యతతో పని చేయాలి.. సంయమనం పాటించాలి.. సోషల్ మీడియాలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టడంతోపాటు వైసీపీ అసత్య ప్రచారాలకు ప్రభావితం కాకుండా వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత నాయకులపై ఉందని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పని చేయాలని స్పష్టం చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, పార్లమెంట్, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాల పునర్వ్యవస్థీకరణ..

# కసరత్తు తుదిదశకు!

- కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లపై త్వరలో సీఎం చంద్రబాబుకు నివేదిక
- అల్లూరి జిల్లాలో ప్రత్యేక ఆథారిటీ ఏర్పాటు
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి
- సచివాలయంలో మంత్రుల బృందం భేటీ



అమరావతి (చైతన్యరథం): జిల్లాల పునర్వ్యవస్థీకరణ సమస్యల పరిష్కారంపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం తుది దశకు చేరింది. దీనిపై అతి త్వరలోనే సీఎం చంద్రబాబుకు నివేదిక ఇవ్వాలని మంత్రుల బృందం నిర్ణయించింది. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు సహా మండలాలు, గ్రామాల సరిహద్దుల మార్పులకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలను సిఫార్సు చేయనున్నారు. జిల్లాల పునర్విభజన సమస్యల పరిష్కారంపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం బుధవారం సచివాలయంలో సమావేశమై సుదీర్ఘంగా చర్చించింది. ఈ భేటీలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, నిమ్మల రామనాయుడు, నాదెండ్ల మనోహర్, బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. మంత్రి సత్యకుమార్ వర్చువల్‌గా హాజరయ్యారు. సమావేశం అనంతరం రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ పరిపాలనా సౌలభ్యం కోసం అందిన వివిధ ప్రతిపాదనలపై సుదీర్ఘంగా చర్చించామని చెప్పారు. ఈ చర్చల ఆధారంగా సీసీఎల్‌ఏ నివేదిక రూపొందిస్తుందని, దీనిపై మరోసారి చర్చించి సీఎం చంద్రబాబుకు అందిస్తామని, ఆ తర్వాత తుది నిర్ణయాలు తీసుకుంటారని చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రత్యేక అభివృద్ధి ఆథారిటీని ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారన్నారు. ఆథారిటీ ఎలా ఏర్పాటు చేయాలి...ఏవిధంగా ఉండాలనే అంశాలపై చర్చించామని తెలిపారు. కొత్తగా ఎనిమిది జిల్లాల ఏర్పాటుపై ప్రజల నుండి వినతులు వచ్చాయని, కానీ పరిపాలనా పరంగా సౌలభ్యంగా ఉండే వాటిపైనే నిర్ణయం ఉంటుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మేరకు సానుకూల నిర్ణయాలు ఉంటాయని చెప్పారు. కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాట్లపై కూడా చాలా ప్రతిపాదనలు వచ్చాయని, కొన్ని రెవెన్యూ డివిజన్లు దాదాపు 125 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని, కొత్త డివిజన్ల ఏర్పాటు పైన కూడా సుదీర్ఘంగా చర్చించామని, పరిపాలనా సౌలభ్యం మేరకు కొత్త డివిజన్ల ఏర్పాటు ఉంటుందని చెప్పారు, పోలవరం ముంపు గ్రామాలపై కూడా లోతుగా చర్చించామన్నారు.

### సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ఏసీబీ తనిఖీలు మంచి సంకేతం

సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో బుధవారం ఏసీబీ తనిఖీలు చేయడం మంచి సంకేతమన్నారు. కూటమి ప్రభుత్వ పారదర్శకత పాలనకు ఇది నిదర్శనన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతిపై ప్రజల నుండి ఫిర్యాదులు అందాయని, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని, దీంతో అధికారుల్లోనూ భయం ఉంటుందని అన్నారు. గతంలో కూడా రిజిస్ట్రేషన్ శాఖపై వచ్చిన అవినీతి ఆరోపణలపై చర్యలు తీసుకున్నామని, కొంత మందిని సస్పెండ్ కూడా చేశామని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు.

# పరామర్శ పేరుతో జగన్‌రెడ్డి నాటకం బట్టబయలు

- రైతులతో మాట్లాడిస్తూ అడ్డంగా దొరికిపోయారు
- రావడం..రాళ్లేయడం.. వెళ్లడం నీచ రాజకీయం
- చంద్రబాబు పర్యవేక్షణతోనే ప్రాణనష్టం లేదు
- 24 గంటల్లోనే తుఫాన్ నష్టం అంచనాకు చర్యలు
- పదిరోజుల తర్వాత వచ్చి విమర్శలు సిగ్గుచేటు
- చంద్రబాబు లండన్ పర్యటన ప్రజల కోసమే తప్ప నీలా దోచింది దాచుకోవడానికి కాదు
- పనిచేసే ప్రభుత్వంపై నిందలేస్తామంటే సహించరు
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం

మచిలీపట్నం(చైతన్యరథం): తుఫాన్ వచ్చిన పది రోజుల తర్వా త వచ్చి కూటమి ప్రభుత్వంపై నిందలు వేయడానికి జగన్‌రెడ్డికి సిగ్గుండాలని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. మచిలీపట్నం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో మీడియాతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి వ్యవహార శైలిపై మండిపడ్డారు. తుఫాన్‌తో దెబ్బతిన్న ప్రతి రైతును ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పంట పరిశీలన నెపంతో వచ్చి బలప్రదర్శన చేయాలనుకోవడం హేయం. పచ్చి అబద్ధాలు మాట్లా డుతూ యాత్ర చేశాడు. తుఫాన్‌తో రైతులు అవస్థలు పడుతుంటే కనీసం పట్టించుకోకుండా ఎక్కడున్నారని ప్రశ్నించారు. తుఫాన్ సమయంలో కూటమి ప్రభుత్వం రైతులకు ఏమీ చేయలేదంటే ప్రజలే నమ్మడం లేదు. అందుకే డబ్బులిచ్చి జనాల్ని రప్పించుకుని విమర్శించే ప్రయత్నం కూడా బెడిసి కొట్టిందన్నారు. మచిలీపట్నం నియోజకవర్గం కోన గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త జంగాల వెంకటేశ్వరరావు అనే రైతుతో రామరాజుపాలెంలో రైతులకు ఏమీ అందడం లేదని మాట్లాడించారు.

మచిలీపట్నం రైతుకు పెడనలో సహాయం అందలేదని చెప్పించి అడ్డంగా దొరికిపోయారని ఎద్దేవా చేశారు. పంట పొలాల్లోకి వెళ్లి గట్లపై నడుస్తూ.. సినిమా షూటిం గులతో డ్రామాలాడారు. ఇంత వర్షం పడినా ఎక్కడా పంటలు ముంపునకు గురవ్వకపోవడానికి కూటమి ప్రభుత్వ పనితీరే నిదర్శ నం. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క కాలువలో కూడా పూడిక తొలగించిన పాపాన పోలేదు. కూటమి అధికారంలోకి రాగానే పూడికలు తొలగించాం. అందువల్లనే పంటల ముంపు నుంచి రక్షించుకోగలిగాం. తుఫాన్ తీరం దాటిన 24 గంటల్లోనే ప్రభావి త ప్రాంతాల్లో పంట నష్టం గురించి పూర్తి వివరాల సేకరణ ప్రారంభించాం. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2 లక్షల హెక్టార్లలో వరి పంట, 1.83 లక్షల హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బతి న్నాయని, 46 వేల కిలోమీటర్ల రోడ్లు పాడయ్యాయని గుర్తించాం. సుమారుగా రూ.5600 కోట్ల నష్టం జరిగినట్లు కేంద్రానికి నివేదించినట్లు తెలిపారు.



## ప్రజలకు అండగా ప్రభుత్వం

తుఫాన్ ప్రభావం మొదలైనప్పటి నుంచి ఎమ్మెల్యేలు, మంత్రు లు, అధికారులంతా కూడా ప్రజల్లో ఉండి వారికి అండగా నిలిచారు. చంద్రబాబు, లోకేశ్ తుఫాన్ ప్రభావం ఉన్న నాలుగు రోజులు ఆర్టీజీఎస్‌లో ఉండి పర్యవేక్షించారు. తీరం దాటిన వెంట నే ఏరియల్ సర్వే చేశారు. ఆ తర్వాత అమలాపురంలో పర్యటించి రైతులతో మాట్లాడి నష్టం వివరాలు తెలుసుకున్నారు. వెంటనే నష్ట అంచనా నివేదికలు తయారు చేయాలని సూచించారు. పవన్ కల్యాణ్ అవనిగడ్డ నియోజకవర్గంలో దెబ్బతిన్న పంటలను పరిశీ లించి రైతులతో మమేకమయ్యారు. చంద్రబాబు లండన్ వెళ్లారని, లోకేష్ కికెట్ మ్యాచ్‌కి వెళ్లారని అనడానికి జగన్‌రెడ్డి సిగ్గుపడాలి. మహిళలను ప్రోత్సహించడం కోసం క్రికెట్ మ్యాచ్ చూడ్డానికి వెళితే దాన్ని కూడా విమర్శించడం హేయం. చంద్రబాబు లండన్ వెళ్లింది నీలా షాపింగుల కోసమో, ట్రీట్‌మెంట్ కోసమో కాదు. ఈ నెల 14, 15న విశాఖ కేంద్రంగా జరిగే పెట్టుబడుల సదస్సుకు ఆహ్వానించడానికి వెళ్లారు. తన సతీమణికి అత్యంత ప్రతిష్టాత్మక అవార్డు అందించగా తోడుగా వెళ్లారు. జగన్‌రెడ్డి తల్లిపై కేసు వేశాడు. చెల్లిని రోడ్డున వదిలేశాడు. కానీ చంద్రబాబు తన సతీమ ణికి ప్రతిష్టాత్మక అవార్డు వస్తే.. తోడుగా వెళ్లారు. దాన్ని కూడా రాజకీయాలకు వాడుకోవడానికి బుద్ధి ఉందా? అని మండిపడ్డారు.

## ప్రభుత్వంపై దుష్ప్రచారం సిగ్గుచేటు

రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లేందుకు శ్రమి స్తున్న ప్రభుత్వంపై విమర్శలు సిగ్గుచేటు. ఐదేళ్లు పాలన వదిలి పబ్జీ ఆడుకున్న జగన్‌రెడ్డి కూడా విమర్శలు చేయడం సిగ్గుచేటు. రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం కోసం దేశ విదేశాలకు వెళ్లి పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. ప్రతిష్టాత్మక కంపెనీలను ఏపీకి రప్పించాం. గూగుల్ లాంటి భారీ పెట్టుబడి ఏపీకి వచ్చిందంటే అది చంద్రబాబు పనితీరు. స్పీడ్ ఆఫ్ డూయిం గ్ బిజినెస్ అనే నూతన విధానంతో ముందుకు వెళ్తున్నాం. అర్సెల్ మిట్టల్, బీపీసీఎల్ లాంటి పెట్టుబడులు ఏపీకి రావడానికి ఏకైక కారణం చంద్రబాబు తపనే. బూతులు మాట్లాడడం, వ్యక్తిత్వ హననానికి పాల్పడడం తప్ప ఈ జిల్లాలోని వైసీపీ నాయకులకు చేతనైందేమీ లేదు. కానీ కూటమి నాయకులు తుఫాన్ సమ యంలో నిత్యం ప్రజల్లో ఉంటూ.. అండగా నిలిస్తే.. వైసీపీ నేతలు ఎక్కడున్నారని ప్రశ్నించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోని వారి ని పునరావాస కేంద్రాలకు తరలించి ప్రతి ఒక్క కుటుంబానికి ఆర్థికసాయం, నిత్యావసర వస్తువులు అందించాం. వేట నిషేధం కారణంగా మత్స్యకారులకు 50 కిలోల బియ్యంతో నిత్యావసర వస్తువులు అందించాం. 33శాతానికి మించి పంట నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ.10 వేల ఆర్థిక సాయం ప్రకటించామని తెలిపారు.

## రైతులను గాలికొదిలేసిన చరిత్ర మీది

గత ఐదేళ్ల పాలనలో ఇన్ పుట్ సబ్సిడీని జగన్‌రెడ్డి గాలికి వదిలేశారు. కేంద్రం ఇచ్చిన నిధుల్ని తన ఖాతాలో వేసుకోవడం తప్ప చేసిందేమీ లేదు. కూటమి ప్రభుత్వం రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద ఇచ్చే రూ.20 వేలలో ఇప్పటికే ప్రతి రైతుకు రూ.7 వేల చొప్పున ఇచ్చాం. మిగిలిన సొమ్మును కూడా మరో రెండు విడతల్లో ఇవ్వబోతున్నాం. ధరల స్థిరీకరణ గురించి మాట్లాడే జగన్ రెడ్డి.. ఐదేళ్లు ఏం చేశావో సమాధానం చెప్పగలవా? ఇప్పటికే మామిడి, పొగాకు, మిర్చి రైతులకు ప్రభుత్వం మద్దతు ధరలు ప్రకటించి తోడుగా నిలుస్తోంది. జగన్ రెడ్డి హయాంలో కౌలు రైతులను రోడ్డున పడేస్తే.. మేము 99శాతం ఈ క్రాప్ చేయించాం. పంటల బీమాను జగన్ రెడ్డి నిర్వీర్యం చేశాడు. కనీసం ఐదేళ్లలో ఒక్కసారి కూడా రైతులను పరామర్శించలేదు. పని చేసే అధికారులను కూడా అవమానించడం సిగ్గుచేటు. అధికారులను ప్రోత్సహించడం పోయి అవమానిస్తే సహించేది లేదని జగన్ రెడ్డి గుర్తుంచుకోవాలి. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసి క్షణక్షణం మానిటర్ చేసిన కలెక్టర్‌పై విమర్శలు చేయడానికి బుద్ధి ఉందా? తుఫాన్‌తో 900 వరకు విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి, వందలాది ట్రాన్స్ ఫార్మర్లు కూలిపోయాయి. అయినా 24 గంట ల్లోనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాం. ఇంత బాగా పని చేసిన అధికారుల్ని విమర్శించడానికి జగన్‌రెడ్డి సిగ్గుపడాలని హితవుపలికారు. రాష్ట్రంలో ఏ ఒక్క రైతుకు నష్టం లేకుండా చూసుకుంటున్నాం. ప్రతి రైతును ఆదుకుంటాం. నష్టం అంచనా విషయంలో కలెక్టర్‌ను ఉద్దేశించి విమర్శలు చేస్తున్నారు. జగన్ రెడ్డి ఒకవైపు పరామర్శించిన ప్రాంతానికి సమీపంలోనే అధికా రులు పంట నష్టాన్ని అంచనా వేస్తూ పొలాల్లో తిరుగుతున్నారు. అది కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కేంద్రంతో సంబం ధం లేకుండా రూ.13,500 ఇస్తానన్న జగన్‌రెడ్డి.. కేంద్రం ఇచ్చే సొమ్మును కలిపి అందించడం వాస్తవం కాదా? కానీ కూటమి ప్రభుత్వం రూ.20 వేలు ఇస్తామన్నాం..ఇస్తున్నాం. రైతు నుంచి పంట సేకరించిన 24 గంటల్లోనే సొమ్ము చెల్లిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే. నష్టపోయిన పంటల గురించి జగన్ రెడ్డి దగ్గర ఏమైనా సమాచారం ఉన్నా తీసుకుని పరిష్కరించడానికి మేము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ అందించేందుకే సబ్ స్టేషన్లు

- ఏపీఈపీడీసీఎల్ పరిధిలో 65కు పైగా నిర్మాణం
- అనకాపల్లి జిల్లాలో 20 వేల ఎస్సీ, ఎస్టీ
- లబ్ధిదారులకు ఉచితంగా పీఎం సూర్యఘర్
- వైసీపీ ట్రూ అప్ ఛార్జీలలో 13 పైసలు తగ్గించాం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అనకాపల్లి(చైతన్యరథం): ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చడంతో పాటు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయం సరఫరా చేయడానికే సబ్ స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ముందుగా అనకాపల్లిలో రూ.5.50 కోట్లతో నిర్మించనున్న సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయం భవానికి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణతో కలిసి మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన చేశారు. అనంతరం మాడుగుల నియోజక వర్గ పరిధిలోని కే.కోటపాడు మండలం చౌడువాడతో పాటు మాడుగుల మండలం కింతలిలో నిర్మించిన 3311 కేవీ విద్యుత్ ఉప కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం చౌడువాడలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాకు 10 సబ్‌స్టేషన్లు మంజూరు చేశామన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నా మన్నారు. బయట నుంచి విద్యుత్ కొనుగోళ్లను కూడా గణనీయంగా తగ్గించామన్నారు. దీని ద్వారా శాఖాపరమైన వ్యయాన్ని, ప్రజలపై పడే భారాన్ని తగ్గిస్తున్నామని తెలిపారు. ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చడం కోసం ఏపీ ఈపీడీసీఎల్ పరిధిలోని 11 జిల్లాలలో రూ.250 కోట్లతో మొత్తం 65కు పైగా సబ్ స్టేషన్లను నిర్మిస్తున్నట్లు వివరించారు. ప్రజల అవసరార్థం మాడుగుల నియోజకవర్గానికే రెండు సబ్ స్టేషన్లు కేటాయించామన్నారు. స్థానిక శాసనసభ్యుని విజ్ఞప్తి మేరకు ఇదే నియోజకవర్గానికి మరో సబ్ స్టేషన్ మంజూరు చేసినట్లు తెలిపారు. అదే విధంగా అనకాపల్లి జిల్లాలోని 20 వేల ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచితంగా పీఎం సూర్యఘర్ పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. వారి ఇళ్లకు సోలరైజేష్ చేస్తామని హామీ ఇచ్చారు. అనకాపల్లి పరిధిలోని కే.కోటపాడు, వెంకన్నపాలెం విద్యుత్ కేంద్రాలపై పెరుగుతున్న ఒత్తిడి(లోడ్)ను తగ్గించేందుకు చౌడువాడలో 3311 కేవీ ఉప విద్యుత్ కేంద్రాన్ని నిర్మించినట్లు మంత్రి తెలిపారు. ఎప్పుడూ లేని విధంగా తుఫాను సమయంలో కేవలం 24 గంటల వ్యవధిలోనే 16,000పైగా దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేసి, విద్యుత్ సరఫరా పునరుద్ధరించామన్నారు. సీఎం చంద్రబాబు దార్శినిక పాలనలో తీసుకున్న విద్యుత్ సంస్కరణల ఫలితంగానే రాష్ట్రంలో విద్యుత్ ఇబ్బందులు తొలగిపోయాయని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యుత్ శాఖను ఆదాయ వనరుగా చూసి, ప్రజలపై మోయలేని భారాలు మోపా రని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం విధించిన 40 పైసల ట్రూ అప్ ఛార్జీలలో ఇప్పటికే 13 పైసలను తగ్గించామని తెలిపా రు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారని మంత్రి గుర్తు చేశారు.

## పరిశ్రమల స్థాపనకు భూముల గుర్తింపు

అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గంలో రెండు వేల ఎకరాలను గుర్తించామని, వాటిని పరిశ్రమల స్థాపనకు అవసరమైన విధంగా అభివృద్ధి చేస్తామన్నా రు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మాట్లాడుతూ మాడుగుల ప్రాంతంలో పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ వంటి విద్యా సంస్థల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు, ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, అనకాపల్లి ఎస్ఈ ప్రసాద్ తో పాటు పలువురు కూటమి నేతలు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# దుబాయ్‌లో ముగిసిన మంత్రి నారాయణ పర్యటన

- చివరిరోజు మూడు కంపెనీల ప్రతినిధులతో భేటీ
- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానం

దుబాయ్ (చైతన్యరథం): దుబాయ్‌లో పురపాలక మంత్రి నారాయణ బృందం మూడురోజుల పర్యటన బుధవారంతో ముగిసింది. ఏపీలో పెట్టు బడులు పెట్టేందుకు దుబాయ్ కంపెనీలు ఆసక్తి కనబరిచాయి. ఈ మేరకు మంత్రి నారాయణతో ఆయా కంపెనీల ప్రతినిధులు వివిధ అంశాలపై చర్చించారు. మూడో రోజు పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం దుబాయ్‌లోని షార్జా చాంబర్‌కు వెళ్లారు. ఇక్కడ బీఆ ఫెసిలిటీ కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ కంపెనీ వేస్ట్ మేనేజ్‌మెంట్, రికవరీ ప్లాంట్‌ల ఏర్పాటుతో పాటు వైద్య రంగంలో ప్రపంచ ప్రసిద్ధి పొందింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఉన్న మున్సిపాలిటీల్లో చెత్త సేకరణ, ప్రాసెసిం గ్ చేస్తున్న విధానాన్ని బీఆ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని మున్సిపాలిటీలను డంపింగ్



రహితంగా మార్చాలనే లక్ష్యంతో ముందుకు వెళ తున్న అంశాన్ని మంత్రి కంపెనీ ప్రతినిధులకు వివరించారు. రాష్ట్రంలో వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందుకు రావాలని ఆహ్వానించారు. మధ్యాహ్నం అజ్మాన్‌లో టెక్టాన్ ఇంజనీరింగ్ అండ్ కనస్ట్రక్షన్ కంపెనీ ఎండీ ఎస్.లక్ష్మణ్‌తో సమావేశమయ్యారు. విద్యుత్, ఆయిల్, గ్యాస్‌తో పాటు భారీ నిర్మాణాల ప్రాజెక్ట్‌ల్లో ఈ కంపెనీకి 22 ఏళ్ల అనుభవం ఉంది. రిజర్వాయర్లు, పంపింగ్ స్టేషన్లు, ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ల నిర్మాణంలో ప్రపంచంలో అనేక దేశాల్లో ప్రాజెక్టులు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, గత 15 నెల కాలంలో రాష్ట్రానికి వచ్చిన ప్రాజెక్టుల వివరాలతో పాటు అమరావతి నిర్మా ణం గురించి టెక్టాన్ కంపెనీ ప్రతినిధులతో మంత్రి చర్చించారు. అమరావతి నిర్మాణంలో పలు ప్రాజెక్టుల నిర్మాణంలో భాగస్వా మ్యం కావాలని మంత్రి కోరారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు టెక్టాన్ కంపెనీ ఆసక్తి కనబరిచింది. సాయంత్రం దుబాయ్‌లోని కార్ఫోనాటిక్ కంపెనీ ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు. అమెరికా కేంద్రంగా ఉన్న ఈ సంస్థ మైనింగ్, విద్యుత్ రంగాలతో పాటు షిప్ బిల్డింగ్, ఇన్‌లాండ్ వాటర్ వేస్, ఏవియేషన్ ప్రాజెక్టుల్లో ప్రపంచ ప్రసిద్ధి గాంచింది. శ్రీలంక, జాంబియాతో పాటు 5 దేశాల్లో మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఏపీలో నౌకల నిర్మాణం, ఏవియేషన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు కార్ఫోనాటిక్ సంస్థ ఆసక్తి కనబరిచింది. విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు కంపెనీల ప్రతినిధులను హాజరుకావాలని ఆహ్వా నించారు. దుబాయ్ పర్యటన ముగించుకుని బుధవారం రాత్రికి మంత్రి నారాయణ బృందం హైదరాబాద్ చేరుకుంది. మంత్రి వెంట సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శ్రీనివాస్ ఉన్నారు.

# పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

- వారి కోసం రూ.25 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ
- ప్రజలందరి హెల్త్ ప్రొఫైల్‌ను డిజిటలైజేషన్ చేస్తాం
- వైసీపీ హయాంలో వైద్య రంగాన్ని భ్రష్టు పట్టించారు
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి
- కేజీహెచ్‌లో డయాలసిస్ యూనిట్ పునఃప్రారంభం

విశాఖపట్నం(చైతన్యరథం): ప్రజలు ఆరోగ్యంగా.. ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని, దానిలో భాగంగానే వైద్య సేవలను యూనివర్సల్ డిజిటలైజ్ విధానంలో ప్రజలకు చేరువ చేస్తున్నామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. సీఎస్ఆర్ కింద ఎన్టీపీసీ సమ కూర్చిన రూ.2 కోట్ల ఆర్థిక సహాయంతో కేజీహెచ్ నెఫ్రాలజీ విభాగంలో ఆధునీకరించిన హీమో డయాలసిస్ యూనిట్‌ను ఆయన బుధవారం పునఃప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ క్రమంలో ముందుగా యూనిట్ లోపల కలియ తిరిగిన ఆయన రోగులతో మాట్లాడారు. వారి యోగక్షేమాలను



అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందని దానిలో భాగంగా అందరికీ ఉపయోగపడేలా రూ.25 లక్షలతో సార్వత్రిక ఇన్సూరెన్స్ కల్పించేందుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని గుర్తు చేశారు. కుప్పంలో సంజీవని పేరుతో పైలట్ ప్రాజెక్టు అమలు చేస్తున్నామని, దశల వారీగా రాష్ట్రంలోని ప్రజ లందరికీ డిజిటలైజ్ వైద్యసేవలను చేరువ చేస్తామని చెప్పారు. కేజీహెచ్ నెఫ్రాలజీ విభాగంలో ఇప్పటికే 13 సబ్ యూనిట్లతో సేవలు అందుతున్నాయని, అదనంగా ఎన్టీపీసీ సాయంతో మరొక 10 కొత్త సబ్ యూనిట్లను సమకూర్చగలిగామని మంత్రి వివ రించారు. ప్రమాదకర వ్యాధులున్న వారికి ఇక్కడ సేవలందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలందరికీ మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని మంత్రి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్‌రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, మేయర్ పీలా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, ఏఎంసీ పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ రవిరాజు, ఏఎంసీ ప్రిన్సిపాల్ కేవీఎస్ సంధ్యాదేవి, కేజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ బీవీ రమణ, సూపరింటెండెంట్ ఐ.వాణి, ఆర్ఎంవో శ్రీహరి, నెఫ్రాలజీ విభాగం ఇన్‌చార్జి హెచ్‌వోడీ రత్నప్రభ, ఎన్టీపీసీ ప్రతి నిధులు పాత్రో, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ సమయంలో ఎక్కడ దాక్కున్నావ్ జగన్?

- రైతులపై ప్రేమ నటిస్తూ కపట నాటకాలా?
- పంటనష్టం అంచనాలు తప్పని నిరూపించగలరా?
- పంటల బీమా చెల్లించకుండా మీరు మోసగించలేదా?
- నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం
- గృహ నిర్మాణ, సమాచార మంత్రి కొలుసు పార్థసారథి



నూజివీడు (చైతన్యరథం): రైతులపై జగన్‌రెడ్డి కపట ప్రేమ నటిస్తున్నాడని మంత్రి కొలుసు పార్థసారథి మండిపడ్డారు. తుఫాన్‌కు 10 రోజుల ముందు, తుఫాను తర్వాత వారం రోజులు ఎక్కడ దాక్కున్నావో ప్రజలకు చెప్పగలరా? అని ప్రశ్నించారు. నూజివీడులోని క్యాంపు కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సాంకేతిక పరిజ్ఞానంతో తుఫాన్ తీవ్రతపై అప్రమత్తం చేసి నష్టాన్ని నివారించేలా చూశారని తెలిపారు. నష్టపోయిన ప్రతి రైతును, ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం. తుఫానుకు ముందు, తరువాత కూడా అధికార యంత్రాంగం ఎంతో చిత్తశుద్ధితో పనిచేసింది. తుఫాన్ కారణంగా జరిగిన పంట నష్టాలు, ఆస్తి నష్టాలను వెంటనే గుర్తించి రైతులకు, బాధిత కుటుంబాలకు పరిహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తుఫాన్ కారణంగా రాష్ట్రంలో 1,63,366 హెక్టార్లలో పంటల నష్టం జరిగింది. గత సంవత్సర కాలంలో రాష్ట్రంలో తుఫాన్‌లు, వరదలు కారణంగా నష్టపోయిన రైతులకు రూ.310.30 కోట్లు పరిహారంగా అందించాం. రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు.

**తుఫానుకు ముందు, తర్వాత ఎక్కడ దాక్కున్నావ్?**

తుఫాన్ ముందు 10 రోజులు, తరవాత వారంరోజుల వరకు ప్రజలకు కనీసం ప్రజలకు మొఖం కూడా చూపించకుండా బెంగుళూరులో సేదదీరిన వైసిపి నాయకుడు...తుఫాను పూర్తిగా వెలిసిన తరవాత కలుగులోంచి ఎలుకలాగా బయటకు వచ్చి భీభత్సం చేస్తున్నాడు. రైతులు, ప్రజలపై కపట ప్రేమ చూపుతూ, మొంథా తుఫాన్ కారణంగా 15 లక్షల ఎకరాలలో తుఫాన్ నష్టం జరిగిందని, ప్రభుత్వం నష్టాన్ని తక్కువ చేసి చూపిస్తోందని ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నాడు. వైసీపీ నాయకులు 10 మంది, కూటమి పార్టీల నుంచి తాను, మరో పది మంది నాయకు లూ రాష్ట్రంలో పర్యటించి పంట నష్టాలను పరిశీలిద్దాం, మా ప్రభుత్వం చెప్పిన లెక్కలు తప్పు అని రుజువు చేసే దమ్ముందా జగన్? నిరూపించలేని పక్షంలో జగన్‌రెడ్డి తన పార్టీ చేస్తున్నది కేవలం దుష్ప్రచారమేనని నైతిక బాధ్యత వహించే దమ్ము ఉందా? జగన్‌రెడ్డి ప్రభుత్వం పంటల బీమా ప్రీమియం చెల్లించకుండా రైతులను మోసం చేసింది, పార్లమెంట్‌లో దీనిపై చర్చ జరిగింది నిజం కాదా అని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా ఆనాడు చంద్రబా బు ధర్నా చేస్తే రైతులకు అప్పటికప్పుడు పరిహారం అందించిన విషయం గుర్తు లేదా అని ప్రశ్నించారు.

**మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా రూ.811 కోట్లు ఇచ్చాం**

ధరల స్థిరీకరణ పేరుతో జగన్ ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదు. కూటమి ప్రభుత్వం పొగాకు, మామిడి, ఉల్లి, కోకో తదితర రైతులకు రూ.811 కోట్లు మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం కింద అందించాం. రాష్ట్రంలో ఈ-క్రాప్ 97 శాతం వరకు పూర్తి అయింది. ఈ-క్రాప్ నమోదు కారణంగా ఏ రైతుకూ పంట నష్టపరిహారం చెల్లించడం ఆపడంలేదు. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు 6 నెలలకు పైగా పెట్టిన బకాయిలు రూ.1,670 కోట్లను మా ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులకు చెల్లించాం. వైసీపీ ప్రభుత్వంలో కేవలం 1.43 లక్షల కౌలు రైతు లకు గుర్తింపు కార్డులు ఇచ్చి రూ.7,500 మాత్రమే సహాయం చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని 9.13 లక్షల మంది కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు జారీ చేసి రూ.10 వేలు చొప్పున రెండు విడతల్లో రూ.20 వేలు అందిస్తామని తెలిపారు.

**జగన్ గురివిందగింజ కబుర్లు మానుకోవాలి**

కూలిన విద్యుత్ స్తంభాలను 3 గంటల నుంచి 24 గంటలలోగా ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యాన్ని పునరుద్ధరించాం. జిల్లా కలెక్టర్లు, మంత్రులు తుఫాన్ ముందస్తు జాగ్రత్త చర్యలు, సహాయక చర్యలు చక్కగా చేసి, తుఫాన్ సమయంలో రైతులకు, ప్రజలకు ఎన్నో సేవలందించారు. తుఫాను ప్రభావం మొత్తం తగ్గి పోయిన తర్వాత జగన్ రాష్ట్రానికి వచ్చి గురివిందగింజ కబుర్లు చెప్పి రైతులు, ప్రజలను అబద్ధాలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తు న్నాడు. తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని హెచ్చరించారు.

**దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్ పంపిణీ**

నూజివీడు మండలం నూజివీడు మంత్రి క్యాంపు కార్యాల యంలో బుధవారం 24 మందికి దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్‌ను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులు సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. అర్హులైన వారికి ఉపకరణాలు, పింఛ న్లు అందిస్తున్నామని, ఇంకా అర్హులు ఉంటే సమీప సచివాల యంలో దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు.

## ఐదేళ్ల పాలనలో తీవ్ర వేధింపులు, అక్రమ అరెస్టులు..

# ఆనాడు బీసీలు గుర్తుకు రాలేదా?

- జగన్‌పై మంత్రి సవిత మండిపాటు
- కల్తీ మద్యం కేసులో జోగి రమేష్ పాత్ర ఉన్నందునే అరెస్ట్
- బీసీ పేరుతో జగన్ డైవర్షన్ రాజకీయాలు
- టీడీపీతోనే బీసీల అభ్యున్నతి
- వివిధ బీసీ కులాల కార్పొరేషన్ల చైర్మన్ల వర్క్‌షాప్ ముగింపు సమావేశంలో పాల్గొన్న మంత్రి




విజయవాడ (చైతన్యరథం): కల్తీ మద్యం తయారీ, అమ్మకాల్లో జోగి రమేష్ అరెస్టయినప్పుడు బీసీలు గుర్తుకొచ్చారా.. మీ పాలనలో వెనుకబడిన తరగతులపై తప్పుడు కేసులు బనాయించి, అక్రమ అరెస్టులు చేసినప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా అని జగన్ రెడ్డిపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మండిపడ్డారు. నా బీసీలంటూ ఓట్లు వేయించుకుని, అయిదేళ్ల పాటు అన్ని విధాలా వెనుబడిన వర్గాలను అణగదొక్కిన ప్రబుద్ధుడు జగన్ అని అగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్‌లో నిర్వహిస్తున్న బీసీ కార్పొరేషన్ల చైర్మన్ల వర్క్‌షాప్ ముగింపు సమావేశంలో బుధవారం మంత్రి సవిత పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తోందని, దీనిలో భాగంగానే రూ.1000 కోట్లతో ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ పథకం కింద కుల, చేతివృత్తులవారికి ఆధునిక పరికరాలు అందజేసి, వారికి శాశ్వత ఉపాధి కల్పించనున్నామని వెల్లడించారు. ఆది నుంచి బీసీల సంక్షేమానికి టీడీపీ అవిరళ కృషి చేస్తోందన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబు బీసీల సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనూ, విభజిత ఏపీలోనూ ఎన్నడూ లేనివిధంగా బీసీల అభ్యున్నతికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో రూ.47,456 కోట్లు కేటాయించారన్నారు. ఇదొక చరిత్రన్నారు. బీసీ విద్యార్థుల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని, బీసీ నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందజేస్తున్నామని తెలిపారు. గతంలో ఆదరణ 1.0, ఆదరణ 2.0 పథకాలను సీఎం చంద్రబాబునాయుడు అమలుచేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ సారి ఆదరణ 3.0 పథకాన్ని ప్రారంభించడానికి చర్యలు ప్రారంభించారని, ఇందుకోసం రూ.1000 కోట్లు కేటాయించారని వెల్లడించారు. ఆదరణ 3.0 పథకంలో భాగంగా కుల, చేతివృత్తుల వారికి ఆధునిక పరికరాలు అందివ్వనున్నట్లు వెల్లడించారు. ఏయే వృత్తుల వారికి ఎటువంటి పరికరాలు కావాలో తెలుసుకోవడమే ఈ వర్క్‌షాపు ప్రధానోద్దేశమన్నారు. కుల, చేతివృత్తుల వారికి ఆధునిక పరికరాలు అందజేసి, శాశ్వత ఉపాధి కల్పించడమే సీఎం చంద్రబాబునాయుడు ప్రధాన ఉద్దేశమని మంత్రి సవిత తెలిపారు.

### బీసీల పేరుతో డైవర్షన్ రాజకీయాలు

స్వార్థపూరిత రాజకీయాలకు జగన్ రెడ్డి కేరాఫ్ అడ్రాస్ అని మంత్రి సవిత మండిపడ్డారు. అధికారంలో ఉన్న అయిదేళ్ల బీసీలపై అన్ని విధాలా వేధింపులకు పాల్పడి, వారికి నరకం చూపిన దుర్మార్గుడు జగన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టించాడని, ఇదేమిటని ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టులు చేయించిన చరిత్ర ఆయనదేనన్నారు. కల్తీ మద్యం తయారీ, అమ్మకాల్లో జోగి రమేష్‌ను పోలీసులు అరెస్టు చేయడంతో బీసీ కార్డుతో జగన్ డైవర్షన్ రాజకీయాలకు తెర తీశాడని మంత్రి సవిత దుయ్యబట్టారు.

### బీసీల ద్రోహి జగన్

ఐదేళ్ల పాలనలో బడుగు, బలహీన వర్గాలపై వేధింపులకు పాల్పడినప్పుడు జగన్‌కు బీసీలు గుర్తుకు రాలేదా..అని మంత్రి సవిత ప్రశ్నించారు. బీసీ నిధులు పక్కదారి పట్టించడంపై జగన్ ప్రభుత్వాన్ని నిలదీయడంతో.. బీసీ వర్గాలకు చెందిన ప్రస్తుత మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడి వంటి వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసినప్పుడు వెనుబడిన తరగతులు వారు గుర్తుకు రాలేదా..అని నిలదీశారు. నా బీసీలంటూ ఓట్లు వేయించుకుని, వారిని అన్ని విధాల అణచివేసిన చరిత్ర జగన్ దేనన్నారు. ఆయన బీసీల ద్రోహి అని మండిపడ్డారు. కల్తీ మద్యం తయారీలో జోగి రమేష్ పాత్ర ఉన్నట్లుగా ఈ కేసులో ఏ 1 నిందితుడు జనార్దనరావు పోలీసులకు చెప్పాడన్నారు. జనార్దనరావు ఎవరో జోగి రమేష్‌కు తెలియదని ఒక పక్కన జగన్ చెబుతుంటే.. తాను, జనార్దనరావు ఫ్యామిలీ ఫ్రెండ్స్‌మని మరోపక్క జోగి రమేష్ చెబుతున్నాడు.. ప్రజలు ఎవరి మాటలు నమ్మాలని మంత్రి సవిత ప్రశ్నించారు. జగన్ కు జోగి రమేష్ పై ఉన్న ప్రేమ బీసీలపై లేదన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో కక్ష సాధింపులకు తావేలేదన్నారు. కల్తీ మద్యం తయారీలో ఎంతటి వారున్నా ఉపేక్షించేది లేదని మంత్రి సవిత స్పష్టంచేశారు.

### కౌండిన్య మహర్షికి ఘన నివాళులు

అంతకుముందు బీసీ కార్పొరేషన్ల చైర్మన్ల సమావేశంలో కౌండిన్య మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి మంత్రి సవిత ఘన నివాళులర్పించారు గౌడ కులస్తులకు కౌండిన్య మహర్షి మూల పురుషుడని, ఆయన వేదపండితుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, కార్పొరేషన్ చైర్మన్లు రెడ్డి అనంతకుమారి, వీరంకి వెంకటగురుమూర్తి సహా 17 మంది చైర్మన్లు, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థికి మంత్రి డోలా పరామర్శ

**- మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం**



విశాఖపట్నం (చైతన్యరథం): తీవ్ర అనారోగ్యానికి గురై విశాఖ మెడికోవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీకాకుళం జిల్లా కొల్లివలస అంబేద్కర్ గురుకుల పాఠశాల 9వ తరగతి విద్యార్థి బోనెల చరణ్‌ను మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని మంత్రి డాక్టర్లను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించా లని ఆదేశించారు. అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థి చరణ్ ని మంత్రి స్వామి ప్రత్యేక చొరవ తీసుకుని మెడికవర్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి నేడు విద్యార్థిని పరామర్శించారు అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యంపై మంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఈ విద్యా సంవత్సరంలో తీవ్ర అనారోగ్యానికి గురైన 37 మందికి ప్రత్యేక చొరవతో వైద్యం చేయించి వారి ప్రాణాలు కాపాడారు.

## 8న రాష్ట్ర పండుగగా భక్త కనకదాస జయంతి

**- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

అమరావతి (చైతన్యరథం): ఈ నెల ఎనిమిదో తేదీన భక్త కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీచేసినట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. భక్త కనకదాస జయంతి సందర్భంగా రాష్ట్ర స్థాయి ఉత్సవాన్ని అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ఉత్సవానికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నట్లు తెలిపారు. అన్ని జిల్లాల్లోనూ భక్త కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ఆ ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొనట్లు మంత్రి సవిత వెల్లడించారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస తన కీర్తనలు, రచనలతో సమాజంలో అసమానతలపైనా, కుల వ్యవస్థపైనా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. సామాజిక రుగ్మతల నిర్మూలనకు కనకదాస చేసిన సేవలు శ్లాఘనీయమన్నారు. అటువంటి మహానీయుని జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం ఆనందకరమన్నారు. గతేడాది అనంతపురంలో భక్త కనకదాస రాష్ట్ర స్థాయి జయింతిని నిర్వహించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు.

## జగన్నాటకాలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు

- జె బ్రాండ్ కి తోడు జేఆర్ బ్రాండ్
- వైసిపి వాళ్ళ వంకర బుద్ధి పోవాలని దేవుణ్ణి కోరుకుంటా
- అవినీతి చేసి కులం కార్డు వాడుతారా.
- పార్థివ దేహాలపై చిల్లర ఏరుకునే రకం.. జోగి రమేష్
- మీడియా సమావేశంలో మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం (చైతన్యరథం): జగన్ ఆడే జగన్నాటకాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, వైసిపి నాయకుల వంకర బుద్ధి మారాలని దేవుని కోరుకుంటా నని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఆయన రామచంద్రపురంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రాష్టంలో తుఫాన్ విలయ తాండవం చేసి అన్నదాతలు పుట్టెడు కష్టంలో ఉన్న రైతుల పరామర్శల పేరుతో జగన్ జె జే లు కొట్టించుకుంటూ.. బల ప్రదర్శన చేస్తున్నారని విమర్శించారు. ఒకప్పుడు జే బ్రాండ్(జగన్)కు తోడు. జే ఆర్(జోగి రమేష్) బ్రాండ్ తోడైందని ఎద్దేవా చేశారు. ప్రజల ప్రాణాలతో ఆటలాడుకునే నకిలీ మద్యం తయారుచేసి ప్రభుత్వ షాపుల్లోనే విక్రయాలు జరిపారని అన్నారు. సిట్ అధికారులు పక్కా ఆధారాలతో జోగి రమేష్‌ను అరెస్టు చేశారని అన్నారు. మరోపక్క జగన్ తన వికృత శేష్టలతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు.

సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో చంద్రబాబు-లోకేష్‌లు శ్రమిస్తుంటే, ఆరోపణలు చేసే పనిలో జగన్ నిమగ్నం అయ్యారని దుయ్యబట్టారు. నిజాయితీ పాలనకు ప్రజలు అండగా ఉన్నారని అబద్ధాలతో రాజకీయాలు చేసే జగన్ కాలం ముగిసిందని వివరించారు.

రాష్ట్రానికి మంచి చేయడానికంటే అబద్ధాల ప్రచారమే ముఖ్యమని భావించే జగన్ రెడ్డి, ఇప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ గురించి మాట్లాడేంత నైతిక స్థాయి లేదన్నారు. పాలన అంటే ఏమిటో కూడా తెలియని జగన్, నాలుగేళ్ల లోపే రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైతుల కష్టాలు పెరిగినా, యువతకు ఉద్యోగాలు రాకపోయినా, ప్రభుత్వ ఉద్యోగులకు హక్కులు దక్కకపోయినా జగన్ మాత్రం నాటకాలు, అబద్ధాలు, ప్రచారాలు మాత్రమే చేశాడన్నారు. తుఫాన్ సమయంలో ప్రజలకు అండగా నిలిచిందా జగన్ పార్టీ? ఒక్క వాటర్ ప్యాకెట్ కూడా పంపించలేదని ఇదేనా ప్రజల పక్షాన నిలవడం అంటే అని ప్రశ్నించారు. జగన్ హయాంలో తొమ్మిది తుఫాన్ లు వచ్చి రైతులు కష్టాలు పడిన తగు సహాయం చేయలేకపోయారని అన్నారు. జగన్ అండ చూసుకొని మాజీ మంత్రి జోగి రమేష్ మట్టి మాఫియా, కరోనా టైంలో అక్రమ మందుల అమ్మకాలు, అగ్రిగోల్డ్ భూముల కబ్జాలు, తాజాగా కల్తీ మద్యం కేసులో పూర్తి ఆధారాలతో, జోగిరెడ్డి అతని సోదరుడు రామును అధికారులు అరెస్ట్ చేశారన్నారు. ఈ కేసులో ఏ1 ముద్దాయి వాంగ్మూలంలో పూర్తి వివరాలు వెల్లడించారన్నారు. అవినీతి చేసి బీసీ కార్డు కులం వాడుకోవడం చేతగానితనమని విమర్శించారు. అవినీతి చేయడంలో మీకు మీరే సాటి.. మీకు ఎవరూ లేరు పోటీ అని మంత్రి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇకనైనా డ్రామాలకు తరలించకపోతే జగన్ అండ్ కో వారికి ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టండి

**- వరల్డ్ ట్రావెల్ సమ్మిట్‌లో మంత్రి కందుల దుర్గేష్**
**- రెండోరోజు పలు కంపెనీల ప్రతినిధులతో భేటీ**

అమరావతి/లండన్: ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టాలని లండన్‌లో జరుగుతున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్ (డబ్ల్యూటీఎం)-2025 ప్రదర్శన వేదికగా మంత్రి కందుల దుర్గేష్ ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. ఏపీ టూరిజం సెక్టార్‌లో పెట్టుబడు లు పెడితే భరోసా కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. సింగిల్ విండో విధానంలో అనుమతులు జారీ చేస్తామ ని చెబుతూ నవంబరు 14,15 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని కోరారు. ఏపీ పర్యాటక రంగానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం కల్పించేందుకు వరల్డ్ ట్రావెల్ మార్కెట్ -2025 ఎగ్జిబిషన్ చక్కని వేదికగా ఉపయో గపడిందని తెలిపారు. ఏపీ స్టాల్ ద్వారా పర్యాటక రంగంలో అమలు చేస్తున్న నూతన పర్యాటక పాలసీ విధానాలను, పర్యాటక హోదా కల్పన తదితర అంశాలను కూలంకషంగా వివరించారు. రెండోరోజు సమ్మిట్‌లో భాగంగా ట్రాన్స్ ఇండస్ కంపెనీకి చెందిన యూకే లీడింగ్ ఏషియా ట్రావెల్ స్పెషలిస్ట్ హరి దగ్గుబాటి, ఏకే ట్రావెల్ ఏజెన్సీ ఫౌండర్ ఆంథోని కింగ్స్లే, యూరోప్, నార్త్ ఆఫ్రికాకు



చెందిన సీఎంసీవో సంస్థ మైస్ స్పెషలిస్ట్ క్రిస్ ఫోర్డ్, తమిళ నాడు టూరిజం బోర్డు డైరెక్టర్ జెక్కు కురియన్ కురియాకోస్ తదితర ప్రతినిధులతో మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. లికా రేడియో ఛానల్ ప్రజెంటర్ రూబిరాజ, ట్రావెల్ అండ్ టూర్ వరల్డ్ ఆన్‌లైన్ ట్రావెల్ పబ్లికేషన్ ఎడిటర్‌లకు ఇంటర్వ్యూ ఇచ్చారు. అనేక మంది అంతర్జాతీయ మీడియా ప్రతినిధుల ద్వారా ఏపీ పర్యాటక వాణిని వినిపించారు. ఈ సందర్భంగా మం త్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం పర్యాటక రంగం లో అమలు చేస్తున్న విధి విధానాలను వెల్లడించి పలువురు ఇన్వెస్ట ర్లను ఆకర్షించేందుకు డబ్ల్యూటీఎం సరైన వేదికగా భావిస్తు న్నామన్నారు. ఈ సందర్భంగా పీపీపీ విధానంలో ఏపీ పర్యాటక రంగాన్ని వృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఇక్కడికి వచ్చిన ఇన్వెస్ట ర్లు ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెడితే మరింత వృద్ధి సాధించి స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిం చేందుకు వీలు కలుగుతుందన్నారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే తాము రూ.12,000 కోట్ల పర్యాటక పెట్టుబడులను ఆకర్షించామ న్నారు. ఈ క్రమంలో క్యారవాన్, హోమ్ స్టే, టెంట్ సిటీ, ల్యాండ్ అలాట్ మెంట్ పాలసీలను వివరించారు. పర్యాటక పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు పలు రాష్ట్రాల్లో, దేశాల్లో రోడ్ షోలను నిర్వ హిస్తున్నామన్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టే ఇన్వెస్టర్ల కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సింగిల్ విండో విధా నంలో అనుమ తులు జారీ చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ప్రఖ్యాత స్టార్ హోటళ్లు, బీచ్ రిసార్ట్స్ ఏపీకి వచ్చాయన్నారు. ఈ క్రమంలో ప్రైవేట్ పార్టనర్స్ పర్యాటక రంగాన్ని వృద్ధి చేసేందుకు ముందుకు వస్తున్నారని వివరించారు.

# సైన్స్ ఎక్స్‌పోజర్ టూర్‌కు విద్యార్థులు

**ప్రభుత్వ ప్రోత్సాహానికి ఇదే నిదర్శనం: మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అభినందన**

విజయవాడ(చైతన్యరథం): సైన్స్ ఎక్స్‌పోజర్ టూర్ టూ న్యూఢిల్లీ కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థులను మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అభినందించారు. విజయవాడ సమగ్ర శిక్ష అభి యాన్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో వారిని ప్రశం సించారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు, విద్యాశాఖ కార్యద ర్శి కోన శశిధర్, సమగ్ర శిక్షా ఏపీ ఎస్‌పీడీ శ్రీనివాస్, సైన్స్ సిటీ ఆఫ్ ఏపీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ఏపీ సైన్స్ సిటీ, సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వ ర్యంలో జిల్లాకు ఇద్దరు చొప్పున 52 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఈ కార్యక్రమానికి ఎంపిక చేయడం సంతోషకర మన్నారు. సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వ ర్యంలో.. గ్రామీణ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ప్రోత్సాహానికి ఇదే నిదర్శనం. సీఎం చంద్ర బాబు ఆలోచనల మేరకే విద్యార్థి దశలోనే శాస్త్రీయ దృక్పథం,



సైన్స్ టెక్నాలజీపై చిన్నారుల్లో ఆసక్తిని ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నాం. ఇంత పెద్దఎత్తున ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తొలిసారి విమాన ప్రయాణ అనుభూతిని అందిస్తున్న ఘనత సైతం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వానిదే. ఈ నెల 6 నుంచి 8 తేదీ వరకు జరిగే ఈ టూర్ లో నేషనల్ సైన్స్ మ్యూజియం, నెహ్రూ ప్లానిటోరియం, రష్యా సైన్స్ అండ్ కల్చర ల్ సెంటర్ సందర్శన ద్వారా విద్యార్థుల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ అవగాహన పెరుగుతుంది. విద్యార్థులంతా తమ ఆలోచనలకు సరైన రీతిలో పదును పెడితే భవిష్యత్తులో మీరే ఒక సత్య నాదెళ్ల, సుందర్ పిచాయ్‌లా ఆకాశమే హద్దుగా ఎదుగుతారు. ఈ టూర్ విద్యార్థుల బాల్య జీవితంలో ఒక అపూర్వఘటనగా మిగిలిపోతుంది. పుస్తకాలు, టీచర్లు బోధించే విద్యకే పరిమితం కాకుండా ప్రాక్టికల్‌గా సైన్స్ అండ్ టెక్నాలజీని అర్థం చేసుకోవ డానికి ఈ టూర్లు ఎంతో ఉపయోగకరం. నాసాకు చెందిన ఇంజనీర్లు, ప్రఖ్యాత శాస్త్రవేత్తలతో ప్రత్యక్షంగా మీ ఆలోచనలు పంచుకోవడానికి విద్యార్థి జీవితంలో మీకు దొరికిన గొప్ప అవకాశం. ఎడ్యుకేషన్ టూర్‌లు.. విద్యార్థుల్లోని సృజనాత్మకత, సరికొత్త ఆవిష్కరణలు, క్లిష్టతరమైన ఆలోచన విధానాలను పెంచుతాయి. గ్రామీణ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ఏపీ సైన్స్ సిటీ చేపట్టే కార్యక్ర మాలను ప్రభుత్వం అన్ని విధాలుగా, అండగా నిలుస్తోంది. విద్యార్థులకు సైన్స్ అండ్ టెక్నాలజీపై అవగాహన కల్పించడంతో పాటు, టెక్నాలజీ రంగంలో సమగ్రాభివృద్ధిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఆంధ్ర ప్రదేశ్ సైన్స్ సిటీ, సమగ్ర శిక్ష అభియాన్‌కు అభినందనలు తెలిపారు.

# కాళ్లు పట్టుకునే చరిత్ర మీది..

**- సేవా మూర్తి..భువనమ్మ పేరెత్తే అర్హత లేదు**
**- అవార్డులు వస్తుంటే తట్టుకోలేకపోతున్నారు**
**- మరోసారి విమర్శలు చేస్తే సహించేది లేదు**
**- వైసీపీ పాలనలోనే ఆరోగ్యశ్రీ బకాయిలు**
**- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి**
**- వైసీపీ నేత ప్రసన్నకుమార్‌కు కౌంటర్**



నెల్లూరు (చైతన్యరథం): మెడికల్ కళాశాలల్లో నారా కుటుంబా నికి భాగమంటూ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. నెల్లూరు జిల్లాలో ప్రసన్న నాయకుడు..రాజకీయాల్లో కాళ్లు పట్టుకోవడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. గతంలో ఎన్టీఆర్, చంద్రబాబు కాళ్లు పట్టుకున్నాడు..ఆ తర్వాత వైఎస్సార్, జగన్‌రెడ్డి కాళ్లు పట్టుకున్నాడు. ఇక్కడుంటే వాళ్లను తిడతాడు...అక్కడుంటే వీళ్లను తిట్టడం ఆయనకు కొత్త కాదు. లక్ష్మీపార్వతి ఆయనకు దైవం.. నారా భువనేశ్వరమ్మ అంటే ఈర్ష్య. భువనేశ్వరమ్మకు వస్తున్న మంచి పేరు చూసి తట్టుకోలేక అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తు న్నారని ధ్వజమెత్తారు. నారాయణ మెడికల్ కాలేజీలో అనధికార భాగం పెట్టుకున్నారని మాట్లాడుతున్నాడు..ఆమెకు ఏమి అవస రం.. ఎన్టీఆర్ కుమార్తె, సీఎం చంద్రబాబు సతీమణి.. హెరి టేజ్ చైర్ పర్సన్‌గానూ రాణిస్తున్నారు. గోల్డెన్ పీకాక్ అవార్డు కూడా నిన్న అందుకున్నారు. దేశంలోనే అత్యుత్తమ డెయిరీగా తీర్చిదిద్ద డంతో పాటు కొత్త ఉత్పత్తుల ఆవిష్కరణలోనూ భువనేశ్వరమ్మ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీగా విశేష సేవలు అందించినందుకు డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ కూడా పొందారు. లండన్‌కు చెందిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ ఆమెకు ఆ అవార్డు ప్రదానం చేసింది. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా విద్య, వైద్యం, మహిళా సాధికారిత, విపత్తుల్లో సాయం, రక్తదాన శిబిరా లు, విద్యార్థి సహాయ పథకాలు, తలసేమియా రోగులకు రక్తమా ర్పిడితో పాటు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. అన్నమ య్య డ్యాం తెగిపోయినప్పుడు ఊళ్లకు ఊళ్లు కొట్టుకుపోయి 50 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. అప్పట్లో సీఎంగా ఉన్న జగన్‌రెడ్డి కనీసం వారిని పరామర్శించిన పాపాన పోలేదు... ఎలాంటి సాయమూ చేయలేదు. మా భువనేశ్వరమ్మ తమ సొంత నిధుల నుంచి ఒక్కో కుటుంబానికి రూ.లక్ష అందించారని గుర్తు చేశారు. ఇన్ని సేవాకార్యక్రమాలు చేపడుతూ పేదలకు అండగా నిలిచే భువనేశ్వరమ్మ పేరెత్తే అర్హత ప్రసన్నకు లేదని హితవు పలికారు.

**ఆరోగ్యశ్రీ బకాయిలు పెట్టి వెళ్లారు**

ఆరోగ్యశ్రీ పెండింగ్ బకాయిల గురించి ప్రసన్న మాట్లాడటం సిగ్గుచేటు. 2024 జూన్‌లో అధికారం కోల్పోయే నాటికి ఆస్పత్రు లకు జగన్‌రెడ్డి రూ.2700 కోట్ల బాకీ పెట్టి కుర్చీ దిగిపోయాడు. ఆరోగ్య శ్రీ బకాయిలను నెలాఖరు లోపు క్లియర్ చేయడానికి మా ప్రభుత్వం కృషి చేస్తోంది. మీరు ఆ రోజు పెట్టిన బకాయిలు ఈ రోజుకీ ఉన్నాయి.. తమ ప్రభుత్వం పెట్టిన బకాయిలు ఏమీ లేవు. జగన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథక పరిమితిని రూ.25 లక్షలకు పెంచా మని గొప్పలు చెబుతున్నారు. రాష్ట్రంలో ఏ వ్యక్తికి అయినా రూ.25 లక్షల విలువైన వైద్యం ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేసినట్టు చూపించగలరా? అని ప్రశ్నించారు. నెల్లూరులోని ప్రముఖ ఆస్పత్రులైన అపోలో, కిమ్స్ రెండూ జగన్‌రెడ్డి హయాం లోనే ఆరోగ్యశ్రీ సేవల నుంచి వైదొలిగాయి. ఎవరు ఏమి చెబితే అది మాట్లాడటం కాదు..విషయ పరిజ్ఞానం పెంచుకోవాలని ప్రసన్నకు హితవు పలికారు. భువనమ్మ గురించి ఇంకోసారి మాట్లాడితే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

# పీఎం జన్ వికాస్‌కు రూ.203.69 కోట్లు

**- మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి మౌలిక వసతులు**
**- చంద్రబాబు నాయకత్వంలో పథకాల సమర్థ వినియోగం**
**- న్యాయ, మైనార్టీ సంక్షేమ మంత్రి ఫరూక్ వెల్లడి**



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ప్రధానమంత్రి జన్ వికా స కార్యక్రమం (పీఎంజేవీకే) ద్వారా మైనారిటీల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పనుల కోసం రూ.203.69 కోట్లు మొత్తా న్ని కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని రాష్ట్ర న్యాయ మైనా రిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించి మైనారిటీ సంక్షేమం కోసం కేటాయించిన బడ్జెట్‌లో పీఎంజేవీకే కింద రూపొందించిన పనులు, అభివృద్ధి ప్రణాళిక, ఆర్థిక తోడ్పా టు, తదితర వాటి పూర్తికి రూ.203.69 కోట్లు మొత్తాన్ని ప్రభు త్వం విడుదల చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసిందని మంత్రి పేర్కొన్నారు. మైనారిటీలు ఎక్కువగా ఉండే ప్రాంతాల అభివృద్ధి, సమస్యలను పరిష్కరించడానికి కేంద్రం నేతృత్వంలో, రాష్ట్రాల భాగస్వామ్యంతో పీఎంజేవీకే పథకాన్ని అత్యంత పటిష్టంగా, పార దర్శకంగా అమలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభు త్వం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, కేంద్ర మైనారిటీ పథకాలను కూడా సమర్థవం తంగా వినియోగించుకోవడం ద్వారా మైనారిటీ వర్గాల సంక్షేమానికి కార్యాచరణ బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. కేంద్రం నిధులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సమన్వయంతో ముందుకు సాగడంలో భాగంగానే 2025-2026 ఆర్థిక సంవత్సరంలో పీఎంజేవీకే పనుల కోసం నిధులు విడుదల చేయడంతో విస్తృత మౌలిక వసతుల కల్పనకు అవకాశం కలుగుతుందని తెలిపారు.

## కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో..

# దీవుల్లోని గ్రామాలు అనుసంధానం

- రాష్ట్ర ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ పథకం నిధులు మంజూరుకు నిర్ణయం
- కేంద్రం సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ
- నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు
- అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం
- మొంథా తుపానులో నష్టపోయిన కౌలు రైతుల వివరాలతో నివేదిక ఇవ్వాలి
- సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అమరావతి (చైతన్యరథం): కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలోని ఎదురుమొండి దీవులవాసుల చిరకాల కల ఏటిమొగ, ఎదురుమొండి హై లెవల్ వంతెన నిర్మాణాన్ని సాకారం చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఈ వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతోపాటు కేంద్ర ప్రభుత్వ సాస్కీ పథకం నుంచి నిధులు సమకూరుస్తామన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణకు తక్షణం చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. బుధవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టం అంచనాలు, నియోజకవర్గ అభివృద్ధి, తదితర అంశాలపై మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్, ఇంజినీరింగ్ అధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అవనిగడ్డ ప్రాంతంలో ఉన్న అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల సమస్యకు పరిష్కారం చూపుతానని చెప్పారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిపోయిన అభివృద్ధి పనులను ముందుకు తీసుకువెళ్లే అంశంపైనా ఈ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ మొంథా తుపాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తీర ప్రాంత గ్రామాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. గత వారం అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన సమయంలో నష్టపోయిన వారిలో కౌలు రైతులు కూడా ఉన్న విషయం నా దృష్టికి వచ్చింది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టం అంచనాలు త్వరితగతిన పూర్తి చేయడంతోపాటు కౌలు రైతులకు కూడా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఒక్క కృష్ణా జిల్లాలోనే 60 వేల మందికి పైగా సీసీఆర్సీ కార్డులు కలిగిన కౌలు రైతులు ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. నమోదు చేసుకోని కౌలు రైతుల సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉంటుంది. నష్టపోయిన ప్రతి కౌలు రైతుని గుర్తించి వారికి ఇబ్బందులు కలగకుండా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని పవన్ ఆదేశించారు.

### గత ప్రభుత్వం నిర్లక్ష్యం ఖరీదు రూ.50 కోట్లు

అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని తీర ప్రాంతంలో కాలువలను సముద్రానికి అనుసంధానిస్తూ నిర్మించిన అవుట్ ఫాల్ స్లూయిజ్‌లు పని చేయకపోవడం కారణంగా నాగాయలంక, కోడూరు మండలాల పరిధిలో సుమారు 5 వేల ఎకరాలు ముంపునకు గురవుతున్న విషయం మా దృష్టికి వచ్చింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇవి పూర్తిగా పని చేయకుండాపోయాయి. గ్రీజ్ పెట్టడం వంటి కనీస నిర్వహణ పనులకు కూడా నోచుకోలేదు. ఫలితంగా అవుట్ ఫాల్ స్లూయిజ్‌లు మొరాయించడం వల్ల సముద్రం పోటెత్తిన ప్రతిసారి ఉప్పు నీరు తమ పొలాలను ముంచెత్తుతోందని, ఈ సమస్యకు పరిష్కారం చూపాలని దివిసీమ రైతులు కోరుతున్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నేడు అవుట్ ఫాల్ స్లూయిజ్ లను పునరుద్ధరించేందుకు రూ.50 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తోంది. అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో మొత్తం ఏడు అవుట్ ఫాల్ స్లూయిజ్‌లు పునర్నిర్మాణం చేపట్టాల్సి ఉంది. జాతీయ విపత్తుల నిర్వహణ నిధుల నుంచి వీటికి కేటాయింపులు చేసి నిర్మాణాన్ని పూర్తి చేస్తాం. అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల సమస్య పరిష్కారానికి అవసరం అయితే ఢిల్లీ వెళ్లి కేంద్ర పెద్దలతో మాట్లాడతా. నూతనంగా నిర్మించబోయే అవుట్ ఫాల్ స్లూయిజ్‌లు దీర్ఘకాలం రైతులకు ఉపయోగపడే విధంగా డిజైన్లు పక్కాగా రూపొందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పవన్ చెప్పారు.

### కల నెరవేరుస్తాం

ఎదురుమొండి దీవుల్లో నివాసం ఉంటున్న 20 వేల మంది ప్రజల చిరకాల వాంఛ ఏటిమొగ - ఎదురుమొండి బ్రిడ్జి నిర్మాణానికి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తాం. కృష్ణా నదిపై నిర్మించతలపెట్టిన ఈ హైలెవల్ బ్రిడ్జ కోసం ఇప్పటికే రూ.109 కోట్ల నాబార్డు నిధులు మంజూరయ్యాయి. అలైన్మెంట్‌లో మార్పుల కారణంగా నిర్మాణ వ్యయం పెరిగిన విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే తెలియచేశారు. రూ.60 కోట్లు వరకూ నిర్మాణ వ్యయం పెరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతోపాటు సాస్కీ పథకం నుంచీ తగిన నిధులు సమకూరుస్తాము. నిర్ణీత కాల వ్యవధిలో ఏటిమొగ - ఎదురుమొండి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని పవన్ అన్నారు.

### త్వరితగతిన అటవీ అనుమతుల ప్రక్రియ

ఎదురుమొండి దీవుల పరిధిలో ఎదురుమొండి - గొల్లమంద మధ్య రహదారి నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.13.88 కోట్లు కేటాయించాం. ఈ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయ్యింది. అయితే ఈ రోడ్డులో కొంత భాగం అటవీ శాఖకు చెందిన భూమిలో ఉంది. నాచుగుంటకు వెళ్లే రహదారి నిర్మాణం కూడా కొంత భాగం అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిపోయింది. అటవీ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో పరిస్థితులను పరిశీలించి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలి.

కృష్ణా నది సముద్రంలో కలిసే హంసలదీవి పవిత్ర సాగర సంగమ ప్రాంతానికి ప్రజలు వెళ్లేందుకు అటవీ శాఖ కొంత రుసుము వసూలు చేస్తున్న విషయం మా దృష్టికి వచ్చింది. హిందువులంతా ఈ ప్రాంతాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. వసూలు చేస్తున్న రుసుము తక్కువే అయినప్పటికీ భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశం కాబట్టి అటవీశాఖ అధికారులు ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలని పవన్ సూచించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ, కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్, జిల్లా అటవీశాఖ అధికారులు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో మంత్రి స్వామి తనిఖీలు



విశాఖపట్నం (చైతన్యరథం): ప్రభుత్వం అందించే కోచింగ్ సద్వినియోగం చేసుకుని బాగా చదివి సమాజంలో మంచి పేరు, ప్రఖ్యాతులు సాంఘిక సంక్షేమ, విశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి విద్యార్థులకు సూచించా రు. బుధవారం మధ్యాహ్నం రుషికొండ వద్ద అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా లైబ్రరీ, కంప్యూటర్ రూమ్, సెమినార్ హాల్ తదితర వసతులను తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా స్టడీ సర్కిల్‌లో కోచింగ్ పొందుతున్న విద్యార్థులతో మంత్రి మాట్లాడుతూ తీసుకునే కోచింగ్ సద్వినియోగం చేసుకుని బాగా చదివి సమాజంలో మంచి పేరు, ప్రఖ్యాతులు సంపాదించాలని సూచించారు. విద్యార్థుల వసతి, వాతావరణం తదితర అంశా లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు నివసిస్తున్న హాస్టల్‌ను పరిశీలించి వసతులు మరింత మెరుగు పరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్టడీ సర్కిల్ చుట్టూ ఉన్న ప్రాంగణాన్ని శుభ్రపరచి మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చివరగా విద్యార్థులతో మంత్రి ఫొటోలు దిగారు.

## ‘టెక్స్‌టైల్స్’లో 9 కంపెనీల పెట్టుబడులు

- విశాఖ భాగస్వామ్య సదస్సులో ఎంవోయూలు
- చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత వెల్లడి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని టెక్స్‌టైల్స్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి తొమ్మిది కంపెనీలు ఆసక్తి చూపుతున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే పార్టనర్ షిప్ సమ్మిట్‌లో రాష్ట్ర ప్రభుత్వంతో ఈ కంపెనీల ప్రతినిధులతో ఎంవోయూలు కుదుర్చుకోనున్నట్లు తెలిపారు. అమరావతిలోని వెలగపూడి రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో తొమ్మిది కంపెనీల ప్రతినిధులతో బుధవారం మంత్రి సవిత సమావేశం నిర్వహించారు. వారిలో అయిదుగురు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మేట్రెస్ మాన్యూఫ్యాక్చరింగ్, అపెరిల్ ప్రొడక్షన్, గార్మెంట్స్ తయారీ, పోలిస్టర్ వేడింగ్ యూనిట్ల ఏర్పాటుకు ఆ కంపెనీ ప్రతినిధులు ఆసక్తి చూపారన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే పార్టనర్ షిప్ సమ్మిట్‌లో పాల్గొని, టెక్స్ టైల్స్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోడానికి ఆయా కంపెనీ ప్రతినిధులు సంసిద్ధం వ్యక్తం చేశారన్నారు. తమ కంపెనీలను రాయలసీమలో ఏర్పాటు చేయడానికి వారు ముందుకొచ్చారన్నారు. ఏయే ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయబోయేది పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ఖరారు కానుందని మంత్రి సవిత తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన టెక్స్‌టైల్స్ పాలసీతో ఏపీలో పెట్టుబడులకు పలువురు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారన్నారు. రాబోయే కాలంలో మరికొందరు పెట్టుబడుదారులు ఏపీలో తమ కంపెనీల ఏర్పాటుకు ముందుకొచ్చే అవకాశముందన్నారు. సమావేశానికి హాజరైన నలుగురు పెట్టుబడుదారులను మంత్రి సవిత సత్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సోసిడియా, కమిషనర్ రేఖారాణి, తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమలో అభివృద్ధి పరుగులు

- చంద్రబాబు కృషితో పరిశ్రమలు
- జగన్ పాలనలో సర్వనాశనం
- మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు

మంగళగిరి (చైతన్యరథం): ఫ్యాక్షన్ అనే పదమే లేకుండా రాయలసీమలో అభివృద్ధి పరుగులు తీస్తుందని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాయలసీమకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందనే నమ్మకం, విశ్వాసం నాలుగు జిల్లాల ప్రజ లకు కలిగింది. రాయలసీమ సమగ్రాభివృద్ధికి శతాబ్దాల రాయల సీమ పేదరికాన్ని తొలగించడానికి చంద్రబాబు ప్రభుత్వం శక్తిమంతమైన చర్యలు తీసుకుంటుంది. దీని ఫలితంగానే రాయ లసీమకు అనేక పరిశ్రమలు వస్తున్నాయి. 2014-19 మధ్యకాలం లో రాయలసీమ భవిష్యత్తుకు బలమైన పునాదులు పడ్డాయి. రాయలసీమ శతాబ్దాల కాలంగా కరువు కోరల్లో చిక్కి శల్యమై పోయిన కారణంగా ఈ సీమకు భవిష్యత్తు ఉంటుందో లేదో అనే ఆందోళన, ఆవేదన అన్ని వర్గాల్లోనూ కొనసాగుతూ వచ్చింది. అయితే 2014 - 19 మధ్యకాలంలో రాయలసీమ ప్రాజెక్టులపై ప్రత్యేకమైన శ్రద్ధ కనపరిచి దాదాపు రూ.12,441 కోట్లు సీమ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేశారు. ఎన్టీఆర్ కలల రూపాలైన హంద్రీ నీవా సుజల శ్రవంతి, గాలేరు నగరికి సింహభాగం నిధులిచ్చి వాటి పనులను పరిగెత్తించారు. కాలువల మీదే సమీక్షలు చేసి తనిఖీలు నిర్వహించారు. చంద్రబాబు నీళ్లుఇస్తే పరిశ్రమ పెడతా మని కియా యాజమాన్యం షరత్ పెడితే ఏడాది తిరగకుండా అనే బొల్లాపల్లి రిజర్వాయర్‌ను నిర్మించి వాళ్లకు భరోసా కల్పించారు. రూ.13 వేల కోట్లతో కియా పరిశ్రమ పెనుగొండ ప్రాంతంలో ఏర్పాటు కావడానికి కృషి చేసిన నాయకుడు చంద్రబాబు. కియా రాకతో అనంతపురమే కాదు రాయలసీమ పారిశ్రామిక ముఖ చిత్రమే మారిపోయింది.

### జగన్ పాలనలో అంధకారంలో సీమ

2019-24 మధ్య కాలంలో రాయలసీమ పేరు చెప్పి రాయ లసీమ బిడ్డనని నమ్మించి ఓట్లు వేయించుకుని రాయలసీమ భవి ష్యత్తును సర్వనాశనం చేశాడు. రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టు లను అత్యంత వివాదాస్పదంగా మార్చాడు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయితే రెండు రాష్ట్రాల మధ్య కృష్ణాజలాల పంపకాల విషయంలో ఎన్ని గొడవలు జరుగుతాయో ఎంత రాద్ధాంతం జరుగుతుందో అని అంతా భయపడ్డాం.



కానీ చంద్రబాబు తన పాలన అనుభవంతో కేంద్ర ప్రభుత్వం వద్ద జరిగిన ఈ నీటి పంపకాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వాటాగా 811 టీఎంసీలు అయితే 512 టీఎంసీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సాధించారు. అంత సెన్సిటివ్ ఇష్యూను, భావోద్వేగాల మధ్య ఏర్పడిన ఒక రాష్ట్రంతో ఉన్న సమస్య దాన్ని అత్యంత చాకచక్యంగా సామ రస్యంగా పరిష్కారించి ఆంధ్రుల హక్కులను కాపాడిన నాయకుడు చంద్రబాబు అని కొంతమంది మేధావులకు విజ్ఞప్తి చేస్తున్నా. జగన్, తన అనుచరుల బెదిరింపులతో కియా అనుబంధంగా ఏర్పడాల్సిన చిన్న చిన్న పరిశ్రమలను కూడా తరిమికొట్టారు. అనేకమంది పారిశ్రామిక వేత్తలు భయపడి పారిపోయారు.ఎవరు కూడా రాయలసీమ వైపు రాష్ట్రం వైపు కన్నెత్తి చూడాలని చూసే పరిస్థితి కూడా లేకుండా పోయింది. ముఖ్యంగా వ్యవసాయాన్ని బతికించే పండ్ల తోటలను ప్రోత్సహించే బిందుసేద్యం ప్రాజెక్టును పూర్తిగా నిలిపి వేశాడు. డ్రిప్ సబ్సిడీ పూర్తిగా నిలిపివేశాడు. జగన్ ఐదేళ్ల పాలనలో సీమ రైతుల గొంతుకోశాడు. రాయలసీమ లిఫ్ట్ పేరుతో మూడు టీఎంసిల నీళ్లను తోడేస్తా రాయలసీమను సస్యశ్యామలం చేస్తాను అని చెప్పిన జగన్ దాన్ని అత్యంత వివా దాస్పదంగా మార్చి దాని అతీగతీ లేకుండా చేశాడు.

### హంద్రీనీవా కాల్వల పనులు నిలిపేస్తే పూర్తి చేశాం

2014-19లో హంద్రీనీవా ప్రాజెక్టు రూ.1100 కోట్లు ఖర్చు చేసి దాదాపు 35% పనులు జరిగితే... 3850 క్యూసెక్కుల సామర్థ్యం కాదు..నేను 10 వేలకు పెంచుతా అని చెప్పి జరుగు తున్న పనులను కూడా జగన్‌రెడ్డి ఐదేళ్ల పాటు ఆపేశాడు. కర్నూ లు అనంతపురం చిత్తూరు జిల్లాల భవిష్యత్తును నాశనం చేశాడు. మళ్లీ చంద్రబాబు వచ్చాక 100 రోజుల్లోనే హంద్రీనీవా మొదటి దశ కాల్వల విస్తరణను పూర్తి చేసి 12 పంపుల ద్వారా 3850 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నాం. 40 టీఎంసీల వినియోగాన్ని 50 టీఎంసీల పెంచేలా పనిచేస్తున్నాం. ఒక్క ఏడాదిలో ఒక్క ప్రాజెక్టుకు రూ.3870 కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం మనం ఎప్పు డూ చూడలేదు. నీళ్లు ఇస్తే బంగారం పండించే రైతులు రాయల సీమలో ఉన్నారు. ఆ నీళ్లు ఎట్లా ఇవ్వాలని ఈరోజు సీఎం చంద్ర బాబు ఆలోచిస్తున్నారు. గోదావరి నీళ్లను కృష్ణా డెల్టాకి ఇచ్చి, కృష్ణా డెల్టాలో వాడుకోవాల్సిన నీటిని రాయలసీమకు మళ్లించాలనే ఒక గొప్ప ఆశయానికి అనుగుణంగా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

### పరిశ్రమలతో యువతకు ఉద్యోగాలు

పారిశ్రామిక పరంగా కూడా రాయలసీమకు అనేక పరిశ్రమలు తీసుకొచ్చి ఇక్కడి యువతకు లక్షల ఉద్యోగాలు కల్పించడానికి ప్రభుత్వం పనిచేస్తోంది. ఓర్వకల్లు, కొప్పర్తిలో రూ.5 వేల కోట్లతో పారిశ్రామిక వాడల అభివృద్ధి జరుగుతుంది. ఇప్పటికే 25 వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఎంఓయూలు కుదిరాయి. ఇదే కాకుండా దాదాపు 94 పరిశ్రమలు రాయలసీమ నాలుగు జిల్లా ల్లోనూ ఏర్పాటవుతున్నాయి. రూ.3.52 లక్షల కోట్ల వేల కోట్లు ఖర్చుతో ఈ పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నాయి. లక్షా 74 వేల మంది ఉద్యోగాలు లభించబోతున్నాయి. రాయలసీమ ఒకవైపు హార్టికల్చర్ హబ్‌గా మారి పరిశ్రమల కేంద్రంగా రూపుదిద్దుకుంటే దేశంలో ఏ ప్రాంతం రాయలసీమకు దీటుగా ఉండదు. యువ గళం పాదయాత్ర సమయంలో కడపలో మంత్రి నారా లోకేష్ రాయలసీమ డిక్లరేషన్ ప్రకటించారు. ఆ డిక్లరేషన్ కి అనుగుణం గా ఈరోజు కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అభివృద్ధి చేస్తోంది. పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నారు. కడపలో మహానాడులో కడప నగరానికి కూడా కృష్ణా నీళ్లు ఇస్తామని ప్రకటన చేశారు. నేడు రూ.1664 కోట్లతో గాలేరు నగరి పనులు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. రాయలసీమ పేరు చెప్పి దశాబ్దాల కాలంగా రాసీమ కరువు, వెనకబాటుతనాన్ని రాజకీ య అవసరాల కోసం వైఎస్ఆర్, జగన్‌రెడ్డిలు వాడుకున్నారు. వారి పాలనలో రాయలసీమకు చేసింది ఏమీ లేదు. సొంతంగా కడపలో పెట్టాల్సిన ఉక్కు పరిశ్రమ విషయంలో కూడా జగన్ ఎలాంటి చొరవ చూపలేదు. కూటమి ప్రభుత్వం జిందాల్ స్టీల్స్ యాజమాన్యంతో మాట్లాడి అక్కడ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కూడా చర్యలు తీసుకుంది. రాయలసీమ రతనాలసీమగా మార్చే కార్యక్రమానికి మేధావులు అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వానికి, చంద్రబాబుకు మద్దతుగా నిలవాలని కోరారు.

# వైసీపీ నేతల భూ కబ్జాలపై ఫిర్యాదు

- అక్రమ ఎంట్రీలతో వారి పేరుపైకి మార్చారు
- రీ సర్వే తప్పులతో రికార్డుల్లో మారిన వివరాలు
- గుడివాడలో దొంగ పత్రాలతో కబ్జాకు యత్నం
- ప్రజావినతుల కార్యక్రమానికి అర్జీలు

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం భూమి సమస్యలపై ఎక్కువగా అర్జీలు వచ్చాయి. కర్నూలు జిల్లా ఆదోని మండలం హరివాణం గ్రామానికి చెందిన వసంతమ్మ తమ గ్రామంలో సర్వే నెం.2450695లో తకు 4 ఎకరాలు 20 సెంట్ల భూమి ఉందని తెలిపింది. గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు ఆక్రమించి వారి పేరుపై ఆన్‌లైన్ రికార్డుల్లో బదిలీ చేసుకున్నారు. తమకు వారసత్వంగా వచ్చిన భూమిని వారిదిగా చూపిస్తూ అక్రమంగా ఆన్‌లైన్‌లో ఎక్కించుకున్నారు. ఈ భూమి కర్ణాటక రాష్ట్రం హుబ్లీ ప్రాంతా నికి చెందిన శ్రీనివాసులు, ఆయన సోదరుడు ఆనంద్ ఆక్ర మించారు. ఈ ఇద్దరు ఆక్రమదారులు తన భూమిని పెద్ద తమ గ్రామానికి చెందిన లెక్కలకోటి మల్లయ్య, లెక్కలకోటి సిద్ధు, లెక్కలకోటి రాజ, గురురాజు, ముది మల్లయ్య అనే వ్యక్తులకు సాగు కోసం ఇచ్చారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని నేతలు ఏపీ కురుబ, కురుమ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్వి దేవేంద్ర ప్ప, ఏపీ స్టేట్ నూర్ బాషా, దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ కసు నూరి నాగుల్ మీరాలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.

### ఇతరుల పేరుపైకి భూమి బదిలీ

బాపట్లకు చెందిన సుభాషిణి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ తండ్రికి కర్లపాలెం మండలంలోని పెరడీ రెవెన్యూ పరిధిలో సమ్మెటవారి సచివాలయం పరిధిలో తమ కుటుం బానికి చెందిన 3.97 ఎకరాల భూమి ఉంది. దీనిని తమకు సంబంధం లేని వ్యక్తులు అక్రమంగా తమ పేర్లకు ఎక్కించు కున్నారు. వెబ్‌ల్యాండ్ పోర్టల్‌లో ఇద్దరు వ్యక్తులు భూమిని తమ పేర్లకు బదిలీ చేసుకున్నారు. అయితే ఆ భూమికి సంబంధించిన మూల పత్రం కేసు కోర్టులో ఉంది. అయినా భూమి మ్యూటేషన్ జరిగింది. అధికారులు, కబ్జాదారులు కలిసి తమ భూమిని విక్ర యించే ప్రయత్నాలు చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

### రీ సర్వేలో తప్పులు

వైఎస్ఆర్ జిల్లా చాపాడు మండలం విశ్వనాథపురం గ్రామా నికి చెందిన ఉప్పలూరు ఓబులరెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నంబర్ 237/4 విస్తీర్ణం 0.41 ఎకరాల భూమి తన పేరుతో ఉంది. రీ-సర్వేలో ఎల్పీఎం నెం.1066 కింద 1.11ఎకరాలను మిగులు భూమిగా నమోదు చేశారు. అయితే తమ భూమి 0.41 సెంట్లను ఉండేల ఓబుల రెడ్డి అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించి సాగు చేస్తున్నారు. వారి పై చర్యలు తీసుకుని వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో మిగులు భూమి పేరును తొలగించి తన పేరును నమోదు చేయాలని కోరాడు. మరో ఫిర్యాదులో కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వెంకటేశ్వర రావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో తమ పొలం తన తొడల్లుడి అనుభవంలో ఉంది. తనని పొలంలోకి రానివ్వకుండా అడ్డుకుంటున్నారు. దొంగ పత్రాలు తయారు చేసి తమ పొలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### పట్టాదారు పాస్‌బుక్‌లు మంజూరు చేయాలి

ప్రకాశం జిల్లా అద్దంకి మండలం వెంపరాల గ్రామానికి చెందిన వెంకటేశ్వరరెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ కుటుంబ సభ్యులు తమ పూర్వార్జిత భూమిపై హక్కుల విషయమై నవంబర్ 1, 2025న అఫిడవిట్ ఇచ్చారు. తమకు చిటిముట్టి కోటేశ్వరమ్మ, కనక వీరమ్మ సోదరిమణులు ఉన్నారు. తమ తండ్రికి తమ గ్రామంలో మొత్తం 2.55 ఎకరాల వ్యవసా య భూమి ఉంది. సదరు భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్, టైటిల్ డీడ్ (పట్టా నెం.227) ఆయన పేరుతో ఉంది. తల్లిదండ్రుల మరణానంతరం వారసులైన ముగ్గురిలో భూమి మొత్తాన్ని తమకు చెందేలా మౌలికంగా రాశారు. మిగతా ఇద్దరు సోదరిమణులు తమ తల్లిదండ్రులు జీవించి ఉన్నప్పుడే వివాహ మై అత్తింటికి వెళ్లినందున భూమిపై తామెటువంటి హక్కులు కలిగినవారు కాదని అఫిడవిట్‌లో స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఈ ఆస్తిపై ఎటువంటి క్లెయిమ్‌లు లేదా వివాదాలు తాము చేయబోమన్నారు. భూమి యొక్క పట్టాదారు పాస్‌బుక్, టైటిల్ డీడ్‌ను తమ పేరిట మంజూరు చేయాల్సిందిగా కోరాడు.

### భూమి అమ్మించి మోసగించారు

కడప జిల్లా మైదుకూరు మండలం బండివారిపల్లె గ్రామానికి చెందిన రమణయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తన బావ గంగిరెడ్డి 2018లో అత్యవసరమని చెప్పి తన భూమిని అమ్మించి రూ.9.40 లక్షలు తీసుకున్నాడు. తర్వాత 2021 జనవరిలో వీలునామా రద్దు చేస్తానని చెప్పి కడపకు తీసుకెళ్లి మోసపూరితంగా తన పేరుతో భూమిని రిజిస్టర్ చేసుకున్నాడు. భూమి పత్రాలు, విలువైన వస్తువులు తిరిగి ఇవ్వకపోగా భూమి తానే కొన్నానని బెదిరిస్తున్నాడు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమిని తిరిగి అప్పగించేలా చూడాలని కోరాడు.

### భూమి లేదంటున్నారు

పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం మద్దిరాల గ్రామానికి చెందిన చంద్ర పూర్ణచంద్రరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. సర్వే నెం. 212లోని 21 సెంట్ల భూమిపై హక్కుల ధ్రువీకరణ పత్రం ఉన్నప్పటికీ తహసీల్దార్ తమకు వ్యతిరేకంగా మాట్లాడు తున్నారు. 1990లో ఉన్న పాత పత్రాలను అధికారులు చెల్లవు అంటున్నారని..ఆర్డీవో కూడా చర్యలు తీసుకోవడం లేదన్నారు. తక్షణ విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

### భూ కబ్జాకు ప్రయత్నం

గుంటూరు జిల్లా కొరిటెపాడుకు చెందిన పార్వతి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గత 10 సంవత్సరాలుగా తమ స్వంత భూమి (డోర్‌నెంబరు:144/17)లో ప్రశాంతంగా నివసిస్తూన్నాను. అయితే ఇటీవల కొంతమంది వ్యక్తులు, ముఖ్యంగా సత్యనారాయణ కుటుంబ సభ్యులు తమ భూమిని ఆక్రమించి వేదిస్తున్నారు. సదరు భూమికి సంబంధించి ఇప్పటికే విచారణ జరుగుతుంది. అయినప్పటికీ వారు దౌర్జన్యంగా వ్యవహరిస్తూ తమ భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

# విశాఖ భాగస్వామ్య సదస్సుకు పకడ్బందీ ఏర్పాట్లు

- కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి, మంత్రులు సహా 20 దేశాల ప్రతినిధులు హాజరు
- 410 ఒప్పందాలు, రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5 లక్షల ఉద్యోగాలు
- కూటమి పాలనలో ఆర్థిక రాజధానిగా విశాఖ అభివృద్ధి
- 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి
- విశాఖ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



విశాఖ (చైతన్యరథం): ఈ నెల 14, 15వ తేదీల్లో విశాఖపట్టణం వేదికగా జరగనున్న ప్రపంచ స్థాయి భాగస్వామ్య సదస్సు రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకం కానుందని, ఈ మహా కార్యాన్ని దిగ్విజయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవిరళ కృషి చేస్తోందని జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఇతర కేబినెట్ మంత్రులు పలు దేశాల్లో పర్యటించి పారిశ్రామిక వేత్తలను, పెట్టుబడిదారులను ఆహ్వానించారని గుర్తు చేశారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి బుధవారం మంత్రి డా.స్వామి పరిశీలించారు. ఈ క్రమంలో మీడియాతో పలు అంశాలపై మాట్లాడారు. ప్రపంచ స్థాయి భాగస్వామ్య సదస్సును దిగ్విజయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. సుమారు 40 పైచిలుకు దేశాల నుంచి వందల సంఖ్యలో అతిథులు, వివిద కంపెనీల ప్రతినిధులు విచ్చేస్తున్నారని తెలిపారు. సదస్సు ద్వారా రాష్ట్రానికి రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని మంత్రి స్వామి పేర్కొన్నారు. తద్వారా 7.5 లక్షల మంది యువతకు ఉద్యోగావకాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా ఇప్పటికే 10 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రక్రియను పూర్తి చేశామని చెప్పారు. దేశ, విదేశాల నుంచి వచ్చే పారిశ్రామిక వేత్తలు, రాజకీయ, అధికార ప్రముఖుల సమక్షంలో 410 ఒప్పందాలు జరుగుతాయని, రూ.2.7 లక్షల కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టులకు శంకుస్థాపనలు కూడా జరుగుతాయని మంత్రి వివరించారు. విశాఖపట్టణాన్ని పూర్తిస్థాయి ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి ఉద్ఘాటించారు. ఏయూలో జరుగుతున్న ఏర్పాట్లు, వేదికలు, ఇతర అంశాలను మంత్రికి, ఇతర ప్రజా ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మ్యాప్ సహాయంతో వివరించారు. పర్యటనలో మంత్రితో పాటు ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, మేయర్ పీలా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, జిల్లా కలెక్టర్, సీఐఐ ప్రతినిధి మౌళి, ఇతర అధికారులు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే రైతులకు న్యాయం

- 6 కోట్ల గోతాలు ఇచ్చేందుకు ఏర్పాట్లు
- రైతులకు 50 వేల టార్పాలిన్ పట్టలు
- ఖరీఫ్‌కు 51 లక్షల టన్నుల ధాన్యం లక్ష్యం
- జనవరి నుంచి రేషన్‌లో గోధుమపిండి
- ఇప్పటివరకు 92 శాతం స్మార్ట్‌కార్డులు
- పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్



విజయవాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతోనే రైతుకు న్యాయం జరిగిందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. బుధవారం విజ యవాడ సివిల్ సప్లై భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఈసారి ఖరీఫ్ మాసానికి రూ.12,200 కోట్లు విలువైన 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనేందుకు సిద్ధం అయ్యామని తెలిపారు. ఈ ఏడాది ధాన్యం కొనుగోలుకు 4041 రైతు సేవా కేంద్రాలు, 3803 ధాన్యం కొనుగోలు కేంద్రాలు, 16700 మంది సిబ్బందితో ధాన్యం కొనుగోలు సిద్ధమవుతున్నట్టు తెలిపారు. గత ఏడాది అనుభవాల దృశ్య 6 కోట్ల గోతాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం దాదాపు రూ.1670 కోట్ల బకాయిలు వదిలి వెళ్లిందని, కొన్ని సందర్భాలలో రైతులకు చెల్లించాల్సిన ఆంబకాయలను 6 నెలలు నుంచి 9 నెలల వరకు ఇవ్వలేదని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దాదాపు 87 శాతం ధాన్యం కొనుగోలు డబ్బులు 48 గంటల్లో రైతు ఖాతాల్లో జమ చేసామని తెలిపారు. ఈ సారి 24 గంటల్లోనే రైతు ఖాతాలో నగదు జమ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇక నుంచి ప్రతినెల, ప్రతి వారం ధాన్యం కొనుగోలుపై సమీక్షిస్తామన్నారు.

**ధాన్యం కొనుగోలు క్యాలెండర్**

ధాన్యం కొనుగోలు క్యాలెండర్ తయారు చేసినట్లు తెలిపారు. నవంబరులో 11 లక్షల మెట్రిక్ టన్నులు, డిసెంబరు 25 లక్షలు, జనవరి 8 లక్షలు, ఫిబ్రవరి 3 లక్షలు, మార్చి 4 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సిద్ధం చేసినట్లు తెలిపారు. జనవరి నుంచి రేషన్‌లో ఒక్కో కుటుంబానికి కిలో గోధుమ పిండి రూ.18కి పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఇందుకోసం 2400 మెట్రిక్ టన్నుల గోధుమపిండి సిద్ధం చేస్తున్నామని చెప్పారు. దీపం -2 పథకం 3వ విడతలో ఇప్పటివరకు 90 లక్షల మంది లబ్ధి పొందారు. నవంబర్ 30 వరకు గడువు ఉంద న్నారు. స్మార్ట్ కార్డులు 92 శాతం పంపిణీ పూర్తి అయిందని తెలిపారు. నెలాఖరున మిగిలిన కార్డులు వెనక్కి తీసుకుని.. మనమిత్ర యాప్ ద్వారా కోరిన వారికి పరిశీలించి ఇవ్వాలని నిర్ణయం తీసుకు న్నామని తెలిపారు. నవంబరులో వర్ష సూచనలు కారణంగా రైతులకు ఇబ్బంది లేకుండా 50 వేలు టార్పాలిన్ పట్టలు ఉచితంగా అందిస్తామని తెలిపారు.

# గిరిజన 'గూడెం'లో తొలిసారి విద్యుత్ కాంతులు

- స్వాతంత్ర్యం తరవాత రొంపల్లిలో వెలుగులు
- గిరి శిఖర గ్రామానికి 217 విద్యుత్ స్తంభాలు
- పవన్‌కళ్యాణ్, గొట్టిపాటి చొరవతో నిధులు
- ప్రతి ఇంటికీ 5 బల్బులు, ఒక ఫ్యాన్ ఏర్పాటు
- కూటమి ప్రభుత్వానికి గిరిపుత్రుల కృతజ్ఞతలు



అల్లూరి జిల్లా(చైతన్యరథం) ప్రపంచానికి దూరంగా విసిరేసిన ట్టు అడవిలో ఉండే 'గూడెం' అనే గ్రామం అది. అల్లూరి సీతా రామరాజు జిల్లా అనంతగిరి మండలం రొంపల్లి గ్రామ పంచా యతీ పరిధిలో ఉంది. గూడెం గ్రామ ప్రజల ఇళ్లలో నేటి వరకూ విద్యుత్ వెలుగులు లేవు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలైనా వారు పడుతున్న వెతలు బాహ్య ప్రపంచానికి తెలియవు. అలాంటి గిరి పుత్రుల సమస్యను ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అర్థం చేసుకు న్నారు. ఐదు నెలల్లోనే ఆ గిరిజన గ్రామంలో వెలుగులు నింపారు. గిరిపుత్రుల ముఖాల్లో ఆనంద కాంతులు వెల్లివిరిసేలా చేశారు. బుధవారం ఆ గ్రామంలో ఉన్న 17 ఇళ్లకూ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారు. కార్తీక పౌర్ణమి రోజున బయట వెన్నెల కాంతులు... గూడెం ప్రజల ఇళ్లలో విద్యుత్ కాంతులు విరుస్తున్నాయి. ఈ గ్రామం మండల కేంద్రానికి 50 కిలోమీటర్ల దూరంలో 17 ఆవా సాలతో ఉంది. గూడెంలో నివసించే గిరిపుత్రులకు రోడ్లు, రక్షిత తాగు నీరు, విద్యుత్ వంటి కనీస మౌలిక వసతులు అందటం లేదు. బాహ్య ప్రపంచంతో వీరి సంబంధాలు అంతంత మాత్రమే. పగటి వేళల్లో ఉపాధి కోసం బయటకు వచ్చే గూడెం గ్రామస్తులు.. రాత్రిళ్లు బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీసేవారు. అడవి జంతు వులు వచ్చి తమ ఊరి మీద పడతాయేమోనని భయంతో బతికేవారు. ఐదు నెలల కిందట పవన్‌కళ్యాణ్ దృష్టికి తమ సమ స్యను తీసుకువచ్చారు. తన ముందుకు వచ్చిన సమస్యను పరిష్క రించి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని అల్లూరి జిల్లా కలెక్టర్‌కి స్పష్టం చేశారు. 17 ఆవాసాల కోసం 9.6 కిలోమీటర్ల పొడవునా అడ వులు, కొండల్లో విద్యుత్ లైన్లు వేయాలి. సుమారు రూ.80 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేశారు. దీంతో వారికో దారి చూపేందుకు ముందున్న దారులను వెతికారు పవన్‌కళ్యాణ్. ఈ సమస్యను విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ఏపీ జెన్‌కో సీఎండీలకు తెలియజేశారు. అవసరం అయితే కేంద్ర ప్రభుత్వ సాయం తీసుకుని తక్షణం సమస్య పరిష్కరించాలని కోరారు. దాంతో భారత ఇంధన మంత్రిత్వశాఖ పరిధిలోని నాన్ పీవీజీటీ పథకం ద్వారా రూ. 80 లక్షల పైగా అంచనా వ్యయంతో సుమారు 9.6 కిలోమీటర్ల మేర 217 విద్యుత్ స్తంభాలు వేసుకుంటూ వెళ్లి 17 ఆవాసాలకు విద్యుత్ సరఫరా ఇచ్చారు. ప్రత్యామ్నాయ చర్యల్లో భాగంగా సోలార్ ప్యానళ్లు కూడా ఏర్పాటు చేసి ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్‌కు అనుసం ధానించారు.

**విద్యుత్ లైన్ వేసేందుకు యజ్ఞంలా పనులు**

గూడెం గ్రామానికి విద్యుత్ లైను వేసేందుకు విద్యుత్ శాఖ ఒక యజ్ఞమే చేసింది. విద్యుత్ స్తంభాల రవాణా, పాతడం వంటి పనులు అత్యంత క్లిష్ట పరిస్థితుల మధ్య పూర్తి చేశారు. మానవ వనరులను ఉపయోగించి స్తంభాలు రవాణా చేయడం, రాతి కొండలను తవ్వేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా మొదలు పెట్టిన 15 రోజుల్లోనే పనులు విజయవంతంగా పూర్తి చేశారు. పీఎం జన్మన్ పథకం కింద రూ.10.22 లక్షలతో సోలార్, పవన విద్యుత్‌తో కూడిన హైబ్రిడ్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గిరిజన గ్రామాల్లో మొట్టమొదటిసారి ఈ తరహా గ్రిడ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఒక్కో ఇంటికీ ఐదు బల్బులు, ఒక ఫ్యాన్ కూడా అందించారు. మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రజలు నివసించే శిఖర ప్రాంతంలో విద్యుత్ వెలుగులను నింపేలా నిధులు కేటాయిం చిందని పవన్‌కళ్యాణ్ తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తుందని చెప్పడానికి గూడెం గ్రామంలోని ఇళ్లకు విద్యుత్ సరఫరా చేయడమే నిదర్శనమన్నారు. విద్యుత్ వెలుగులు నింపడానికి సహకరించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఏపీసీపీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీ తేజ, విద్యుత్ శాఖ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

**గూడెం గ్రామంలో హర్షాతిరేకాలు**

కనీసం సౌకర్యాలు లేని, విద్యుత్ కాంతులు లేని గూడెం గ్రామ గిరిజనులు బుధవారం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ వేడుకగా ఉన్నారు. తమ గ్రామంలో మొట్టమొదటిసారి విద్యుత్ వెలుగులు చూసిన గూడెం ప్రజలు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. తమ గ్రామానికి విద్యుత్ లైను వేయించి, తమ ఇళ్ళలో విద్యుత్ కాంతులు నింపిన కూటమి ప్రభుత్వానికి, పవన్‌కళ్యాణ్‌కు ధన్య వాదాలు తెలిపారు. పవన్‌కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ గ్రామాన్ని యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, అరకు నియోజక వర్గం జనసేన నాయకులు, జన సైనికులు సందర్శించారు. కనీసం రహదారి సౌకర్యం లేని ఆ గిరి శిఖర గ్రామానికి ట్రాక్టర్ సాయంతో ప్రయాణించి చేరుకున్నారు.





# విద్యార్థినులపై అలసత్వాన్ని అస్సలు సహించను

## హాస్టల్ వార్డెన్లు, సిబ్బందికి ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి హెచ్చరిక

రంపచోడవరం, (చైతన్యరథం): పాఠశాలల్లో విద్యార్థుల యోగ క్షేమాల పై సంభంధిత యాజమాన్యం పూర్తి బాధ్యతగా వ్యవహరించాలని రంపచోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి ఆదేశించారు. స్థానిక ఆశ్రమ బాలికోన్నత పాఠశాల ను బుధవారం ఆమె ఆకస్మికంగా పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతి గృహల్లోనూ, పాఠశాల లోనూ విద్యాభ్యాసం చేసే విద్యారులపై పూర్తి పర్యవేక్షణ బాధ్యత యాజమాన్యం వహించాలని సూచించారు. మంగళవారం సాయంత్రం ఈ పాఠశాలలో చదువుతున్న 8 వ తరగతి విద్యార్థిని అదృశ్యం అయినట్లు తెలుసుకున్న ఆమె హుటాహుటీన ఆ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదృశ్యం అయిన విద్యార్థిని వాళ్ళ ఇంటికి వెళ్లిందని మరలా పాఠశాలకు తీసుకు వచ్చినట్లు యాజమాన్యం తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం ఉన్నా యాజమాన్యం వెంటనే స్పందించాలని లేని పక్షం లో శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదృష్యమై తిరిగి పాఠశాలకు వచ్చిన విద్యార్థినితో మాట్లాడి చక్కగా చదువుకోవాలని సూచించారు. ఎలాంటి ఇబ్బంది ఉన్నా తనకు తెలియ జేస్తే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే పాఠశాల సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులతో అనుసరించాల్సిన విధానం పై అవగాహనా కల్పించారు. విద్యార్థుల మానసిక పరిస్థితులు బట్టి వ్యవహారించాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చాలా మంచిగా వ్యవహారం చేయాలని సూచించారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న ఆహార పట్టికను పరిశీలించి ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సాగాలని యాజమాన్యానికి సూచించారు. ప్రస్తుత పరిస్థితులు రీత్యా పాఠశాల ఆవరణలు చాలా పరిశు భ్రత గా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతీ విద్యార్థిపై తరగతిగది ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరము మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. వంటసాలను పరిశీలించిన ఆమె పలు సూచనలు చేశారు. కాసేపు విద్యార్థుల తో ముచ్చటించిన ఆమె వారికి అందుతున్న రాయితీలపై ఆరా తీశారు. ఏక రూప దుస్తులు అందించారా ఎన్ని జతలు అందించారు. అలాగే ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారా లేదా మంచిగా ఆహారం అందిస్తున్నారా లేదా అని అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మండలం పార్టీ అధ్యక్షులు అప్పాజీ, పుత్సల గురునాధరెడ్డి, జనసేన మండలపార్టీ అధ్యక్షులు మళ్ళా దుర్గాప్రసాద్, అరకు టి ఎన్ ఎస్ ఎఫ్ సభ్యులు దూడ ప్రణీత్, తెలుగు యువత అధ్యక్షుడు మళ్ళ బాలరామ్, ఉప సర్పంచ్ పల్లాల భూపతి రెడ్డి, సీనియర్ నాయకులు ఎరుబండి రాంబాబు, మస్తాన్, జనసేన యూత్ అధ్యక్షులు బి. సత్య, బి. శివరాజు, ఐటీడీపీ మండల కన్వీనర్ పాము రాంబాబు, ఎంపీడీఓ కిషోర్, జి తులసీ దాస్ ప్రధానోపాధ్యాయులు జ్యోతి లక్ష్మి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.



# సేవాదృక్పథమే సుమతికి శ్రీరామరక్ష

## మనిషిని కాపాడిన మహిళా రైల్వే పోలీసుకు విజయనగరం పార్లమెంట్ సభ్యుడు, కలిశెట్టి అప్పలనాయుడు






విజయనగరం, (చైతన్యరథం): విజయనగరం జిల్లా, వంగర మండలం, తలగాం గ్రామానికి చెందిన కిమిడి త్రినాధరావు, రమణమ్మ కిమిడి సుమతి తల్లి ఆశయాన్ని తన లక్ష్యంగా చేసుకొని పేదరికం లెక్కచేయకుండా పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో పట్టా పొంది తల్లి రమణమ్మ కోరిక మేరకు 2019 బ్యాచ్ లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్‌గా ఎంపికయింది. విధి నిర్వహణలో ఝాన్సీ లక్ష్మీబాయిలో ఉన్న ధైర్యసహసాలను, మదర్ థెరీసాలో ఉన్న శాంతి, సేవా గుణాలను పుణికి పుచ్చుకొంది. తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఇటీవల తను పనిచేస్తున్న పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని మెచిడా రైల్వే స్టేషన్‌లో ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడింది. ఈ నేపథ్యంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చేతుల మీదుగా " లైఫ్ అవార్డు " తీసుకొని మన ప్రాంతంతో పాటు రాష్ట్రానికి కూడా కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన సుమతిని విజయనగరం పార్లమెంట్ సభ్యుడు, కలిశెట్టి అప్పలనాయుడు తన కార్యాలయంలో దుస్సాలువాలతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర రైల్వే మంత్రి ద్వారా సుమతిని పశ్చిమ బెంగాల్ నుండి రాష్ట్రానికి బదిలీ అయ్యే విధంగా కృషి చేస్తానని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు.



విజయనగరం నియోజకవర్గం పరిధిలో ని వివిధ ప్రజా సమస్యలు , అభివృద్ధి కార్యక్రమాల గురించి జిల్లా కలెక్టంతో చర్చించిన శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సమస్యల పరిష్కారానికి తగిన హామీ ఇచ్చినట్లు ఎమ్మెలే వెల్లడించారు.

# అంతర్జాతీయ అవార్డులు అందుకున్న భువనమ్మా, నీకు వందనం!

## అనపర్తి శాసనసభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు

అనపర్తి, (చైతన్యరథం): లండన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ గారాల పట్టి నారా భువనేశ్వరి లండన్‌లో ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) ప్రతిష్టాత్మకమైన డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ - 2025 అందుకోవడం తెలుగువారందరికీ గర్వకారణమని అనపర్తి టీడీపీ నాయకులు అభినందనలు తెలిపారు. గతంలో భారతదేశం నుంచి ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డుని డాక్టర్ అబ్దుల్ కలాం గారు స్వీకరించడం జరిగింది.గత ఐదు సంవత్సరాలుగా మహిళలను ఏ విధమైన చిన్నచూపు చూశారు. ముఖ్యంగా భువనేశ్వరి గారిని ఏ విధంగా మాట్లాడారు మీరందరు చూసారు.ఆవిడ చేసే సామాజిక సేవ గాని, కుటుంబ వ్యవహారాల్లో వ్యవహరించే విధానం మహిళా లోకానికి



ఆదర్శమన్నారు. ఉన్నతమైన పలుకుబడి ఉన్నప్పటికీ ఏనాడు రాజకీయ వ్యవహారంలో కలగజేసుకోని వ్యక్తిగా, సామాజిక సేవా రంగానికి మాత్రమే పరిమితమై ఒకపక్క హెరిటేజ్ ఫుడ్స్ రన్ చేస్తూ ఒక అత్యద్భుతమైన ప్రతిభను కనబరుస్తున్న నేపథ్యంలో డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ - 2025 ఫెలోషిప్ అవార్డు లండన్‌లో ప్రదానం చేశారన్నారు. ఈ సందర్భంగా అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు అధికారులందరూ కలిసి భువనమ్మకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె సామాజిక సేవా రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని, వ్యక్తిత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా ఈ అవార్డు ఇచ్చిన ఐఓడి సంస్థకు కూడా హృదయపూర్వకంగా అనపర్తి శాసనసభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలియచేశారు.

# హోమియోపతి కళాశాలలో సీట్ల పునరుద్ధరణ

**- విద్యార్థుల కళ్ళలో ఆనందం చూస్తున్నాం, ఎంపీ పురందేశ్వరి కృషికి కృతజ్ఞతలు, డాక్టర్ అల్లు రామలింగయ్య కాలేజీ సందర్శనలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వెల్లడి**

రాజమహేంద్రవరం, (చైతన్యరథం): డాక్టర్ అల్లు రామలింగయ్య హోమియోపతి మెడికల్ కళాశాలలో 23 పీజీ సీట్లు పునరుద్ధరించడంతో పాటు 50కి తగ్గించేసిన బీహెచ్ఎంఎస్ సీట్లను 63కి పెంచారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. సీట్ల పునరుద్ధరణ కోసం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి చేసిన కృషికి ధన్యవాదాలు తెలిపారు. బుధవారం ఉదయం హోమియోపతి కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే వాసు ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబుతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఆయుష్ డిపార్ట్ మెంట్ నిబంధనల ప్రకారం ఇక్కడ సౌకర్యాల కల్పనలో గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలచల 23 పీజీ సీట్లు నిలిపేశారన్నారు. అలాగే 63 ఉండే బీహెచ్ఎంఎస్ సీట్లు 50కి కుదించేశారని విచారం వ్యక్తం చేసారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే దీనిపై దృష్టి సారించామన్నారు. ఆయుష్ డిపార్ట్‌మెంట్ నిబంధనల ప్రకారం మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చామన్నారు. సీట్ల పునరుద్ధరణకు ఎంపీ పురందేశ్వరి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్ళామన్నారు. అనుకున్న విధంగా ఇక్కడ



మౌలిక వసతుల కల్పనలో కూటమి ప్రభుత్వం శ్రద్ధ వహించడం వలన హోమియోపతి కాలేజీ లో సీట్లను పునరుద్ధరించు కోగలిగామని ఎమ్మెల్యే వాసు వివరించారు. విద్యాసంవత్సరం నష్టపోతామని ఆందోళనలో ఉన్న విద్యార్థుల కళ్ళలో సీట్ల పునరుద్ధరణతో ఆనందం చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ తదితరుల సహకారంతో కళాశాలలో మౌలిక వసతులు కల్పించుకోగలుగుతున్నామని ఆయన అన్నారు. ఇందులో భాగంగా కూటమి అధికారంలోకి వచ్చాక రూ. 89 లక్షలతో ఐపి, ఒపి బ్లాక్ ని పునర్నిర్మాణం చేస్తున్నామన్నారు. అలాగే చిరంజీవి బ్లాక్‌లో రూ. 3 కోట్ల 20లక్షలతో క్లాస్ రూమ్స్, కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ వంటి సదుపాయాలు కల్పించడానికి నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే వాసు వివరించారు. వైసిపి హయాంలో రూ 8 కోట్లతో పనులు ప్రారంభించి మధ్యలో వదిలేశారన్నారు. అందులో కోటి 89 లక్షల రూపాయలు బిల్స్ కూడా పెండింగ్‌లో పెట్టారని, ఆయన వాపోయారు. పెండిరగ్ బిల్లులు చెల్లించడంతో పాటు ఆ పనులు కూడా చేయిస్తున్నామని ఎమ్మెల్యే వాసు తెలిపారు. నిర్లక్ష్యంగా వదిలేసిన పనులు కూడా మేమె చేస్తుంటే, మళ్ళీ ఏమిచేశారని వైసీపీ వాళ్లే అడుగుతుంటారని ఆయన ఎద్దేవా చేసారు. వారి నిర్లక్ష్యాలను సరిచేసుకుంటూ వస్తున్నామని అన్నారు. అలాగే తమ స్నేహితులను సంప్రదించి రూ. 12 లక్షల సీఎస్ఆర్ నిధులతో ఆర్వో ప్లాంట్ కూడా పనులు ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. అలాగే లైబ్రెరీ, సర్జరీ, అనాటమీ వంటివాటికి రూ. కోటి 63 లక్షలు మంజూరు చేయాలని స్టేట్ ఆయుష్ కమిషనర్‌ని కోరామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. గతంలో జరిగిన తప్పుల కారణంగానే ఇక్కడ విద్యార్థులు నష్టపోయారని అందుకే వాటిని సరిదిద్దే ప్రయత్నం చేసి, హోమియోపతి కళాశాలకు సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే వాసు వివరించారు.

# పేదలకు అందుబాటులో నాణ్యమైన వైద్యం

**రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి**

రాజమహేంద్రవరం, (చైతన్యరథం): పేదలకు అందుబాటులో వైద్యం అందించాలనే ఏకైక లక్ష్యంతో ప్రభుత్వం వార్డులు వారిగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. స్థానిక 19వ డివిజన్ రైల్వే స్టేషన్ వద్ద ఉన్న మున్సిపల్ కళ్యాణ మండపంలో సఖి సురక్ష కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు ప్రభుత్వం ద్వారా బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మహిళలకు స్క్రీన్ టెస్ట్ లు అవసరమైన వారికి మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్పొరేట్ వైద్యం అందక ఏ ఒక్కరు ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. అవసరమైన వారికి వైద్యం అందించనున్నట్లు పేర్కొన్నారు . ఈ 14 నెలల కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రెండు కోట్ల రూపాయలు నిధులు ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి చర్యలు చేపడుతుందన్నారు. శీలం గోవింద్, నిమ్మలపూడి గోవింద్, రొంపిచర్ల ఆంటోనీ, కొప్పిశెట్టి చిన్ని, కక్కల రమేష్, చిట్టిబోయిన శ్రీనివాస్, ఏడాకుల వెంకటేశ్వరరావు, కుంచె హనుమంతరావు, నరసింహమూర్తి, చలమూరి సత్యనారాయణ, సింగవరపు సత్యనారాయణ, కేత అప్పారావు, పాలిక వెంకటరమణ, వాసు, కుసుమ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ద్వారకాతిరుమల మండలం పంగిడి గూడెం గ్రామంలో బీటీ రోడ్డు , సీసీ రోడ్ల నిర్మాణానికి 1 కోటి 85 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి, నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యుడు మద్దిపాటి వెంకట రాజు గారు

# మానవతామూర్తి ముఖ్యమంత్రి చంద్రబాబు

**ప్రతీ కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకం అమలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వెల్లడి**

రాజమండ్రి రూరల్, (చైతన్యరథం): నియోజకవర్గం పరిధిలో సీఎం సహాయ నిధులు విడుదల చెయ్యడం ద్వారా 15 మంది లబ్ధిదారులకు రూ.11.89 లక్షల చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం రూ.11.89 లక్షల విలువైన చెక్కులు 15మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ వైద్య ఖర్చులు భారమైన పేదవారికి కొండంత భరోసాగా, మానవతా దృక్పథంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలుస్తున్నారని పేర్కొన్నారు. "ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ, విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలో లేని అనేక రకాల చికిత్సలకు లక్షల రూపాయలు ఖర్చు చేసి ఇబ్బంది పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి భరోసాగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది రూపాయల వైద్య ఖర్చులు నిమిత్తం సహాయాన్ని మన



సీఎం చంద్రబాబు నాయుడు ఉదారంగా అందిస్తున్నారన్నారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 14 నెలల కాలంలో 226 మంది లబ్ధిదారులకు రూ.2,56,77,183 విలువైన చెక్కులు సీఎం సహాయనిధి ద్వారా అందించామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే, 2014-19 మధ్య కాలంలో సుమారు రూ.12 కోట్ల సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించామని చెప్పారు. ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకు ఇన్సూరెన్స్ పథకం ఈ ఏడాది నుంచి అమలులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. సీఎం సహాయ నిధులు మంజూరు లో ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా, నేరుగా తన కార్యాలయం ద్వారా పారదర్శకంగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని గోరంట్ల వివరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన ఇస్సకోటి సత్య వినీత్‌కు రూ.80,000, గుమ్మడి జార్జికి రూ.50,000, దీప్తి మహంతి యమినికి రూ.75,833, ఆచంట హరి బాబుకు రూ.1,01,923, బాలి మణికంఠకు రూ.1,66,808, పలివెల రామలక్ష్మికి రూ.49,492, మల్లంపల్లి పద్మావతికి రూ.25,000, కడవల దుర్గ ప్రకాష్ కుమారుకు రూ.38,180, పిట్ట కన్నారెడ్డికి రూ.36,759, ఎలుగంటి హర్షవర్ధన్ (%జ/ా% ఎలుగంటి సత్యశ్రీ రేవతి)కు రూ.40,000, చిరుకూరి సూర్య సాయికి రూ.50,000, సీలం చిన్నికి రూ.35,392, దండముడి బ్రహ్మాజికి రూ.90,000, తంగరాజు కుమారస్వామికి రూ.2,50,000, తూతిక త్రిమూర్తులు 1,00,000 సహాయం మంజూరైంది. మొత్తం రూ.11,89,387 విలువైన చెక్కులను ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్స్యేటి ప్రసాద్, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాన్ని సత్యనారాయణ, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, నున్న కృష్ణ, చక్కపల్లి మురళీకృష్ణ, శీలం గోవిందు, మట్ట శ్రీను, బొప్పన శ్రీను, ఉండవెల్లి బంగారు రాజు, దండమూడి తేజ, నిచ్చని కోళ్ల సత్తిబాబు, ఎమ్మెస్సార్ శ్రీను, పెంకె కోటేశ్వరరావు, అంబటి శ్రీను, బత్తుల వాసు, సర్వరాయుడు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబు చొరవతో ఏపీకి పూర్వవైభవం

## కార్యక్రమంలో పాల్గొన్న నెట్టెం రఘురామ్, శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

జగ్గయ్యపేట, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట మండలంలోని తిరుమలగిరి గ్రామం నుండి గోపినేనిపాలెం ఆర్ అండ్ బి రోడ్డువరకు బిటీ రోడ్డును 1 కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించారు. ఆ రోడ్డును కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘురాం, తాతయ్య మాట్లాడుతూ తిరుమలగిరి గ్రామం అభివృద్ధి దిశగా తీసుకుంటున్న ప్రతి అడుగు ప్రజల సౌకర్యార్థమేనని పేర్కొన్నారు. గ్రామస్థుల దీర్ఘకాలిక డిమాండ్‌గా ఉన్న బీటీ రోడ్డు పూర్తయినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ రహదారి ద్వారా గ్రామస్తులకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, వ్యవసాయ ఉత్పత్తులను సులభంగా మార్కెట్‌కి తరలించుకోవచ్చని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం అంతటా రహదారులు, విద్య, ఆరోగ్యం, నీటి సదుపాయాలు వంటి ప్రాథమిక వసతులను మరింతగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం సమగ్ర దృష్టితో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తున్నారన్నారు. ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నారని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజల ఆశీర్వాదాలతో కూటమి ప్రభుత్వం మరింత బలపడుతుందని, ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గాయత్రి అమ్మవారి సన్నిధిలో అచ్చన్నాయుడు

శృంగవరపుకోట, (చైతన్యరథం): కార్తీకమాస కార్తీక పౌర్ణమి పర్వదిన సందర్భంగా బుధవారం ఎస్.కోట మండలం రాజీపేటలో గల శ్రీ గాయత్రి శంబలి నగరి ఆలయంలో ఆకాశదీపం ప్రజ్వలనకు మంత్రి కింజరాపు అచ్చెం నాయుడు, నియోజకవర్గానికి విచ్చేశారు. మంత్రి అచ్చెంనాయుడుకు ఎమ్మెల్యే లలిత కుమారి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారితో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దంపతులకు, కుటుంబ సభ్యులకు ఆలయ అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మంత్రి దంపతులు ఆకాశదీప ప్రజ్వలనలో పాల్గొన్నారు. ఆకాశదీప ప్రజ్వలన కార్యక్రమంలో భక్తులందరితో కలిసి పాల్గొని పాల్గొనడం జరిగింది...ఆలయ అర్చకులు వేద ఆశ్వీరచనం చేసి అమ్మవారికి తీర్థప్రసాదాలు అందజేసి మంత్రి, ఎమ్మెల్యేని ఆలయ అధికారులు సత్కరించారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని మంత్రి అచ్చెంనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు,పీఏసీఎస్ ఛైర్మన్ జీ.ఎస్ నాయుడు కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# తుపాను బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం పంపిణీ

## చెక్కును అందజేసిన పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్



పెడన, చైతన్యరథం): పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం కృత్తివెన్ను గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావం వల్ల కొయ్య సుబ్బారావు మరణించగా వారి కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. మరణించిన వ్యక్తి కుటుంబానికీ పెడన శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ చెక్కును అందజేశారు. ప్రకృతి వైపరీత్యాల్లో సైతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాల అండగా నిలిచిందన్నారు. తుఫాన్ నేపద్యంలో తీసుకున్న ముందస్తు చర్యల వల్ల ప్రజలకు ఎంతో మేలు చేయగలిగామని, ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల పట్ల ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్‌తెలిపారు.



# ఘనంగా గురునానక్ జయంతి

నందిగామ, (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా, నందిగామ పట్టణంలోని ఆధ్యాత్మిక జ్ఞాని గురునానక్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీవీరంకి వీరాస్వామి నానక్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వీరాస్వామిన్ మాట్లాడుతూ దేవుడు ఒక్కడే అని బోధించిన మహానుభావుడు గురునానక్ అన్నారు. సంఘ సంస్కర్త మాట్లాడితే గౌరవాన్ని పెంచేలా ఉండాలన్నారు. నిజాయితీగా సత్యాన్ని పలకాలి, మాటల్లో కరుణ జాలి రావాలి, అప్పుడే ప్రతిష్ట ఇనుమడిస్తుందన్నారు. సృష్టిలో అందరూ సమానమని భావించిన ఆధ్యాత్మిక జ్ఞాని సంఘసంస్కర్త గురునానక్ అని శ్రీ వీరాస్వామిన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో గరిమిడి సురేష్ ఎస్ కే నాగులమీరా, పెర్నా నాగకృష్ణ, దుగ్గిదేవి గోపి నాయకులు పాల్గొన్నారు.



# స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

## గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ వెల్లడి

గూడూరు, (చైతన్యరథం): గూడూరు పట్టణం రాజా వీధిలో కొలువై ఉన్న శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి భక్తులకు మెరుగైన సౌకర్యాలు తన వంతు కృషి చేస్తానని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నూతన కమిటీ చైర్మన్‌గా క్రంటి రామ్మోహన్ రావు, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ చైర్మన్‌గా కంటి రామ్మోహన్ రావు ఎంతో దైవభక్తి గలవాడని భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తారని అలాంటి వ్యక్తి చైర్మన్ గా కావడం ఆలయానికి కాకుండా గూడూరు పట్టణ ప్రజలకు కూడా ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారాన్ని ఆలయ ఈవో చేయించారు.



# పాలనాదక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు

కోవూరు, (చైతన్యరథం): మొంథా తుఫాన్ సందర్భంగా అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసి నష్ట నివారణ చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనా దక్షతను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కొనియాడారు. కోవూరు పంచాయతీ పరిధిలోని గుమ్మళ్ల దిబ్బలో ఆమె మొంథా తుఫాను సందర్భంగా ప్రభుత్వం చేనేత కార్మికులకు అందచేసిన నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గతంలో రోడ్లు, కనీసం వీధి లైట్లకు కూడా నోచుకోని గుమ్మళ్ళదిబ్బలో తాను ఎమ్మెల్యే అయ్యాక కొత్తగా దాదాపు 250 విద్యుత్ స్తంభాలు వేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. చేనేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో విధ్వంసం తప్ప అభివృద్ధి లేదని గత పాలకుల తప్పిదాలను సరిదిద్దుకుంటూ దశల వారీగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో 75 లక్షలతో పాటూరు చేనేత క్లస్టర్ సాధించుకున్నామని మంగళగిరి తరహాలో కోవూరు ప్రాంత నేతన్నలు ఆదుకుంటానని హామీ యిచ్చారు. చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పై ప్రభుత్వం జీవో విడుదల చేసి ఉందని దానికి సంబంధించిన విధి విధానాల రూపకల్పనలో జరుగుతున్న జాప్యాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి ముఖ్యమంత్రి దృష్టికి తెస్తానన్నారు. చేనేత కార్మికుల

తుపాను బాధితులకు నిత్యావసరాల పంపిణీ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి



సమస్యలపై తాను రాష్ట్ర జౌళిశాఖ కమిషనర్ రేఖారాణితో చర్చించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. రాజకీయమంటే విమర్శలు కాదని ప్రజల బాగోగులు చూస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించడమే తనకు తెలిసిన రాజకీయమన్నారు. విమర్శల రాజకీయం చేసే వారికి కోవూరు ప్రజానీకం ఇప్పటికే ఒకసారి బుద్ధి చెప్పారన్నారు. చేసేదే చెప్పడం, చెప్పింది చేయడమే తమ నాయకుడు చంద్రబాబ వద్ద నుంచి నేర్చుకున్నామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఏ సమస్య వున్నా నేరుగా తనను సంప్రదించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రజలకు సూచించారు.

పార్టీ ఆదేశానుసారం ప్రతి వారం ఒక్కో మండలంలో గ్రీవెన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక రోజు వందల కొద్దీ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రతి రోజు గ్రీవెన్స్ డేని తలపించేలా ప్రజలతో మమేకమయ్యానన్నారు. అలాగే ప్రతి వారం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి కార్యకర్తల బాగోగులు తీసుకుంటానన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు అండగా వుంటానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ యిచ్చారు. అధికారులు, నాయకులు పరస్పరం సహకరించుకుంటూ తుఫాను సహాయక చర్యలు చేపట్టడాన్ని ఆమె ప్రశంసించారు. వరద బాధితులను ఆదుకోవడంలో టీడీపీ బీజేపీ జనసేన నాయకులు చూపిన చొరవను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, హ్యాండ్లూమ్ డిడి, బాలసుబ్రమణ్యం, ఎడి వరప్రసాద్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, జొన్నవాడా ఆలయ ఛైర్మెన్ తిరుమూరు అశోక్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పార్వతి, చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య, టిడిపి నాయకులు పిచ్చిక మధు, వెంకటేశ్వర్లు, కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ యాకసిరి రమణమ్మలతో పాటు టిడిపి యూనిట్, క్లస్టర్ ఇంచార్జీలు, బూత్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

## రోడ్లు, కాలువల పునర్నిర్మాణానికి నిధులివ్వండి

కలెక్టర్ రాజబాబును కోరిన దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, (చైతన్యరథం): తుఫాన్ బీభత్సంతో ధ్వంసమైన రోడు, కాలువల పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి జిల్లా కలెక్టర్ రాజబాబును కోరారు బుధవారం ఒంగోలులో కలెక్టర్ కార్యాలయంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టీడీపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ జిల్లా కలెక్టర్ రాజబాబును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తుఫాన్ బీభత్సంతో నియోజకవర్గంలో జరిగిన ఆస్తి నష్టం పంట నష్టాలపై నివేదిక అందజేశారు. ఆర్అండ్బి, పంచాయతీరాజ్, ఎన్ఎస్పీ ఆర్డబ్ల్యుఎస్ రోడ్లు మరమ్మతులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని గ్రామాల వారీగా దెబ్బతిన్న రోడ్లు, కాలువలతో కూడిన అంచనాలతో నివేదికను అందజేశారు. అదేవిధంగా తుఫాను బీభత్సానికి ముఖ్యంగా దర్శి ప్రాంతంలో మిర్చి, పొగాకు, పండ్లతోటలు దెబ్బతిన్నాయని డాక్టర్ లక్ష్మీ వివరించారు. దీనిపై కలెక్టర్ రాజబాబు సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి నివేదిస్తానని తక్షణ అవసరాలకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు లక్ష్మీ వివరించారు. అత్యవసరం కింద దర్శి వాటర్ ఫిల్టర్ బెడ్ల మరమ్మతులు ప్రారంభిస్తామని ఆయన హామీ ఇచ్చారన్నారు. ప్రకాశం జిల్లాలో మా దర్శి ప్రాంతంలో తుఫాన్ విపత్తును అధికార యంత్రాంగం మీ ఆదేశానుసారం సమష్టిగా పనిచేసే ఎలాంటి ప్రాణ నష్టం సంభవించకుండా ఎదుర్కోగలిగారని డాక్టర్ లక్ష్మి ప్రసంశించారు. ఎంత పెద్ద తుఫాన్ అయినప్పటికీ అధికారులు ఎప్పటికప్పుడు ఆదేశాలిస్తూ నిరంతరం చేసిన కృషి ఫలితం ఎంతో మేలు చేసిందని ఆమె ఈ సందర్భంగా కలెక్టర్తో మాట్లాడుతూ అన్నారు. దర్శి ప్రాంతంలో కూడా రెవిన్యూ, మున్సిపల్, ఆర్ అండ్ బి, వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్ మండల సిబ్బంది, పోలీస్ సిబ్బంది సమిష్టిగా 48 గంటలకు కంటిమీద కొనుక్కు లేకుండా పనిచేసినందుకు కలెక్టర్కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో తాళ్లూరు మండల టీడీపి నాయకులు ఓబుల్ రెడ్డి, రమేష్ బాబు, విద్య సాగర్, సీనియర్ జనరలిస్ట్ నాగేశ్వరావు తదితరులు ఉన్నారు.

## వీరభద్రుని సన్నిధిలో ఘనంగా గుగ్గిళ్ళ పూజ

పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, (చైతన్యరథం): రాత్రి అన్నమయ్య జిల్లా,రాయచోటి పట్టణంలో వెలసిన శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా శ్రీ భద్రకాళీ కన్నడ భక్తులు.గుగ్గిళ్ల పూజ నిర్వహించారు. గుగ్గిళ్ల పూజలో పాల్గొన్న మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన సతీమణ మండిపల్లి హరితమ్మ, మాతృమూర్తి సుశీలమ్మ, మౌర్య, శ్రీలత రెడ్డి గుగ్గిళ్ల పూజలో పాల్గొన్నారు. అనంతరం జ్వాలా తోరణమును వెలిగించి ప్రదక్షిణలు చేశారు. శ్రీ కైలాస పర్వతాలంకారంలో దర్శనమిస్తున్న అఘోరలింగేశ్వర స్వామి వారికి దర్శించుకొని పూజలు నిజర్వహించారు. ఆలయంలో ఆగస్టు 15వ తేదీన మంత్రి సతి సమేతంగా యాగశాలలో పూజలు నిర్వహించి దేవస్థానమును ఎనిమిదవ శతాబ్దంలో చోళ రాజులు నిర్మించినటువంటి ఆలయ రాతి కట్టడాలను, శిల్పులు ముద్రించిన ఛాయా చిత్రాలు భక్తులకు కనువిందు చేసే విధంగా మంత్రివర్యుల ఆలోచనలతో స్టాండ్ బ్లాస్టింగ్ చేసిన పనులను నిషితంగా పరిశీలించారు. అపురూపమైన కళా చిత్రాలను మంత్రి చూసి అలనాటి రాతి కట్టడములను తిరిగి పూర్వ వైభవం వచ్చినందున మంత్రి వారికి కన్నడ భక్తులు అభినందించారు. ఇంతటి దైవ కార్యక్రమాన్ని సంకల్పించినందుకు శ్రీ డి.వి.రమణారెడ్డి కార్యనిర్వాహణాధికారి వారిని మంత్రివర్యులు అభినందించారు. ఆలయ అర్చకులు శంకరయ్య స్వామి, కృష్ణయ్య స్వామి విశేష పూజలు, అర్చనలు చేసి తీర్ధ ప్రసాదాలు అందజేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి డి.వి.రమణారెడ్డి, ఆలయ అర్చకులు సిబ్బంది తెలియజేశారు.



## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం : ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



కుప్పం, (చైతన్యరథం): రాష్ట్రంలో త్వరలో జరుగునున్న స్థానిక ఎన్నికల్లో కూటమినేతల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా పని చేయాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన రామకుప్పంలో టిడిపి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. మండలంలో అన్ని పంచాయతీల్లోనూ గెలుపుకు కృషి చేసి ముఖ్యమంత్రి కి కానుక ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలన్నారు. కుప్పం హంద్రీ-నీవా జలాలతో ప్రతి చెరువుకు నీటి కొరత లేకుండా చేస్తున్న విషయాన్ని ప్రజలకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, కార్యదర్శి నరసింహులు, సీతాపతి, రామ్మూర్తి, చలపతి, రామకృష్ణప్ప, నాగభూషణం, రవి రెడ్డి, రఘు, రామరాజు నాయక్, అలివేలు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గౌడకుల మూలపురుషుడు కౌండిన్య మహర్షి

## కౌండిన్యుడి జయంతి సందర్భంగా నివాళులర్పించిన మంత్రి సవిత



గొల్లపూడి, (చైతన్యరథం): కౌండిన్యుడు ఒక గొప్ప వేద పండితుడని, ఆయన వశిష్ఠుడి వంశంలో జన్మించారని, వారి పేరు మీద గోత్రం పుట్టిందని, అదే కౌండిన్య గోత్రమని, గౌడ కులస్తులకు కౌండిన్య మహర్షి మూలపురుషుడు అని బీసీ సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, జౌళి, వస్త్ర పరిశ్రమ శాఖ మంత్రి సంజీవరెడ్డిగారి సవిత పేర్కొన్నారు. కౌండిన్య మహర్షి జయంతిని పురస్కరించుకుని బుధవారం గొల్లపూడిలోని బీసీ భవన్ లో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సవిత ముఖ్య అతిథిగా పాల్గొని కౌండిన్య మహర్షి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ మహనీయ మహర్షి వేడుకల్లో పాల్గొనడం నిజంగా పూర్వజన్మ సుకృతమేనన్నారు. ఇలాంటి గొప్ప వంశంలో సర్వాయి పాపన్న గౌడ్, డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న లాంటి మహనీయులు పుట్టటం బీసీలకు గర్వకారణమని అన్నారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి మాట్లాడుతూ.. మహనీయులను మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలని, గౌడ కులస్తులకు మూలపురుషుడైన కౌండిన్య మహర్షి జీవనం మనందరికి ఆదర్శప్రాయమన్నారు. భారతదేశంలో సుమారు 5600 కులాలు ఉన్నా కానీ ఒకటే కులం, ఒకటే గోత్రం కలిగిన జాతి గౌడ జాతి అన్నారు. కృతయుగంలో కార్తీక పౌర్ణమి నాడు కౌండిన్య మహర్షి ఉద్భవించిన రోజని, అదే గౌడ జాతి ఉద్భవించిన రోజు, కౌండిన్య మహర్షి సంతానమే నేటి ఈ గీత వృత్తిదారులన్నారు. లోక కళ్యాణం కోసం బ్రహ్మ అయిన ఆత్రి మహర్షి, దేవ, భూలోక వాసులను రక్షించి ఆకలి బాధలు తీర్చాలని సంకల్పంతో "కార్తీక పౌర్ణమి నాడు తన ఆత్మ తేజస్సుతో ఓం గౌడశ్య శివాయ స్వాహా అనే దివ్య మంత్రాన్ని ఉచ్చరించి ఆయుధధారుడైన ఒక దివ్య పురుషుడిని ఉద్భవింపజేసి ఆ మానస పుత్రుడికి కౌండిన్యుడు'అని నామకరణం చేసి, తన దివ్య శక్తులు ఇచ్చి ముల్లోకాల్లో కరువు కాటకాల వల్ల ఆహార పానీయాలు లేక మానవులు దేవతలు అల్లాడుతున్నారని, నీవు నీ దివ్య తపశక్తితో పరమేశ్వరుని ప్రార్థించి దేవలోక భూలోక వాసులను రక్షింపమని ఆజ్ఞాపించాడని, పరమేశ్వరుడి ఆజ్ఞతో కౌండిన్యుడు గౌడ మంత్రం ఓం గౌడశ్య శివాయ స్వాహా మంత్రం ప్రభావంతో మధుర రసాలిచ్చే కల్పవృక్షాలు అనబడే తాటి, ఈత, ఖర్జూర, వృక్షాలను సృష్టించి దేవ, భూలోక వాసులను రక్షించినట్లు పురాణాలు చెబుతున్నాయన్నారు. ఇటువంటి స్ఫూర్తిప్రదాత జయంతి వేడుకలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని గురుమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత్ కుమారి, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, బీసీ కార్పొరేషన్ జి.యం.భీమశంకర్ కుల కార్పొరేషన్ చైర్మన్లు హరికృష్ణ రావు ,రమణ రావు ఎర్రబోతు,ఘంటసాల వెంకటలక్ష్మి, వెంకటరమణప్ప, కొల్లు పెద్దిరాజు, కమ్మరి పార్వతి పాల్గొన్నారు.

# చిత్రావతి బ్రిడ్జిపై వెలిగిన కొత్త వీధిలైట్లు

## కలెక్టర్ శ్యాంప్రసాద్‌తో కలిసి అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే సింధూర, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి



పుట్టపర్తి, (చైతన్యరథం): పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తోపాటు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డిఓ సువర్ణ బుధవారం సాయంత్రం పరిశీలించారు. చిత్రావతి రోడ్ లో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు హారతి ఘాట్ వద్ద నిర్మాణమవుతున్న పనులను పరిశీలించారు. చిత్రావతి నదీ పరివాహక ప్రాంతంలో సుందరీకరణ పనులను, జై లుక్సాన్ కంపెనీ సిఎస్ఆర్ నిధులతో పుడా చిల్డ్రన్ పార్కులో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్, ఎమ్మెల్యే, మాజీ మంత్రి పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అక్కడి నుంచి కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జి వద్ద నూతనంగా కూరగాయల సంత మార్కెట్ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. అనంతరం చిత్రావతి బ్రిడ్జి వద్ద నూతన వీధిలైట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. అంతకుముందు హారతి ఘాటు వద్ద ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కార్తిక పౌర్ణమి పండుగ సందర్భంగా చిత్రావతి నదిలో దీపాలను నదిలోకి వదిలారు. జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యే, మాజీ మంత్రి వెంట పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, డీఎస్పీ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ నరసింహ మూర్తి, సీఐ శివాంజనేయులు టీడీపీ నాయకులు బోయ రామాంజనేయులు సామకోటి ఆదినారాయణ గంగాధర్ నాయుడు, కృష్ణ, సురేష్ చౌదరి కృష్ణ ప్రసాద్, వాసు, దేవనాద్ రెడ్డి శామీర్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాటకాలు ప్రజలు నమ్మరు

రామచంద్రపురం, (చైతన్యరథం): జగన్ ఆడే జగన్నాటకాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, వైసిపి నాయకుల వంకర బుద్ధి మారాలని దేవుని కోరుకుంటా నని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఆయన రామచంద్రపురం లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రాష్ట్రంలో తుఫాన్ విలయ తాండవం చేసి అన్నదాతలు పుట్టెడు కష్టంలో ఉన్న రైతుల పరామర్శల పేరుతో జగన్ జె జె లు కొట్టించుకుంటూ.. బల ప్రదర్శన చేస్తున్నారని విమర్శించారు. ఒకప్పుడు జె బ్రాండ్(జగన్) కు తోడు. జె ఆర్( జోగి రమేష్) బ్రాండ్ తోడైందని ఎద్దేవా చేశారు. ప్రజల ప్రాణాలతో ఆటలాడుకునే నకిలీ మద్యం తయారుచేసి ప్రభుత్వ షాపుల్లోనే విక్రయాలు జరిపారని అన్నారు. సిట్ అధికారులు పక్కా ఆధారాలతో జోగి రమేష్ ను అరెస్టు చేశారని అన్నారు. మరోపక్క జగన్ తన వికృత చేష్టలతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు.సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదన్నారు..నిజాయితీ పాలనకు ప్రజలు అండగా ఉన్నారని అబద్దాలతో రాజకీయాలు చేసే జగన్ కాలం ముగిసిందని వివరించారు.రాష్ట్రానికి మంచి చేయడానికంటే అబద్దాల ప్రచారమే ముఖ్యమని భావించే జగన్ రెడ్డి, ఇప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ గురించి మాట్లాడేంత నైతిక స్థాయి లేదన్నారు. పాలన అంటే ఏమిటో కూడా తెలియని జగన్, నాలుగేళ్ల లోపే రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతుల కష్టాలు పెరిగినా, యువతకు ఉద్యోగాలు రాకపోయినా, ప్రభుత్వ ఉద్యోగులకు హక్కులు దక్కకపోయినా జగన్ మాత్రం నాటకాలు, అబద్ధాలు, ప్రచారాలు మాత్రమే చేశాడన్నారు. తుఫాన్ సమయంలో ప్రజలకు అండగా నిలిచిందా జగన్ పార్టీ? ఒక్క వాటర్ ప్యాకెట్ కూడా పంపించలేదని ఇదేనా ప్రజల పక్షాన నిలవడం అంటే అని ప్రశ్నించారు. జగన్ హయాంలో తొమ్మిది తుఫాన్ లు వచ్చి రైతులు కష్టాలు పడిన తగు సహాయం చేయలేకపోయారని అన్నారు. జగన్ అండ చూసుకొని మాజీ మంత్రి జోగి రమేష్ మట్టి మాఫియా, కరోనా టైం లో అక్రమ మందుల అమ్మకాలు, అగ్రిగోల్డ్ భూముల కబ్జాలు, తాజాగా కల్తీ మద్యం కేసులో పూర్తి ఆధారాలతో, జోగిరెడ్డి అతని సోదరుడు రాము ను అధికారులు అరెస్ట్ చేశారన్నారు.



విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో చివరి రోజు బుధవారం నిర్వహించిన బీసీ కార్పొరేషన్ల చైర్మన్ల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్ సత్యనారాయణ, 17 కులాల కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన ఆగళి వైసీపీ శ్రేణులు

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి

మడకశిర, (చైతన్యరథం): మడకశిర పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆగళి మండలం, హళ్ళికేరగొల్లహట్టి గ్రామానికి చెందిన తిమ్మరాయప్ప చిత్తప్ప ముకుందప్ప ఆనంద్ ముద్దప్ప వీరితోపాటు 20 కుటుంబాలు వైసీపీ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వారికి పసుపు కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామంలో నాయకులు అందరూ కలిసి సమన్వయం చేసుకొని పార్టీ అభివృద్ధికి గ్రామ అభివృద్ధికి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తిప్పేస్వామి, జడ్పిటిసి ఉమేష్, సింగిల్ విండో అధ్యక్షుడు కుమార్ స్వామి, జయప్ప, కృష్ణప్ప, నాయకులు పాల్గొన్నారు.



# వైభవంగా కార్తీక పౌర్ణమి గరుడసేవ

## శ్రీవారి సన్నిధిలో పోటెత్తిన భక్తజనం

తిరుమల, (చైతన్యరథం): కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి సన్నిధిలో బుధవారం రాత్రి కార్తిక పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరిగింది. రాత్రి 7 గంటలకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడిపై ఆలయ మాడవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడ వాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రవృత్తికి తాను దాసుడనని తెలియజేస్తారు... అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్త కోటి విశ్వాసం..



## రైలు ఢీకొని ఆరుగురు మృతి

**- ఉత్తరప్రదేశ్‌లో మరో ప్రమాదం**

ఉత్తరప్రదేశ్: మిర్జాపూర్ చునార్ జంక్షన్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. రైల్వే పట్టాలు దాటుతున్న కొందరి ప్రయాణికులను వేగంగా వచ్చిన రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. పలువురికి గాయాలయ్యాయి. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. మృతులు గంగానదిలో పవిత్ర స్నానాలు ఆచరించడానికి చోపాన్ ప్రాంతం నుంచి వారణాసికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. వారు ప్యాసింజర్ రైలులో చునార్ రైల్వేస్టేషన్‌కు చేరుకొని పట్టాలు దాటుతుండగా వారిని రైలు ఢీకొట్టినట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఎస్‌డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికార యంత్రాంగాన్ని సీఎం యోగి ఆదేశించారు.



## సూపర్ మూన్.. కనువిందు..

న్యూఢిల్లీ: ఈ రోజు కార్తీక పౌర్ణమి. ఈ నేపథ్యంలో ఆకాశంలో అద్భుతం ఆవిష్కృతమైంది. నవంబర్ 5వ తేదీ ఆకాశంలో చంద్రుడు సాధారణంగా కంటే పెద్దగా.. మరింత ప్రకాశవంతంగా కనిపించాడు. బుధవారం సాయంత్రం సరిగ్గా 6.49 గంటలకు చందమామ ఈ కనువిందు చేశాడు. దీనినే బీవర్ సూపర్ మూన్ అని పిలుస్తారు. పౌర్ణమి సమయంలో చంద్రుడు తన కక్ష్యలో తిరుగుతూ భూమికి అత్యంత సమీపంలోకి చేరడంతో ఈ అద్భుతం జరిగింది. ఈ సూపర్ మూన్ వేళ.. చంద్రుడు మామూలు కంటే 13 శాతం పెద్దగా.. 30 శాతం ప్రకాశవంతంగా కనిపించాడు. ఈ సారి భూమికి చంద్రుడు మరింత దగ్గరగా వచ్చాడు. ఈ సూపర్ మూన్ ఈ ఏడాదిలో ఏర్పడిన రెండోది. చంద్రుడు.. భూమి చుట్టూ తిరిగే కక్ష్య పూర్తిగా వృత్తాకారంలో ఉండదు. కానీ కక్ష్యలో తిరిగే సమయంలో భూమికి చంద్రుడు దగ్గరగా.. దూరంగా వెళ్తుంటాడు. ఈ పౌర్ణమి వేళ.. చంద్రుడు తన కక్ష్యలో భూమికి సమీపానికి వచ్చిన వృడు సూపర్ మూన్ అని పిలుస్తారు. ఈ సమయంలో భూమికి చంద్రుడు దాదాపు 3,57,000 కిలోమీటర్ల దూరంలో ఉంటారు. ఈ నేపథ్యంలో సాధారణ పౌర్ణమి కంటే చంద్రుడు పెద్దగా కనిపించాడు. చంద్రుడు చేరుకునే సమయంలో భూమి చుట్టూ దీర్ఘవృత్తాకార కక్ష్యకు సమీపంలో ఉన్న పెరజీ వద్ద సూపర్ మూన్ సంభవిస్తోంది.





# హర్యానాలో 25 లక్షల దొంగ ఓట్లు

**- రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు**

**- ఆరోపణలు నిరాధారం: ఈసీ కౌంటర్**



బీహార్ ఎన్నికల వేళ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరోసారి అధికార బీజేపీ, ఎలక్షన్ కమిషన్‌లపై విరుచుకుపడ్డారు. గతేదాది హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో భారీ స్థాయిలో ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించారు. 100 శాతం పక్కా ఆధారాలతో ఈ ఆరోపణలు చేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ గెలుపును ఓటమిగా మార్చేందుకు వ్యవస్థాగత స్థాయిలో అవకతవకలు చోటు చేసుకున్నాయని అన్నారు. 'హర్యానాలో రెండు కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 25 లక్షల ఓట్లు నకిలీవే' అంటూ ఢిల్లీలో తాజాగా నిర్వహించిన పత్రికా సమావేశంలో సంచలన ఆరోపణలు చేశారు. తన బృందం 5.21 లక్షల డూప్లికేట్ ఓటర్లను గుర్తించిందని అన్నారు. హర్యానాలోని ప్రతి ఎనిమిది ఓట్లలో ఒకటి నకిలీదేనని స్పష్టం చేశారు. తన ఆరోపణలపై ఓ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ కూడా ఇచ్చారు రు. ఒక బ్రెజిల్ నటి ఫొటోతో, సీమా, స్వీటీ, సరస్వతి వంటి పలు పేర్లతో ఏకంగా 22 సార్లు నకిలీ ఓట్లు వేశారని అన్నారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఎలక్షన్ కమిషన్ వర్గాలు రాహుల్ గాంధీ ఆరోపణల్ని కొట్టిపారేశాయి. ఎన్నికల సమయంలో ఓటర్ జాబితాపై ఒక్క అప్పీల్ కూడా రాలేదని గుర్తు చేశాయి. హర్యానాలో 90 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. అయితే, పంజాబ్ హర్యానా హైకోర్టులో మాత్రం కేవలం 22 ఎన్నికలకు సంబంధించిన పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అంటే, ఎన్నికల ఫలితాలకు న్యాయపరమైన సవాళ్లు పరిమితమనేందుకు ఇది సూచన అని ఈసీ వర్గాలు కామెంట్ చేస్తున్నాయి.

**రాహుల్ ఆరోపణలపై ఈసీ కౌంటర్**

రాహుల్ ఆరోపణలను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది. ఆయన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని పేర్కొంది. హర్యానాలో ఓటర్ల జాబితాపై ఒక్క అప్పీల్ కూడా రాలేదని వివరించింది. 90 అసెంబ్లీ స్థానాలకు గాను కేవలం 22 ఎలక్షన్ పిటిషన్లు మాత్రమే హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపింది. బూత్‌లలో ఉన్న కాంగ్రెస్ పోలింగ్ ఏజెంట్ల పాత్రను ఈసీ నిలదీసింది. ఆ పార్టీ పోలింగ్ ఏజెంట్లు ఏం చేస్తున్నట్టు? ఓటరు ఎవరైనా అప్పటికే ఓటు వేసినట్టు అనుమానం వచ్చినా, ఓటరు ఐడెంటిటీపై అనుమానం వచ్చినా అప్పుడే అభ్యంతరం వ్యక్తి చేసి ఉండొచ్చని పేర్కొంది. పౌరసత్వ వెరిఫికేషన్‌తో పాటు డూప్లికేట్లను, చనిపోయిన వారిని, చిరునామా మార్చు కున్న ఓటర్లను తొలగించేందుకు చేపట్టిన ఎస్ఐఆర్‌ను రాహుల్ గాంధీ సపోర్ట్ చేస్తున్నారా? వ్యతిరేకిస్తున్నారా? అని ఈసీ ప్రశ్నించింది. కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్లు ఎందుకు అభ్యంతరాలు లేవనెత్తలేదని ప్రశ్నించింది. అక్టోబర్ 1 నుంచి అక్టోబర్ 15 వరకూ బీహార్‌లో ఎస్ఐఆర్ సమయంలో కూడా కాంగ్రెస్ ఎందుకు అప్పీల్ చేయలేకపోయిందో చెప్పాలని పేర్కొంది.

# లేడీస్ హాస్టల్‌లో స్పై కెమెరాలు

**◆ తమిళనాడు రాష్ట్రం క్రిష్ణగిరిలో గుర్తింపు ◆ ఆందోళనకు దిగిన మహిళలు ◆ నిందితురాలి అరెస్ట్**



తమిళనాడు: ఇటీవల కాలంలో హోటల్స్‌లోని గదులు, వాష్ రూమ్స్ వంటి వాటిల్లో కొందరు స్పై కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాక వీటి ద్వారా ఎంతో మంది మహిళల, యువతుల వ్యక్తిగత వీడియోలనూ రికార్డు చేస్తున్నారు. రహస్య కెమెరాల నియంత్రణకు పోలీసులు అనేక చర్యలు తీసుకున్నారు. అయినప్పటికీ ఏదో ఒక ప్రాంతంలో ఈ స్పై కెమెరాలు కలకలం సృష్టిస్తున్నాయి. తాజాగా తమిళనాడు రాష్ట్రం క్రిష్ణగిరి జిల్లాలోని మహిళల వసతి గృహ టాయిలెట్స్‌లో స్పై కెమెరాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి ఒక టాయిలెట్‌లో వాటిని గుర్తించిన మహిళలు ఆందోళనకు దిగారు. ఒక ప్రముఖ సంస్థ తమ ఉద్యోగుల కోసం హాస్టల్స్ నిర్వహిస్తోంది. అక్కడ వేలాది మంది మహిళలు, యువతులు ఉంటున్నారు. ఆ వసతిగృహంలో ఉంటున్న ఒడిశాకు చెందిన ఒక మహిళా ఉద్యోగి ఈ కెమెరాలను అమర్చింది. ఎవరికి అనుమానం రాకుండా రహస్యంగా మహిళల వీడియోలు చిత్రీకరిస్తోంది. ఈ క్రమంలో ఆ హాస్టల్‌లోనే ఉంటున్న మరో మహిళకు ఆమె కదలికలపై అనుమానం వచ్చింది. వెంటనే హాస్టల్ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లింది. వారు వసతి గృహం మొత్తం తనిఖీ చేయగా.. టాయిలెట్స్‌లో కెమెరాల ఉన్న గుట్టు బయటపడింది. ఈ విషయం కాస్తా బయటికి పొక్కడంతో తీవ్ర కలకలం రేగింది. ఆ హాస్టల్‌లో ఉంటున్న సుమారు రెండువేల మంది మహిళలు ఆందోళనకు దిగారు. హాస్టల్ మహిళలు ఇచ్చిన సమాచారంతో వసతిగృహానికి చేరుకున్న పోలీసులు నిందితురాలిని అరెస్టు చేశారు. ఈ ఘటనపై సదరు ప్రైవేటు సంస్థ నుంచి ఎలాంటి ప్రకటన వెలు వడలేదు. నిందితురాలు ఇంకా ఏమైనా వీడియోలు రికార్డు చేసిందా..? ఇందులో ఇంకెవరి ప్రమేయం ఉందనే దిశగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆ ఫుటేజీని ఆమె తన స్నేహితుడికి పంపాలని ప్రణాళిక రచించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సినిమా హాళ్లపై సుప్రీంకోర్టు సీరియస్



మల్టీప్లెక్స్‌లపై భారత అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. అత్యధిక ధరలు ఇలానే కొనసాగితే సినిమా హాళ్లు మూసుకోవాల్సి వస్తుందని అంది. వివరాల్లోకి వెళితే మల్టీప్లెక్స్‌లలోని టికెట్ రేట్లు రూ.200 వద్ద ఉండాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతో పాటు మరికొంత మంది హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ప్రభుత్వ నిర్ణయంపై స్టే విధించింది. కానీ.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా అమ్మే ప్రతీ టికెట్‌కు సంబంధించిన ఆడిటబుల్ రికార్డ్స్ మెయింటెనెన్స్ చేయాలని ఆదేశించింది. అంతేకాదు.. ఆఫ్‌లైన్‌లో టికెట్ కొనే వారి నుంచి ఐడీ ప్రూఫ్ తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు నిర్ణయంపై ఓ పిటిషన్ వేసింది. ఆ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహ్తా బెంచ్ తాజాగా విచారణ జరిపింది. విచారణ సందర్భంగా జస్టిస్ విక్రమ్‌నాథ్ మాట్లాడుతూ 'మీరు వాటర్ బాటిల్‌కు రూ.100, కాఫీకి రూ.700 తీసుకుంటున్నారు' అని అన్నారు. ఇందుకు మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తరపున కేసు వాదిస్తున్న అడ్వకేట్ ముకుల్ రోహత్గీ స్పందిస్తూ 'తాజ్ హోటల్‌లో కాఫీకి రూ.1000 తీసుకుంటున్నారు. మరి మీరు ఆ రేట్‌ను ఫిక్స్ చేస్తారా?' అని అడిగారు. ఇందుకు విక్రమ్ నాథ్ బదులిస్తూ.. 'ఈ రేట్లు స్థిరంగా ఉండాలి. సినిమా రంగం రోజురోజుకు దెబ్బ తింటోంది. ఇలాంటి సమయంలో జనం వచ్చి సినిమాను ఎంజాయ్ చేసేలా రేట్లు ఉండాలి. లేకపోతే సినిమా హాళ్లు ఖాళీగా ఉండాల్సి వస్తుంది' అని అన్నారు. ముకుల్ స్పందిస్తూ..'కర్ణాటక హైకోర్టు తీసుకున్న నిర్ణయం సరైనది కాదు. ఆఫ్‌లైన్‌లో టికెట్ కొనే వారి నుంచి ఐడీ ప్రూఫ్ తీసుకోమంటే ఎలా? ఐడీ కార్డులు పెట్టుకుని థియేటర్లకు ఎవరు వస్తారు?' అని ప్రశ్నించారు.

# అమెరికా స్థానిక ఎన్నికల్లో ట్రంప్‌నకు షాక్

- న్యూయార్క్ సహా పలు రాష్ట్రాల్లో డెమోక్రాట్ల విజయం
- బ్యాలెట్‌లో తన పేరు లేకపోవడమే కారణమన్న అధ్యక్షుడు
- కాలిఫోర్నియా ఫలితాలపైనా ఆరోపణలు





న్యూయార్క్ మేయర్‌గా ఎన్నికైన మమ్‌దానీ

అమెరికా స్థానిక ఎన్నికల్లో అధికార రిపబ్లికన్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కీలకమైన న్యూయార్క్ మేయర్ పదవి సహా పలు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో డెమోక్రాట్లు విజయం సాధించారు. ఈ ఫలితాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. బ్యాలెట్లో తన పేరు లేకపోవడం వల్లే ఇలా జరిగిందనే అర్థం వచ్చేలా పోస్ట్ చేశారు. "బ్యాలెట్లో ట్రంప్ పేరు లేదు. మరోవైపు నెల రోజులకు పైగా కొనసాగుతోన్న ఫెడరల్ షట్ డౌన్. ఈ రెండు కారణాల వల్ల రిపబ్లికన్లు ఎన్నికల్లో ఓడిపోవాల్సి వచ్చింది" అని పోలర్స్ సర్వే అభిప్రాయాన్ని ట్రంప్ తన ట్రూత్ ఖాతాలో షేర్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.

**కాలిఫోర్నియాలో రిగ్గింగ్..**

కాలిఫోర్నియాలో ఈ ఎన్నికల ఫలితాలపై ట్రంప్ అసహనం వ్యక్తంచేశారు. "రాజ్యాంగ విరుద్ధమైన రీమ్యాపింగ్ పేరుతో కాలిఫోర్నియాలో భారీ స్కామ్ జరిగింది. ఓటింగ్ ప్రక్రియలోనూ రిగ్గింగ్ చోటు చేసుకుంది. మెయిల్-ఇన్ ఓట్లను పక్కనబెట్టేశారు. ఇది చాలా తీవ్రమైన అంశం" అని ట్రంప్ ఆరోపించారు. న్యూయార్క్‌లో మేయర్ పదవికి జరిగిన ఎన్నికల్లో భారత మూలాలు ఉన్న డెమోక్రాట్ నేత జొహ్రాన్ మమ్దానీ విజయం సాధించారు. ఇక, న్యూజెర్సీలో డెమోక్రటిక్ పార్టీకి చెందిన మైకీ షెరిల్ గవర్నర్గా గెలిచారు. దీంతో 1960ల తర్వాత వరుసగా మూడు సార్లు న్యూజెర్సీ గవర్నర్ పదవి డెమోక్రాట్లకు దక్కడం విశేషం. ఇక, వర్జీనియాలోనూ డెమోక్రాట్ నేత అబిగేల్ స్పాన్బర్గర్ విజయం సాధించారు.



## అమెరికాలో పేలిన కార్గో విమానం

అమెరికా కెంటకీలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. టేకాఫ్ తీసుకున్న కార్గో విమానం హవాయి వెళ్తుండగా కాసేపటికే పేలడంతో ముగ్గురు మృతి చెందారు. అంతేకాకుండా 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి. కార్గో విమానంలో దాదాపు 280,000 పౌండ్ల (సుమారు 42,000 గ్యాలన్లు) ఇంధనం ఉండటంతో పేలుడు తీవ్రత పెరిగిందని అధికారులు భావిస్తున్నారు. మహ్మద్ అలీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. వెంటనే అప్రమత్తమైన అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బాధితులను హుటాహుటినా ఆసుపత్రికి తరలించారు. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## బంగ్లా ప్రభుత్వ సంచలన నిర్ణయం

**పాఠశాలల్లో ఆ టీచర్ల నియామకాలు బంద్**


బంగ్లాదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. అక్కడి పాఠశాలల్లో మ్యూజిక్, పీఈటీ టీచర్ల నియామకాలను రద్దు చేస్తున్నట్లు బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో మ్యూజిక్, డ్యాన్స్ టీచర్లను నియమించాలని అక్కడి విద్యా మంత్రిత్వశాఖ ఇటీవల నిర్ణయం తీసుకుంది. అయితే ఈ చర్యలను ఇస్లాం వ్యతిరేక అజెండాగా అభివర్ణించిన కొందరు ఛాందసవాదులు యూనస్ సర్కార్‌పై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా సృష్టించిన మ్యూజిక్, పీఈటీ ఉపాధ్యాయుల పోస్టులను రద్దు చేస్తున్నట్లు బంగ్లాదేశ్ విద్యాశాఖ అధికారి మసూద్ అక్తర్ ఖాన్ ప్రకటన విడుదల చేశారు. ఈ పోస్టులను రద్దు చేయడానికి గల కారణాలను మీడియా ప్రశ్నించింది. ఆయన మాత్రం సమాధానం ఇవ్వడానికి నిరాకరించారు. బంగ్లాదేశ్‌లో అక్కడి ఇస్లాం ఛాందసవాదుల చర్యలపై స్థానిక మీడియా వర్గాలు పలు కథనాలను వెల్లడించాయి. యూనస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బంగ్లాలో ప్రభుత్వ నిర్ణయాల్లో ఈ ఛాందసవాదుల జోక్యం పెరిగిపోతోందని తెలిపాయి. ప్రభుత్వ నిర్వహణలోని ప్రాథమిక పాఠశాలల్లో కేవలం మతపరమైన టీచర్లనే నియమించాలని.. మ్యూజిక్, పీఈటీ టీచర్ల నియామకాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించింది. తమ డిమాండ్లు నెరవేర్చకపోతే వీధుల్లోకి వచ్చి నిరసన చేపడతామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇటీవల బంగ్లాలో మహిళలకు సమాన హక్కుల కోసం చేసిన సిఫార్సులను కూడా ఇస్లామిస్ట్ గ్రూప్ హెఫాజత్-ఎ-ఇస్లాం అనే సంస్థ తీవ్రంగా ఖండించింది. దానికి వ్యతిరేకంగా పలు ప్రాంతాల్లో భారీ ర్యాలీలు నిర్వహించింది. బంగ్లాదేశ్ కూడా ఆఫ్ఘనిస్థాన్ తరహాలో మహిళల పట్ల వివక్షత చూపే దిశగా అడుగులు వేస్తుందని అక్కడి మీడియా వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.



## న్యూయార్క్ మేయర్‌గా మమ్‌దానీ

**-భారత సంతతి వ్యక్తికి పట్టం**

**-అమెరికాలో మరో చరిత్ర**



అమెరికాలో మరో చరిత్ర ఆవిష్కృతమైంది. న్యూయార్క్ నగర మేయర్‌గా డెమోక్రటిక్ పార్టీ నేత, భారత సంతతికి చెందిన జొహ్రాన్ మమ్దానీ ఎన్నికయ్యారు. జొహ్రాన్ ఎన్నికైతే నిధులు నిలిపివేస్తామన్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలను ఖాతరు చేయని న్యూయార్క్ ప్రజలు మమ్దానీకే పట్టం కట్టారు. నగర మేయర్‌గా ఎన్నికైన తొలి ముస్లింగా, తొలి దక్షిణాసియా సంతతి వ్యక్తిగా మమ్దానీ చరిత్ర సృష్టించారు. ఆఫ్రికాలో జన్మించిన మమ్దానీకి ప్రజలు నగర పగ్గాలు అందించడం ఈ ఎన్నికల్లో ఆవిష్కృతమైన మరో విశేషం. కేవలం 34 ఏళ్ల వయసులోనే జొహ్రాన్ మమ్దానీని మేయర్ పీఠాన్ని సొంతం చేసుకున్నారు. గత వందేళ్లలో అత్యంత పిన్న వయస్సుడైన మేయర్‌గా అరుదైన గుర్తింపు దక్కించుకున్నారు. అమెరికా వ్యాప్తంగా ఆధిపత్య పోకడలు వెల్లువెత్తుతున్న వేళ డెమొక్రటిక్ పార్టీకి ఈ విజయం కొత్త ఊపు నిచ్చిందని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. తన విజయంపై మమ్దానీ ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. మేయర్ కార్యాలయం ఉన్న సిటీ హాల్ ట్రెయిన్ స్టేషన్ వీడియోను కూడా షేర్ చేశారు. తన గమ్యానికి చేరుకున్నట్టు వినూత్న శైలిలో తెలిపారు. జొహ్రాన్ మమ్దానీ 1991 అక్టోబర్ 18న ఉగాండాలోని కంపాలా నగరంలో జన్మించారు. ఆయన తండ్రి ఉగాండాకు చెందిన మహమూద్ మమ్దానీ. మమ్దానీ తల్లి భారతీయ ఫిల్మ్ మేకర్ మీరా నాయర్. ఉదారవాద పురోగామి ఎజెండాతో ప్రచారం నిర్వహించిన మమ్దానీకి ప్రజలు పట్టం కట్టడం డెమొక్రటిక్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. గతంలో పార్టీకి దూరమైన ఉదారవాద భావజాల జనాలు మరోసారి డెమొక్రాట్‌లకు మద్దతుగా నిలిచారు. అమెరికాలో సంప్రదాయ వాద భావజాలం వెల్లువెత్తుతున్న తరుణంలో వామపక్ష, పురోగామి వాద సమర్థకులైన స్వింగ్ ఓటర్లు డెమొక్రటిక్ పార్టీవైపు మొగ్గు చూపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ న్యూయార్క్ జనాలు మమ్దానీకి అధికారం కట్టబెట్టారు. మమ్దానీ బయట నుంచి వచ్చిన వ్యక్తి అని, తమ వాడు ఎప్పటికీ కాలేదని జాతీయవాద రిపబ్లికన్లు చేసిన ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారు. ఇరు పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ ఎన్నికల్లో దాదాపు 2 మిలియన్‌ల మంది ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. గత 50 ఏళ్లలో చూడని స్థాయిలో ఓటింగ్ జరిగింది.

**నెహ్రూ మాటలు గుర్తు చేస్తూ..**

న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో ఘన విజయం తరువాత తొలిసారిగా డెమొక్రటిక్ పార్టీ నేత జొహ్రాన్ మమ్‌దానీ తన మద్దతుదారులను ఉద్దేశించి తాజాగా ప్రసంగించారు. భారత దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చేసిన ట్రిస్ట్ విత్ డెస్టినీ వ్యాఖ్య తనకు ఈ సందర్భంగా గుర్తొస్తోందని అన్నారు. ఎన్నికల్లో తన విజయం ఓ చారిత్రాత్మక క్షణమని అన్నారు. ఒక శకం ముగిసి.. నవ శకానికి స్వాగతం పలికే ఇలాంటి క్షణాలు చాలా అరుదుగా మాత్రమే వస్తాయని అన్నారు. అణిచివేతకు గురైన దేశ ఆత్మ జాగృతమై తన గొంతుక వినిపించిన అద్భుత క్షణం ఇదని కామెంట్ చేశారు. ఈ కొత్త శకంలో న్యూయార్క్ ప్రజలు స్పష్టత, దార్శనికత, ధీరత్వంతో కూడిన నాయకత్వాన్ని చూస్తారని తెలిపారు.

## వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా హైదరాబాదీ మహిళ

ఆమె పక్కా హైదరాబాదీ..ఇక్కడే పుట్టారు. చిన్నతనంలో మలక్‌పేటలోని అమ్మమ్మా తాతయ్యల ఇంట్లో నివసించారు. నాలుగేళ్ల వయసులోనే తల్లితో కలిసి అమెరికాలో ఉంటున్న తండ్రి వద్దకు వెళ్లారు. బోధనారంగంలో ప్రొఫెసర్ స్థాయికి ఎదిగి ఇప్పుడు ఏకంగా వర్జీనియా రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎన్నికైన తొలి ముస్లిం మహిళగా రికార్డు సృష్టించారు. ఇలా హైదరాబాద్ పేరును మరోసారి సగర్వంగా నిలబెట్టిన ఈ మహిళ గజాలా హష్మీ! అమెరికాలో వర్జీనియా రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్‌గా డెమొక్రటిక్ పార్టీ నేత గజాలా హష్మీ ఎన్నికై ప్రస్తుతం సంచలనం సృష్టించారు.



## మెక్సికో ప్రెసిడెంట్‌కు లైంగిక వేధింపులు



మెక్సికో అధ్యక్షురాలికి షాకింగ్ అనుభవం ఎదురైంది. పట్టపగలు, బహిరంగ ప్రదేశంలో వందల మంది మధ్యలో ఉండగా ఒక వ్యక్తి ఆమెపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఈ దిగ్భ్రాంతికర ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అధ్యక్షురాలి విషయంలో భద్రతా సిబ్బంది కాస్త నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్ర విమర్శల పాలవుతోంది. మెక్సికో దేశ అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ మంగళవారం ఓ బహిరంగ కార్యక్రమానికి హాజరయ్యారు. రోడ్డు మీద ప్రజలతో మాట్లాడుతున్నారు. ఆ సమయంలో ఓ వ్యక్తి అధ్యక్షురాలి దగ్గరకు వచ్చి ఆమెను పట్టుకుని ముద్దుపెట్టుకునేందుకు ప్రయత్నించాడు. ఆమెను అసభ్యంగా తాకేందుకు ప్రయత్నించాడు. వెంటనే స్పందించిన క్లాడియా అతడిని వెనక్కి నెట్టేశారు. అతడు పూర్తిగా మద్యం మత్తులో ఉన్నట్టు తెలుస్తోంది. అక్కడే భద్రతా సిబ్బంది ఉన్నప్పటికీ వారు వెంటనే స్పందించడంలో విఫలమయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దేశాధ్యక్షురాలికి ఆ వ్యక్తి అంత దగ్గరగా వస్తుంటే సెక్యూరిటీ సిబ్బంది ఏం చేస్తున్నారని చాలా మంది ప్రశ్నించారు. ఇది పూర్తిగా భద్రతా సిబ్బంది వైఫల్యమని చాలా మంది కామెంట్లు చేస్తున్నారు. అయితే ఇప్పటి వరకు ఈ ఘటనపై అధ్యక్షురాలి కార్యాలయం నుంచి ఎలాంటి ప్రకటనా వెలువడక పోవడం గమనార్హం.

# నేటినుంచి హాంకాంగ్ సిక్సెస్ టోర్నీ

### భారత జట్టు కెప్టెన్‌గా దినేష్ కార్తీక్




చైనాలోని మోంగ్‌కాక్ వేదికగా నవంబర్ 6 నుంచి హాంకాంగ్ సిక్సెస్ టోర్నమెంట్ ప్రారంభం కానుంది. ఈ పొట్టి టోర్నీలో టీమిండియాకు మాజీ స్టార్ క్రికెటర్ దినేష్ కార్తీక్ నాయకత్వం వహించనున్నాడు. ఈ క్రమంలో తాజాగా భారత్ తమ జట్టును ప్రకటించింది. దినేష్ కార్తీక్‌తో పాటు వెటరన్ ప్లేయర్లు రాబిన్ ఊతప్ప, స్టువర్ట్ బిన్నీ, అభిమన్యు మిథున్, భరత్ చిప్లి, షాబాజ్ నదీమ్‌లు ఈ హాంకాంగ్ క్రికెట్ సిక్సెస్ టోర్నీలో భాగం కానున్నారు. వీరితో పాటు దేశీ వెటరన్ క్రికెటర్ ప్రియాంక పాంచల్ కూడా పాల్గొననున్నారు. కాగా ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందిన ఈ హాంకాంగ్ క్రికెట్ సిక్సెస్ టోర్నీలో.. ఒక్కో టీమ్‌లో ఆరుగురు సభ్యులు ఉంటారు. ఆరు ఓవర్ల పాటు ఆట సాగుతుంది. ఇక ఈ పొట్టి టోర్నీలో టీమిండియా 2005లో టైటిల్ గెలిచింది. మరో రెండు సార్లు రన్నరప్‌గా నిలిచింది. అయితే గతేడాది రాబిన్ ఊతప్ప కెప్టెన్సీలో టీమిండియా కనీసం ఫైనల్ కూడా చేరలేదు. ఈ నేపథ్యంలో దినేష్ కార్తీక్ కెప్టెన్సీతో ఈ టోర్నీకి ప్రాధాన్యత సంతరించుకుంది.

**12 జట్లు..**

హాంకాంగ్ క్రికెట్ సిక్సెస్ టోర్నీలో మొత్తం 12 జట్లు పాల్గొననున్నాయి. భారత్, పాకిస్తాన్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, అఫ్గనిస్తాన్, నేపాల్, ఇంగ్లండ్, యూఏఈ, కువైట్, శ్రీలంక, బంగ్లాదేశ్, హాంకాంగ్(చైనా), ఈ టోర్నీలో భాగం కానున్నాయి. పూల్ ఏ నుంచి సౌతాఫ్రికా, అఫ్గనిస్తాన్, నేపాల్.. పూల్ బి నుంచి ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, యూఏఈ, పూల్ సి నుంచి భారత్, పాకిస్తాన్, కువైట్.. పూల్ డి నుంచి శ్రీలంక, బంగ్లాదేశ్, హాంకాంగ్ తలపడనున్నాయి.

**అరుదైన గౌరవం..**

హాంకాంగ్ సిక్సెస్ టోర్నీలో టీమిండియాకు కెప్టెన్‌గా వ్యవహరించడంపై డీకే మాట్లాడాడు. హాంకాంగ్ సిక్సెస్‌లో టీమిండియాకు సారథ్యం వహించనుండటం నిజంగా నాకు దక్కిన అరుదైన గౌరవం. ఈ టోర్నీకి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని డీకే వెల్లడించాడు.

కాగా అభిమానులకు ఆనందం, వినోదం అందించేలా ఫియర్ లెస్ క్రికెట్ ఆడటం మనందరం కలిసి లక్ష్యంగా పెట్టుకుందామని క్రికెట్ హాంకాంగ్ చైనా ఛైర్‌పర్సన్ బుర్జీ ష్రాఫ్ అన్నారు.

## జట్టుగా ఆడటం వల్లనే..



వన్డే ప్రపంచ కప్‌ను నెగ్గిన భారత మహిళా జట్టు పై ఐసీసీ చైర్మన్ జైషా ప్రశంసల వర్షం కురిపించారు. జట్టుగా ఆడటం వల్లే ఇది సాధ్యమైందని కొనియా డారు. భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలిచారంటూ ప్రశంసించారు. దాదాపు 47ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ హర్మన్ ప్రీత్ కౌర్ నాయకత్వంలోని టీమ్ ఇండియా ఫైనల్లో దక్షిణాఫ్రికాను ఓడించింది. నాకు మహిళల క్రికెట్ అంటే చాలా కాలంగా ఇష్టం. ఇప్పుడు ఐసీసీ ట్రోఫీని నెగ్గడం సంతోషంగా ఉంది. ఇలాంటి విజయం, మహిళల క్రికెట్ వృద్ధి కావడం వంటి పరిణామాలన్నీ మన కళ్ల ముందే కార్యరూపం దాలుస్తున్నాయి. అందుకోసం ప్రత్యక్షంగా, పరోక్షంగా తెర వెనుక పనిచేస్తోన్న అందరి కష్టానికి ఇదే నిదర్శనమని జైషా అన్నారు.

### టీమిండియా మహిళల జట్టు

# ఆటతీరు అద్భుతం





మహిళల వన్డే ప్రపంచ కప్ సాధించిన భారత జట్టును న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టఫర్ లుక్సాన్ అభినందించారు. న్యూజిలాండ్ మహిళల జట్టు టైటిల్ పోరుకు దూరం కావటంతో భారత్ ప్రపంచ కప్ గెలవాలని తాను కోరుకున్నానని లుక్సాన్ అన్నారు. ముఖ్యంగా సెమీ ఫైనల్లో కఠినమైన ప్రత్యర్థి ఆస్ట్రేలియాను టీమ్ ఇండియా మట్టికరిపించడం తనకెంతో నచ్చిందన్నారు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ హైలైట్స్ నేను చూశాను. ఛాంపియన్‌గా నిలిచిన టీమ్ ఇండియాకు అభినందనలు. భారత్ ప్రపంచ స్థాయి జట్టు. వారి ఆటతీరు అద్భుతం. వరల్డ్ కప్ గెలవడానికి అర్హులు. న్యూజిలాండ్ గెలిస్తే బాగుండేది. అయినప్పటికీ మా జట్టు ప్రదర్శన పట్ల గర్వపడుతున్నాం. ఆస్ట్రేలియాను ఏ జట్టు ఓడించినా మేం సంతోషిస్తాం. భారత్ ఈ విషయంలో ముందుంటుందని లుక్సాన్ పేర్కొన్నారు.

తాజాగా ముగిసిన ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ డక్‌వర్త్ లూయిస్ విధానం ప్రకారం 53 పరుగుల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. టోర్నీలో కివీస్ ఏడు మ్యాచ్‌ల్లో నాలుగే పాయింట్లు సాధించి లీగ్ దశకే పరిమితమైంది. 2025కు ముందు ఆస్ట్రేలియా ఏడుసార్లు, ఇంగ్లాండ్ నాలుగుసార్లు, న్యూజిలాండ్ ఒకసారి వరల్డ్ కప్ సాధించాయి. ఇటీవల ముగిసిన టోర్నీలో టీమ్ ఇండియా ఛాంపియన్‌గా నిలిచి ప్రపంచ కప్ సాధించిన నాలుగో దేశంగా నిలిచింది.

## 11న హార్దిక్ శుభవార్త చెబుతాడా..



ప్రస్తుతం విరామంలో ఉన్న భారత్ స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య తన గర్ల్ ఫ్రెండ్ మహికా శర్మతో కలిసి విహారయాత్రకు వెళ్లాడు. ఆ ఫొటోలను తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశాడు. ఇప్పుడదే పెద్ద చర్చకు దారితీసింది. బీచ్ లో జలకాలాడుతూ హార్దిక్ – మహికా ఉన్న ఫొటోల్లో ఒకదానిపై 11:11 అని ఉంది. దీంతో దాని అర్థం ఏంటోనని ఫ్యాన్స్ తెగ హడావుడి పడిపోతున్నారు. సెర్బియా నటి నటాసా స్టాంకోవిక్ నుంచి విడిపోయిన తర్వాత హార్దిక్ పాండ్య.. మోడల్ మహికా శర్మతో డేటింగ్‌లో ఉన్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత మహికాతో కలిసి వెళ్తున్న ఫొటోలు వైరల్ గా మారాయి. ఇప్పుడు తన సోషల్ మీడియా ఖాతాలోనే వాటిని షేర్ చేయడంతో త్వరగానే వీరిద్దరూ వివాహ బంధంలోకి అడుగుపెడతారని చర్చ సాగుతోంది. ఈ సంకేతం కేవలం ప్రేమ మాత్రమే కాదు.. తాము ఒకరి కోసం ఒకరం అన్నట్లుగా ఉందని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. అంతకుముందు హార్దిక్ అక్టోబర్ 11న తన పుట్టినరోజు సంబరాలను కూడా మహికాతో కలిసి చేసుకోవడం గమనార్హం. అప్పుడే వీరి మధ్య ప్రేమాయణం నడుస్తోందని గుసగుసలు వినిపించాయి. ఇప్పుడీ ఫొటోలతో దాదాపు ఆ విషయం ఖరారు అయినట్లే. ఇప్పుడు ఫొటోలపై 11:11 ఉండటంతో ఈనెల 11న ఏమైనా శుభవార్త చెబుతాడమోనని అభిమానులు ఎదురు చూస్తున్నారు.

# ప్రపంచకప్‌తో హర్మన్ స్పెషల్ టాటూ!




మహిళల వన్డే ప్రపంచ కప్ గెలుచుకున్న భారత జట్టు సారథి హర్మన్ తన చేతిపై వరల్డ్ కప్ టాటూనే వేయించుకుంది. ట్రోఫీతోపాటు గెలిచిన సంవత్సరం (2025), పరుగుల వ్యత్యాసం (52) కూడా ఉంది. ఫైనల్లో దక్షిణాఫ్రికాపై భారత్ 52 పరుగుల తేడాతో గెలుపొంది 47 ఏళ్ల వరల్డ్ కప్ నిరీక్షణకు తెరదించిన విషయం తెలిసిందే. నా చర్మంతోపాటు నా హృదయంలో ఎప్పటికీ గుర్తుండిపోవాలని ఈ టాటూ వేయించుకున్నట్లు హర్మన్ ప్రీత్ తెలిపింది. తొలి రోజు నుంచి దీనికోసం ఎదురుచూశా.. ఇక నుంచి ప్రతిరోజూ ఉదయం దీన్ని చూసుకుంటా. ఎప్పటికీ కృతజ్ఞతగా ఉంటా.. అనే క్యాప్షన్‌తో సోషల్ మీడియాలో టాటూ ఫొటోలను హర్మన్ ప్రీత్ షేర్ చేసింది. అంతకుముందు కలలు కనడం ఆపొద్దని యువ క్రికెటర్లకు సూచించింది. తాజాగా ఆమె క్రికెట్ జర్నీ ఎలా మొదలైందనే దానిపై బీసీసీఐ ఓ వీడియోను షేర్ చేసింది. చిన్నారిగా ఇష్టాయిష్టాలను అర్థం చేసుకున్నప్పటినుంచి నా చేతిలో ఎప్పుడూ బ్యాట్ ఉండేది. నాకు ఇప్పటికీ గుర్తుంది.. చిన్నప్పుడు మా నాన్న కిట్ నుంచి బ్యాట్ తీసుకొని ఆడేదానిని. అప్పుడు బ్యాట్ చాలా బరువుగా ఉండేది. ఒకరోజు మా నాన్న దానిని గమనించి.. నా కోసం బ్యాట్‌ను కాస్త చిన్నదిగా చేయించుకొని వచ్చారు. అప్పట్నుంచి దానితోనే ఆడటం మొదలు పెట్టా. వరల్డ్ కప్‌లో మన మ్యాచులు చూసినప్పుడల్లా నాకూ ఇలాంటి అవకాశం వస్తే బాగుండునని అనుకొనేదానిని. నాకు ఆ సమయంలో మహిళల క్రికెట్ గురించి పెద్దగా తెలియదు. ఎప్పటికైనా వరల్డ్ కప్ నెగ్గాలనేది నా డ్రీమ్. ఇప్పుడు ఆ కల నెరవేరింది. నాకు జట్టును నడిపించే అవకాశం వస్తే అస్సలు వదులుకోకూడదని అనుకున్నా. ఆ దేవుడు ఒక్కోదానిని నెరవేరుస్తూ వెళ్లాడు. ఇదంతా మ్యాజిక్‌లా ఉంది. జట్టులోని ప్రతిఒక్కరూ కష్టపడ్డారు. చివరికి మేం ఛాంపియన్‌గా నిలిచామని హర్మన్ వెల్లడించింది.

# సాంట్నర్ మెరుపులు వృథా!

### న్యూజిలాండ్‌తో టీ 20 సిరీస్..వెస్టిండీస్ బోణీ



న్యూజిలాండ్ పర్యటనను వెస్టిండీస్ క్రికెట్ జట్టు ఘనంగా ఆరంభించింది. బుధవారం ఆఖరి వరకు ఉత్కంఠగా సాగిన తొలి టీ20లో ఆతిథ్య కివీస్‌పై విండీస్ ఏడు పరుగుల స్వల్ప తేడాతో విజయం సాధించింది. తద్వారా ఐదు టీ20ల సిరీస్‌లో 1–0తో ముందంజ వేసింది.

ఐదు టీ20 మ్యాచ్‌లు, మూడు టెస్టులు, మూడు వన్డేలు ఆడేందుకు వెస్టిండీస్.. న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లింది. ఈ క్రమంలో బుధవారం ఆక్లాండ్‌లో ఇరుజట్ల మధ్య తొలి టీ20 జరిగింది. ఈడెన్ పార్క్‌లో టాస్ గెలిచిన న్యూజిలాండ్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది.

దీంతో తొలుత బ్యాటింగ్‌కు దిగిన విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. ఓపెనర్లు బ్రాండన్ కింగ్ (3), అలిక్ అథనాజ్ (16) విఫలమైనా.. వన్డౌన్ బ్యాటర్ షై హోప్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో మెరిశాడు. మొత్తంగా 39 బంతులు ఎదుర్కొన్న హోప్ నాలుగు ఫోర్లు, మూడు సిక్సర్ల సాయంతో 53 పరుగులు సాధించాడు. మిగతా వారిలో రోస్టన్ చేజ్ (28), రోవ్‌మన్ పావెల్ (23 బంతుల్లో 33) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోరు చేశారు. కివీస్ బౌలర్లలో జేకబ్ డఫీ, జకారీ ఫౌల్క్స్ రెండేసి వికెట్లు తీయగా.. కైలీ జెమీసన్, జేమ్స్ నీషమ్ చెరో వికెట్ పడగొట్టారు.

ఇక విండీస్ విధించిన 165 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో న్యూజిలాండ్ ఆది నుంచే తడబడింది. ఓపెనర్లు టిమ్ రాబిన్సన్ (27), డెవాన్ కాన్వే (13) ప్రభావం చూపలేకపోయారు. వన్డౌన్ బ్యాటర్ రచిన్ రవీంద్ర (21) నిరాశపరచగా.. మార్క్ చాప్‌మన్ (7), డారిల్ మిచెల్ (13), మైకెల్ బ్రాస్వెల్ (1), జేమ్స్ నీషమ్ (11) పూర్తిగా విఫలమయ్యారు. ఇలాంటి దశలో కెప్టెన్ మిచెల్ సాంట్నర్ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో గెలుపు ఆశలు చిగురించేలా చేశాడు. కేవలం 28 బంతుల్లోనే ఎనిమిది ఫోర్లు, రెండు సిక్సులతో 55 పరుగులు సాధించిన సాంట్నర్ ఆఖరి వరకు అజేయంగా నిలిచాడు.

అయితే, మిగిలిన వారి నుంచి సహకారం అందకపోవడంతో నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు నష్టపోయిన కివీస్.. 157 పరుగుల వద్దే నిలిచిపోయింది. ఫలితంగా విండీస్ చేతిలో ఏడు పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఇరుజట్ల మధ్య గురువారం ఇదే వేదికపై రెండో టీ20 జరగనుంది.

చైతన్య రథం
సినిమా
గురువారం 6 నవంబర్ 2025


# శ్రీవిష్ణుతో 'సితార' సినిమా



యువ కథానాయకుడు శ్రీవిష్ణు వైవిధ్య భరితమైన కథలను ఎంచుకుని సినిమాలు చేస్తూ విజయాలు అందుకుంటు న్నాడు. తాజాగా అతనితో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఓ సినిమాను ప్లాన్ చేసింది. ఇది ఈ బ్యానర్ నుండి వస్తున్న ఈ 39వ సినిమా. 'అనగనగా' మూవీతో ఓటీటీలో అరంగేట్రమ్ చేసిన సన్నీ సంజయ్ దీనిని తెరకెక్కించబోతు న్నాడు. ఇంకా పేరు నిర్ణయించని ఈ సినిమాకు 'ది స్టోరీ ఆఫ్ ఎవ్విరి యంగ్ స్టర్' అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు.

ఈ సినిమాను ప్రకటిస్తూ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ బుధవారం ఓ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. ఈ సినిమాకు సన్నీ సంజయ్ ఓ గొప్ప కథను తయారు చేశాడని, త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభిస్తామని నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య తెలిపారు. సున్నితమైన భావోద్వేగాలతో నిండిన ఈ కథ, రోజువారీ జీవితాన్ని నిర్వచించే నిశ్శబ్ద సంఘర్షణలు, ఆశలు, సంతృప్తులను అన్వేషించేలా సాగుతుందని, తప్పని సరిగా ఈ కథతో మరోసారి ప్రేక్షకుల మనసు దోచుకుంటామని వారు అన్నారు. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

# ఓటీటీలో మిత్రమండలి



ప్రియదర్శి,నిహారిక ఎన్‌ఎమ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'మిత్ర మండలి'. అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ఆశిం చిన స్థాయిలో విజయాన్ని అందుకోలేక పోయింది.ఇప్పుడీ కామెడీ ఎంటర్‌టైనర్ ఓటీటీ విడుదలకు సిద్ధమైంది. నవంబర్ 6 నుంచి అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. విజయేందర్ దర్శ కత్వం వహించిన ఈ సినిమాలో వెన్నెల కిషోర్, సత్య, తదితరులు నటించారు.

జంగ్లీ పట్నానికి చెందిన నారాయణ (వీటీవీ గణేశ్)కు తన కులం అంటే పిచ్చి. తన తుట్టె కులానికి చెందినవాళ్లు వేరే కులాల వాళ్ల రక్తాన్ని ఎక్కించు కోవాల్సి వచ్చినా వద్దనే రకం. ఇక కులాంతర వివాహాలైతే అస్సలు ఒప్పుకోడు. అలాంటి నారాయణ తన కుల బలంతో ఎమ్మెల్యే కావాలనుకుంటాడు. ఒక ప్రముఖ పార్టీటికెట్ ఇవ్వ డానికీ ముందుకొస్తుంది. ఇంతలో నారాయణ కూతురు స్వేచ్ఛ(నిహారిక) ఇంటి నుంచి పారిపో తుంది. ఈ విషయం బయట తెలిస్తే పరువు పోతుందని భావించి, తన కూతురు కిడ్నాప్ అయ్యిందంటూ ఎస్సై సాగర్ (వెన్నెల కిశోర్) సాయంతో వెతకడం మొదలు పెడతారు.

స్వేచ్ఛ పారిపోవడం వెనక అదే ప్రాంతానికిచెందిన నలుగురు కుర్రాళ్లు చైతన్య (ప్రియదర్శి), అభయ్ (రాగ్ మయూర్), సాత్విక్(విష్ణు ఓ.ఐ), రాజీవ్ (ప్రసాద్) ఉన్నట్టు తేలుతుంది. ఈ నలుగురిలో స్వేచ్ఛ ఎవరికోసం ఇంటి నుంచి బయటికొచ్చింది? స్వేచ్ఛ కారణంగా ఈ నలుగురూ ఎలాంటి ఇబ్బందుల్ని ఎదుర్కొన్నారు? వీళ్లని నారాయణ ఏం చేశాడనే విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# దక్షిణాదిని చూసి బాలీవుడ్ నేర్చుకోవాలి..

సుధీర్‌బాబు ప్రధాన పాత్రలో వెంకట్ కళ్యాణ్ తెరకెక్కించిన చిత్రం 'జటాధర'. ఇందులో బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా కీలక పాత్రలో కనిపించున్నారు. ఈ సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టనున్న ఆమె.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో దక్షిణాది చిత్ర పరిశ్రమపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సౌత్ ఇండస్ట్రీని చూసి బాలీవుడ్ కొన్ని విషయాలు నేర్చుకోవాలని అన్నారు. నేను గతంలో ఒక తమిళ సినిమా (లింగ) చేశాను. ఇప్పుడు ఇన్నేళ్ల తర్వాత 'జటాధర'తో తెలుగు ప్రేక్షకులను పలకరించను న్నాను. ప్రాంతీయ సినిమాలు చేయాలన్న ఆసక్తి నాకు ఎప్పటినుంచో ఉంది. కానీ, వరుస షెడ్యూల్స్, డేట్స్ సర్దుబాటు చేయడంలో ఇబ్బందులు రావడంతో కుదర్లేదు. దక్షిణాది సినీ పరిశ్రమ సమయ పాలన కచ్చితంగా పాటిస్తుంది. తొమ్మిది గంటలకు షూటింగ్‌కు వస్తే సాయంత్రం ఆరు వరకు మాత్రమే చిత్రీకరణ చేస్తారు. ఆ తర్వాత ఎట్టిపరిస్థితుల్లోను షూటింగ్ నిర్వహించారు. ఇది చాలా మంచి విషయం. ఇలా చేయాలంటే క్రమశిక్షణ అవసరం. బాలీవుడ్ ఈ విషయాన్ని నేర్చుకోవాలి. హిందీ పరిశ్రమలో షూటింగ్ అర్ధరాత్రి వరకూ జరుగుతుంటాయి. ఈ విషయంలో బాలీవుడ్ మారాలని సోనాక్షి వ్యాఖ్యానించారు.

తెలుగు, హిందీ భాషల్లో నవంబర్ 7న జటాధర విడుదల కానుంది. ఇందులో సోనాక్షి విలన్ పాత్రలో కనిపించనున్నారు. అనంతపద్మనాభ స్వామి ఆలయ రహస్యాల చుట్టూ నడిచే కథతో దీన్ని రూపొందించారు. తన కెరీర్లో ఇప్పటివరకూ ఇలాంటి పాత్ర చేయలేదని సోనాక్షి తెలిపారు.

# నా కంటూ ఓ స్థాయి ఉంది..



రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో రూపొందిన 'ది గర్ల్‌ఫ్రెండ్' ఈ నెల 7న విడుదల కానుంది. అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై వస్తున్న ఈ చిత్రం ట్రైలర్ నుంచి మంచి హైప్ క్రియేట్ చేయడంతో సినిమాపై ప్రేక్షకులలో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. సినిమా విడుదలకు మరో రెండు రోజుల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో తాజాగా బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా.. అల్లు అరవింద్ మాట్లాడుతూ.. పలు ఆసక్తికర అంశాలు పంచుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. నేను చాలా సినిమాలు తీశాను, డబ్బులు సంపాదించాను. కానీ ది గర్ల్‌ఫ్రెండ్' మాత్రం తృప్తికోసం తీశాను అన్నారు. 2021లో ఈ కథ విన్నప్పటి నుంచి సినిమా తీయాలని ఎదురుచూశాను. సమాజానికి బోల్డ్‌గా కొన్ని విషయాలు చెప్పాలనిపించింది. అందుకే ఈ సినిమా చేశాం. ఇది చాలా సున్నితమైన సబ్జెక్ట్. ప్రతి యువకుడు, యువతి తప్పకుండా చూడాల్సిన సినిమా ఇదన్నారు.

ఎన్ని పాటలు ఉన్నాయి, ఎన్ని ఫైటింగ్‌లు ఉన్నాయి, ఏ పంచ్‌లు ఉన్నాయనేది ఈ సినిమాకు వర్తించదని, మన ఇంట్లో ఆడవాళ్ల మనస్సుల్లో ఏమి కోరికలు, భావోద్వేగాలు ఉంటాయో వాటిని ఈ సినిమా చూపిస్తుంది. కథ అతి సున్నితంగా మొదలై, అతి ఘాటుగా ముగుస్తుంది. చూసిన వారు ఈ సినిమాను మర్చిపోలేరు. ఈ కథ చాలా కాలం వెంటాడుతుంది. ఎవరూ కూడా 'ది గర్ల్‌ఫ్రెండ్' కి తక్కువ రేటింగ్ ఇవ్వలేరు అంత సంతృప్తికరంగా ఉంటుంది సినిమా అని స్పష్టం చేశారు.

ఇదిలా ఉంటే.. ఇటీవల బండ్ల గణేష్ చేసిన కామెంట్స్ గురించి మాట్లాడాలి అని ఓ విలేఖరి అడగగా.. నేను ఆయన గురించి మాట్లాడను నాకంటూ ఓ స్థాయి ఉంది అంటూ అరవింద్ కౌంటర్ ఇచ్చారు.

# 'జబర్దస్త్' నుండి మరో డైరెక్టర్




'జబర్దస్త్' కామెడీ షో నుండి ఎంతోమంది చిత్రసీమలోకి అడుగుపెట్టి హాస్యనటులుగా రాణించారు. అందులో కొందరు దర్శకులుగానూ చక్కని గుర్తింపు తెచ్చుకున్నారు. 'బలగం' వేణు అయితే తన డెబ్యూ మూవీ పేరును ఇంటి పేరుగా మార్చేసుకున్నాడు. మిగిలిన వారు మాత్రం దర్శకులుగా పెద్దంత రాణించలేదు. వేణు తర్వాత ఎంతో కొంత పేరు తెచ్చుకున్నది ధనరాజ్ మాత్రమే. అయితే ఇప్పుడు మరో జబర్దస్త్ కమెడియన్ దర్శకుడయ్యాడు. అతనే అదిరే అభి.

రాజ్ తరుణ్ హీరోగా అభినయ కృష్ణ (అదిరే అభి) తెరకెక్కించిన 'చిరంజీవ' సినిమా ఈ నెల 7 నుండి ఆహా లో నేరుగా స్ట్రీమింగ్ కాబోతోంది. ఈ సందర్భంగా జరిగిన ప్రీమియర్ షో ప్రెస్ మీట్ లో జబర్దస్ కు చెందిన కమెడియన్స్ రాకెట్ రాఘవ, ఆటో రాంప్రసాద్, హైపర్ ఆది తదితరులు పాల్గొని అదిరే అభితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఈ సినిమా కాన్సెప్ట్ గురించి అభి చెప్పాడు. చాలా ఆసక్తికరంగా అనిపించింది. అభి నాకు 'గౌతమ్ ఎస్.ఎస్.సి.' మూవీ టైమ్ నుండి తెలుసు. అప్పటి నుండి మేం మంచి స్నేహితులమయ్యాం. 'కందిరీగ' సినిమాలో తెలంగాణ యాసలో డైలాగ్స్ రాసేందుకు అభి ఎంతో సాయం చేశాడు. దర్శకుడిగా అతనికి మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను అన్నారు.

అదిరే అభి ఉరఫ్ అభినయ కృష్ణ మాట్లాడుతూ.. ఇరవై మూడేళ్ళుగా ఇండస్ట్రీలో ఉన్నాను. పది పన్నెండేళ్ళుగా దర్శకుడిగా ప్రయత్నాలు చేస్తున్నాను. ఇప్పటికి అది కార్యరూపంలోకి వచ్చింది. ఈ సినిమాను హీరోకు ఏజ్ మీటర్ అనే కాన్సెప్ట్ తో చేశాం. మీ అందరికీ అది నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ... ఆహాతో నాకు మంచి అనుబంధం ఉంది.



లాక్ డౌన్ టైమ్ లో నా మూవీ 'ఒరేయ్ బుజ్జిగా' అందులోనే స్ట్రీమింగ్ అయ్యింది. ఇప్పుడు 'చిరంజీవ' రాబోతోంది. మా కంటే అభి డైరెక్టర్‌గా ఎంతో కష్టపడ్డాడు. దానికి తగ్గ ఫలితం దక్కుతుందనే నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆహా సీఈఓ రవికాంత్, ఆహా కంటెంట్ హెడ్ శ్రావణి, నటులు కిరీటి, సంజయ్ కృష్ణ పాల్గొన్నారు. కుషిత కల్లపు హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాను రాహుల్ అవుదొడ్డి, సుహాసినీ రాహుల్ నిర్మించారు.

# ఎవరినీ ఉద్దేశించి మాట్లాడలేదు..



'కె- ర్యాంప్' సక్సెస్ ఈవెంట్లో తన స్పీచ్ కొందరిని బాధపెట్టిందన్న విషయం తెలిసిందని, అయితే తాను ఎవరినీ ఉద్దేశించి మాట్లాడలేదని నటుడు, నిర్మాత బండ్ల గణేష్ వివరణ ఇచ్చారు. అందరూ బాగుండాలని, కళామతల్లి ఆశీస్సులతో అందరం పైకి రావాలన్నదే తన ఉద్దేశమన్నారు. ఒకవేళ తన మాటలకు ఎవరైనా బాధపడి ఉంటే క్షమాపణలు చెబుతున్నానని చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.

కిరణ్ అబ్బవరం హీరోగా తెరకెక్కిన సినిమా 'కె- ర్యాంప్'... దీపావళి సందర్భంగా ఈ నెల 18న బాక్సాఫీసు ముందుకొచ్చింది. చిత్ర బృందం రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో నిర్వహించిన సక్సెస్ ఈవెంటుకు బండ్ల గణేష్ అతిథిగా హాజరై, ప్రసంగించారు. స్వశక్తితో ఎదిగాడంటూ కిరణ్ను కొనియాడారు. అలా ఆయన్ను ప్రశంసిస్తూనే.. ఒక్క సినిమా హిట్ కాగానే గొప్పలకు పోయే హీరోలూ ఉన్నారని అనడం చర్చనీయాంశమైంది. అంతే కాకుండా ఒక్క హిట్‌తోనే కొందరి కళ్లు నెత్తికెక్కుతున్నాయని చురకలు వేశారు. ఈ వ్యాఖ్యలపై విమర్శలు రావటంతో బుధవారం బండ్ల గణేష్ స్పందించారు. తాను ఎవరి గురించి ప్రత్యేకంగా ఉద్దేశించి మాట్లాడలేదని స్పష్టం చేశారు. కాగా సినిమా వేడుకల్లో చురుగ్గా పాల్గొనడంతో నిర్మాతగా మళ్లీ సినీ ప్రయత్నాలు చేస్తున్నారంటూ గణేష్‌పై రూమర్స్ వచ్చిన సంగతి తెలిసిందే. దానిపై ఆయన ఇప్పటికే స్పందిస్తూ.. ఏ సినిమానీ నిర్మించడం లేదని స్పష్టం చేశారు.